www.peoplesnews.in

# హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 240 సోమవారం, మే 25, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad




## ఒకే కుటుంబంలోని 8 మంది మృతి

- ఆల్చిప్పల కోసం వెళ్లి నదిలో మునిగి..
- ఉత్తర కన్నడ జిల్లాలో ఘోరం
- ఒక్కసారిగా నీటి మట్టం పెరగడమే కారణం




# నీట్ లీకేజీపై మోడీ మౌనం

### ప్రమాదంలో లక్షల మంది విద్యార్థుల భవిష్యత్

### ప్రధాని స్పందించరేం : రాహుల్ గాంధీ ఫైర్



**న్యూఢిల్లీ, మే 24:** నీట్-యూజీ 2026 పేపర్ లీక్ వివాదంపై ప్రధాని మోడీ మౌనం వహించడాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా విమర్శించారు. వరుసగా జరుగుతున్న నీట్ పేపర్ లీక్‌లకు ప్రభుత్వ ఉదాసీనతే కారణమని పేర్కొన్నారు. అందుకే దీనికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే పదవి నుంచి తప్పుకోవాలని మరోసారి డిమాండ్ చేశారు. తెలంగాణలోని హైదరాబాద్‌లో నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్‌యూఐ) ఆధ్వర్యంలో జరిగిన నిరసన వీడియోను జతచేస్తూ రాహుల్ ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. అందులో రాహుల్ ప్రధాని మోడీపై విమర్శలు గుప్పించారు. "లక్షలాది మంది యువకులు రోడ్లపైకి వచ్చినప్పుడు, 22 లక్షల మంది పిల్లల భవిష్యత్ ప్రమాదంలో పడినప్పుడు కూడా ప్రధాని మిగతా2లో...




## కలకలం రేపుతున్న ఎబోలా వైరస్..

### - ఏపీలో అప్రమత్తం


**అమరావతి , మే 24:** ప్రపంచాన్ని వణికిస్తున్న ప్రాణాంతక ఎబోలా వైరస్ కేసులు పెరుగుతున్న కారణంగా ఏపీ ప్రభుత్వం అప్రమత్తమయ్యింది. సూడాన్, కాంగో, ఉగాండాల నుంచి ఆంధ్రప్రదేశ్‌లోకి వచ్చే వారికి వైద్య పరీక్షలు జరుపాలని నిర్ణయించింది. మిగతా2లో...

## చర్చలలో గణనీయ పురోగతి : అమెరికా

### ● శాంతి ఒప్పందంపై విస్తృత చర్చలు : ట్రంప్ అణు కార్యక్రమంపై చర్యలకు అంగీకరించం : ఇరాన్



**వాషింగ్టన్/టెహ్రాన్, మే 24:** ఇరాన్‌తో జరుగుతున్న శాంతి చర్చలలో 'గణనీయ పురోగతి' కన్పిస్తోందని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో చెప్పారు. అయితే ఇరాన్ వద్ద అణ్వాయుధాలు ఉండకుండా చేయాలన్న అమెరికా లక్ష్యాన్ని ఆయన పునరుద్ఘాటించారు. 'ఇరాన్ వద్ద ఇకపై అణ్వాయుధం అనేదే ఉండకూడదు. ఈ విషయంలో మా అధ్యక్షుడు చాలా స్పష్టమైన వైఖరితో ఉన్నారు' అని అన్నారు. హార్మూజ్ జలసంధిలో ప్రయాణి స్తున్న నౌకలను ధ్వంసం చేస్తామంటూ ఇరాన్ చేస్తున్న హెచ్చరికలు ప్రమాదకర సంప్రదాయానికి తెర తీస్తున్నా యని చెప్పారు. 'అది వారి సొంతం కాదు. అది అంతర్జాతీయ జలమార్గం. దానిని ఉపయోగించుకుం టున్న వాణిజ్య నౌకలను ధ్వంసం చేస్తామని వారు చెబుతున్నారు.ఇది చట్టవిరుద్ధం' అని అన్నారు. అంతకుముందు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ శాంతి ఒప్పందంపై విస్తృత చర్చలు జరుగుతున్నాయని మిగతా2లో...



## సీఎంతో తమిళనాడు మంత్రి భేటీ

**హైదరాబాద్, మే 24:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో తమిళనాడు మంత్రి పి విశ్వనాథన్ భేటీ అయ్యారు. ఆదివారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రిని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి సీఎం అభినందించారు. రాష్ట్రంలో అమలవుతున్న పథకాల గురించి సీఎంను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల తమిళనాడులో జరిగిన ఎన్నికల్లో ఆయన కాంగ్రెస్ తరుపున విజయం సాధించి మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. మిగతా2లో...

## మక్కలు కొనేందుకు మరో రూ.1800 కోట్లకు ఆమోదం

### కొనుగోళ్లపై కేంద్రం స్పందించకపోవడంతోనే ఈ నిర్ణయం : మంత్రి తుమ్మల



**హైదరాబాద్, మే 24:** ఎన్నిసార్లు లేఖలు రాసినా...కేంద్ర మంత్రులకు విన్నవించినా మక్కల కొనుగోళ్లపై కేంద్రం స్పందించడం లేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. మొక్కజొన్న కొనుగోళ్ల కోసం ఇప్పటికే కేటాయించిన రూ.4 వేల కోట్లకు అదనంగా మరో రూ.1800 కోట్లకు సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదం తెలిపారని ప్రకటించారు. ఆదివారం ఈ మేరకు మంత్రి తుమ్మల ఒక ప్రకటన విడుదల చేశారు. యాసంగి 2025-26 సీజన్‌లో రాష్ట్రంలో మొక్కజొన్న సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగిందన్నారు. ఈ సీజన్ లో మొక్కజొన్న సాగు 16.13 లక్షల ఎకరాలకు పెరిగిందని చెప్పారు. ఎకరాకు సగటు దిగుబడి 26.57 క్వింటాళ్లుగా నమోదవ్వడంతో మొత్తం ఉత్పత్తి 42.87 లక్షల మెట్రిక్ టన్నులకు చేరిందనీ, రైతులకు కనీస మద్దతు ధర అందేలా ప్రభుత్వం ఇప్పటికే రూ.4,172.94 కోట్ల గ్యారంటీ ఇవ్వగా, అదనంగా మరో 6.53 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలుకు రూ.1867.77 కోట్ల బ్యాంకు గ్యారంటీకి క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నదని వివరించారు.ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 354 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు మిగతా2లో...

## చంద్రబాబు అణచివేత చర్యలతో ఏపీలో ప్రజాస్వామ్యం ప్రమాదం : వైఎస్ జగన్

**అమరావతి, మే 24:** ఏపీలో చంద్రబాబు అణచివేత చర్యలతో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. నియంతలా మారిన చంద్రబాబు పోలీసు రాజ్యాన్ని నడిపిస్తున్నారని ట్విటర్‌లో ఆరోపించారు. ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులు, జర్నలిస్టులు, సోషల్ మీడియా యాక్టివిస్టుల గొంతు నులుముతున్నారని వెల్లడిం చారు. గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గం మామిళ్లపల్లెలో కాపు సామాజిక వర్గానికి చెందిన రైతుల పరామర్శకు వెళ్తున్న వైసీపీ నేతలు మిగతా2లో...



## నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా మహిళా వారోత్సవాలు

### ● తెలంగాణ మహిళా సాధికారతకు కొత్త దిశ ● కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే సంకల్పం ● ఆదాయ వనరులు కల్పిస్తున్న ప్రజా ప్రభుత్వం



**హైదరాబాద్, మే 24:** రాష్ట్రంలో మహిళా సాధికారతకు ప్రజా ప్రభుత్వం కొత్త అర్థం చెబుతోంది. ఒకప్పుడు కేవలం పొదుపు సంఘాలుగా ఉన్న మహిళా స్వయం సహాయక బృందాలు ప్రజా ప్రభుత్వ ప్రోత్సాహంతో ఇప్పుడు గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలక భాగస్వామ్య శక్తులుగా ఎదుగుతున్నాయి. ఆడబిడ్డలను సంక్షేమ లబ్ధిదారుల స్థాయి నుంచి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలో మిగతా2లో...




## కాంగ్రెస్‌ను మూసీలో కలపాలి: కెటిఆర్

**హైదరాబాద్, మే 24:** రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతుల కళ్ల నుంచి రక్తం కారుతోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. కాంగ్రెస్ రెండున్నరేళ్ల పాలనలో అందరకీ అన్యా యం జరిగిందని అన్నారు. అంబర్ పేటలో బిఆర్ఎస్ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. మిగతా2లో...

## కార్మికులు, లారీల కొరత వల్లే ధాన్యం తరలింపు ఆలస్యమైంది : ఉత్తమ్



**హైదరాబాద్, మే 24:** వ్యవసాయ ఉత్పత్తులను ఇంత భారీగా కొన్న రాష్ట్రం మరొకటి లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఖరీఫ్, రబీ పంటలకు కలిపి రూ. 42 వేలకోట్ల నుంచి రూ. 45 వేల కోట్లు చెల్లిస్తున్నామని అన్నారు. ఇన్ని వేల కోట్లతో వరి ధాన్యం కొనుగోలు ఎక్కడా, ఎప్పుడూ జరగలేదని, కార్మికులు, లారీల కొరత వల్లే ధాన్యం తరలింపు ఆలస్యమైందని అన్నారు. ఈ సందర్భంగా మిగతా2లో...

## మీడియా సంస్థలపై కేంద్రమంత్రి బండి పరువు నష్టం దావా

### - 57 పేజీలతో కూడిన కేసు దాఖలు

**హైదరాబాద్, మే 24:** తన పరువుకు భంగం కలిగేలా వార్తలు, కథనాలు ప్రసారం చేశారంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ మీడియా సంస్థలు, ఎక్స్ ఖాతాలు, యూట్యూబ్ లింకులపై ఆయన పరువు నష్ట దావా వేశారు. ఆదివారం ఈమేరకు ఆయన మీడియాకు 257 పేజీలతో కూడిన మిగతా2లో...



# ఒకే కుటుంబంలోని 8 మంది మృతి

**సిరాలి , మే 24:** కర్నా టకలోని ఉత్తర కన్నడ జిల్లా భట్కల సమీపంలోని తత్తెహక్కలు నదిలో నత్తగుల్లల సేకరణ కోసం దిగిన ఒకే కుటుంబానికి చెందిన 11 మంది గల్లంత య్యారు. సమాచారం అందుకున్న పోలీ సులు, అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో 8 మంది మృతదేహాలను వెలికితీశారు. మృతులంద రినీ భట్కల తాలూకా సిరాలి గ్రామానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. మిగిలిన వారి ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ విషాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం (ఎక్స్‌గ్రేషియా) ప్రకటించారు. "ఉత్తర కన్నడ జిల్లాలోని నదీతీర ప్రాంత ప్రజలు సీజనల్‌గా ఇలా నత్త గుల్లలు సేకరిస్తుంటారు. అదే విధంగా శిరాలీ గ్రామానికి చెందిన సుమారు 14 మంది నత్తగుల్లల (కప్పగుల్లలు) సేకరణ కోసం నదిలోకి దిగారు. అయితే వారు నీటి మట్టాన్ని సరిగ్గా అంచనా వేయకుండా లోతైన ప్రాంతంలోకి వెళ్లినట్టు తెలుస్తోంది. ఆ సమయంలో ఒక్కసారిగా నీటి ప్రవాహం పెరగడంతో ఒకరిద్దరు కొట్టుకుపో యారు. దీనితో వారిని రక్షించేందుకు మరికొందరు నదిలోకి దూకారు. కానీ వారు కూడా బలమైన నీటి ప్రవాహంలో చిక్కుకుపోయారు. "ఇప్పటి వరకు 8 మంది మృతదేహాలను వెలికితీశాం. మిగి లిన వారి కోసం గాలింపు చర్యలు జరుగు తున్నాయి" అని పోలీసులు తెలిపారు. **మృతుల వివరాలు** మృతులను ఉమేశ్ మంజునాథ్ నాయక్ (40), లక్ష్మి మహాదేవ్ నాయక్ (42), లక్ష్మి జట్టప్ప నాయక్ (30), లక్ష్మి అప్పన్న నాయక్ (60), లక్ష్మి శివరామ్ నాయక్ (49), జ్యోతి మస్తమ్మ నాయక్ (34), మాలతి నాయక్ (38), మస్తమ్మ నాయక్ (60)గా గుర్తించారు. ఇక నీటి ప్రవాహంలో చిక్కుకున్న నాగరత్న, మహాదేవిలను రక్షించి, వారిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. రెస్క్యూ సిబ్బంది, పోలీసు బృందాలు, స్థానికులు నదిలో ముమ్మరంగా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. ఒకే కుటుంబానికి చెందిన 8 మంది చనిపోవడంతో స్థానికంగా విషాద ఛాయలు అలముకున్నాయి. **ప్రమాదానికి కారణం?** ఈ ప్రాంతంలో కురిసిన వర్షాల కారణంగా నదిలీ ప్రవాహ ఉధృతి ఒక్కసారిగా పెరిగిందని, గుల్లలను సేకరిస్తూ నదిలోని లోతైన ప్రాంతాల్లోకి వెళ్లిన పలువురు ఈ ప్రవాహంలో చిక్కుకొని కొట్టుకొనిపోయారని పోలీసులు పేర్కొన్నారు. "చేపల వేటలాగే, నత్తగుల్లలు సేకరణ కొందరికి జీవనోపాధి కల్పించే ఒక వృత్తిగా ఉంది. మునిగి పోయిన వారిలో చాలా మందికి ఈ పనిలో మంచి అనుభవం ఉంది. వారిలో చాలా మందికి ఈత కూడా వచ్చు. అందుకే ప్రమాదానికి గల కారణాలపై ఇంకా నిర్ధరించాల్సి ఉంది" అని పోలీసులు తెలిపారు.

# చర్చలలో గణనీయ పురోగతి : అమెరికా

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. హార్ముజ్‌ను తిరిగి తెరవడం జరుగుతుందని అన్నారు. ఇరాన్ తాజా ప్రతిపాదనను సమీక్షించి ఒప్పందానికి తుది రూపు ఇవ్వాలని ఆయన ప్రాంతీయ నేతలను కోరారు. 'ఒప్పందం పైన అయినా సంతకం జరగాలి. లేకుంటే వారిపై తీవ్రంగా దాడి అయినా జరగాలి' అని అన్నారు. ఇరాన్‌తో ఒప్పందం కుదరడానికి, కుదరకపోవడానికి సమానంగా అవకాశాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. కాగా తన అణు కార్యక్రమానికి సంబంధించిన ఎలాంటి చర్యలకు టెహ్రాన్ అంగీకరించలేదని ఇరాన్ ప్రభుత్వ మీడియా తెలిపింది. జలసంధి మీదుగా నౌకల రాకపోకలు పూర్వపు స్థితికి చేరుకోబోవని స్పష్టం చేసింది. **సుప్రీం నేత నిర్ణయమే ఫైనల్ : పెజెష్కియాన్** టెహ్రాన్‌తో విస్తృత చర్చలు జరుగుతున్నాయంటూ ట్రంప్ చేసిన ప్రకటనపై ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ స్పందిస్తూ సుప్రీం నేత అనుమతి లేకుండా ఎలాంటి నిర్ణయం తీసుకోబోమని చెప్పారు. ఏ నిర్ణయమైనా సుప్రీం జాతీయ భద్రతా మండలి నిర్ణయానికి లోబడే ఉంటుందని అన్నారు. ఇదిలావుండగా ఇరాన్ నేతలతో చర్చలు జరిపిన అనంతరం పాకిస్తాన్ మిలిటరీ చీఫ్ అశిం మునీర్ ఇస్లామాబాద్ చేరుకున్నారు. తుది అవగాహన దిశగా పురోగతి ప్రోత్సాహకరంగా ఉన్నదని పాక్ వ్యాఖ్యానించింది. మరోవైపు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ, అమెరికా అధికారుల మధ్య నెలకొన్న అభిప్రాయ బేధాలను తొలగించేందుకు ఖతార్, ఈజిప్ట్, తుర్కియే, సౌదీ అరేబియా, పాకిస్తాన్ వంటి ప్రాంతీయ మధ్యవర్తిత్వ దేశాలు అనేక దఫాలుగా చర్చలు జరుపుతు న్నాయి. యుద్ధానికి ముగింపు పలికేందుకు ఉద్దేశించిన అవగాహనా ఒప్పందంపై జరుగుతున్న చర్చలు తుది దశలో ఉన్నాయని ఇరాన్ విదేశాంగ ప్రతినిధి ధృవీకరించారు.

### ప్రతిపాదిత ఒప్పందంలో ఏముంది?

హార్ముజ్ జలసంధిని క్రమేపీ తెరవడం, ఇరాన్‌పై అమెరికా విధించిన ఆంక్షలను తొలగించడం, స్తంభింపజేసిన ఇరాన్ ఆస్తులను విడుదల చేయడం వంటి అంశాలు ప్రతిపాదిత ఒప్పందంలో ఉన్నాయని తెలుస్తోంది. విస్తృతమైన, మరింత సవివరమైన తుది ఒప్పందంపై 30 నుంచి 60 రోజుల పాటు చర్చలు జరుగుతాయని ఇరాన్ విదేశాంగ ప్రతినిధి చెప్పారు. యుద్ధానికి ముగింపు పలకడం, అమెరికా దిగ్బంధాలను తొలగించడం, హార్ముజ్ జలసంధిలో స్థిరత్వాన్ని సాధించడం వంటి అంశాలకు శాంతి చర్చలలో ప్రాధాన్యత ఇస్తున్నామని ఇరాన్ తెలిపింది. చమురు ఎగుమతులపై ఆంక్షలు ఎత్తివేయడం, స్తంభింపజేసిన ఆస్తులను విడుదల చేయడం వంటి అంశాలు తమకు పెద్దగా ప్రాధాన్యత కలిగినవి కావని చెప్పింది. పాక్ నేతృత్వంలో జరుగుతున్న మధ్యవర్తిత్వ ప్రయత్నాలకు మద్దతు ఇస్తున్నందుకు ఖతార్‌కు కృతజ్ఞతలు తెలిపింది. **భద్రతా సేవల కోసమే హార్ముజ్‌లో టోల్ వసూలుపై ఇరాన్** వ్యూహాత్మక హార్ముజ్ జలసంధిని దాటేందుకు వాణిజ్య నౌకల వద్ద వసూలు చేస్తున్న ఫీజులు, టోల్స్ భద్రతా చర్యలలో భాగమేనని ఇరాన్ స్పష్టం చేసింది. నౌకలకు భద్రత కల్పించేందుకే తాము వాటిని వసూలు చేస్తున్నామని తెలిపింది. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్‌తో సమన్వయం చేసుకుంటూ గత 24 గంటల వ్యవధిలో 30కి పైగా నౌకలు హార్ముజ్‌ను దాటాయని చెప్పింది. కాగా అమెరికాతో భవిష్యత్తులో చర్చలు జరగాలంటే యుద్ధాన్ని అన్ని రకాలుగా ఆపాల్సిందేనని ఇరాన్ అధికారి ఒకరు అన్నారు. ఒప్పందం కుదరాలంటే సానుకూల దౌత్య వాతావరణం ఒక్కటే సరిపోదని విశ్వసనీయ వర్గాలు తేల్చి చెప్పాయి.

# మక్కలు కొనేందుకు మరో రూ.1800 కోట్లకు ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

చేసి ఇప్పటికే 12.85 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను 2,33,000 మంది రైతుల నుంచి సేకరించామని చెప్పారు. రూ.1100 కోట్లతో జొన్న కొనుగోళ్లకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పొద్దుతిరుగుడు పంటను 25 శాతానికి మించి కొనుగోలు చేయాలనీ, జిల్లాల వారీగా జొన్న కొనుగోళ్ల ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. పదేండ్లలో మొక్కజొన్న కొనుగోళ్లకు ఖర్చు చేసిన మొత్తాన్ని తమ ప్రభుత్వం ఈ ఒక్క సీజన్లోనే ఖర్చు చేస్తున్నదని వివరించారు. జొన్న కొనుగోళ్లలో పదేండ్లలో దానికంటే ఇప్పటికే రెండింతలు ఖర్చు చేశామని తెలిపారు. రాష్ట్రంలోని రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని మొక్కజొన్న, జొన్న, పొద్దుతిరుగుడు పంటల కొనుగోళ్లపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నదన్నారు. గత ప్రభుత్వం పదేళ్లలో మొక్కజొన్న కొనుగోళ్ల కోసం మొత్తం రూ.5063 కోట్ల మేర మాత్రమే ఖర్చు చేయగా, తమ ప్రభుత్వం మాత్రం రైతుల ప్రయోజనాల కోసం ఈ ఒక్క యాసంగి సీజన్‌లోనే దాదాపు రూ.6000 కోట్ల మేర వ్యయం చేస్తోందని స్పష్టం చేశారు.
ప్రస్తుతం మార్కెట్లో జొన్న ధర క్వింటాకు సుమారు రూ.2000 మాత్రమే ఉండగా కేంద్రం నిర్ణయించిన ఎమ్ఎస్‌పీ రూ.3699గా ఉందని చెప్పారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు రూ.1100 కోట్లకు పైగా వ్యయంతో జొన్న కొనుగోళ్లు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 4.03 లక్షల ఎకరాల్లో జొన్న సాగు జరిగి 4.03 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా ఉన్నట్లు తెలిపారు. జిల్లాల వారీగా జొన్న కొనుగోళ్లకు ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. గత ప్రభుత్వం పదేండ్లలో జొన్న కొనుగోళ్ల కోసం కేవలం రూ.374 కోట్లు ఖర్చుపెట్టిందని విమర్శించారు. పొద్దుతిరుగుడు పంట విషయంలో కేంద్ర ప్రభుత్వం కేవలం 25 శాతం కొనుగోలు పరిమితి మాత్రమే అనుమతించిందనీ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఆ పరిమితికి మించి కొనుగోళ్లు చేపట్టాలని నిర్ణయించిందని వివరించారు. ప్రస్తుతం పొద్దుతిరుగుడు ఎమ్ఎస్‌పీ క్వింటాకు రూ.7721 ఉండగా మార్కెట్ ధర రూ.5376 మాత్రమే ఉండటం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు.
కేంద్రానికి పంపిన ప్రతిపాదనలతో పాటు రాష్ట్ర పూల్ ద్వారా అదనంగా 10,175 మెట్రిక్ టన్నుల కొనుగోలుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నామన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం, మార్కెట్‌లో ధరలు స్థిరీకరించడం, రైతు ఆదాయాన్ని రక్షించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

# నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా మహిళా వారోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

"ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక"లో భాగంగా మే 25 నుంచి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా మహిళా వారోత్సవాలు నిర్వహించనున్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన, ఉపాధి అవకాశాలు, ఆరోగ్యం, పోషణ, పారిశ్రామిక ప్రగతిని ప్రతిబింబించేలా కార్యక్రమాలు చేపట్టనున్నారు. మహిళా వారోత్సవాల సందర్భంగా పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖలు, సెర్ప్, మెప్మాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అవగాహన సదస్సులు, ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పారిశ్రామిక ప్రదర్శనలు, ఆరోగ్య శిబిరాలు, యువతులకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న మహిళా సాధికారత కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని మంత్రి సీతక్క పేర్కొన్నారు. మహిళలను లబ్ధిదారుల స్థాయి నుంచి పారిశ్రామిక వెత్తలుగా, సంపద సృష్టికర్తల స్థాయికి తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మహిళా సంఘాలకు ఐదేళ్లలో బ్యాంక్ లింకేజీ ద్వారా లక్ష కోట్ల రూపాయల రుణ సదుపాయం కల్పించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నేపథ్యంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు మహిళా సంఘాలకు రూ.60,487 కోట్ల రుణాలు అందించారు. వీటి ద్వారా లక్షల సంఖ్యలో మహిళలు సొంతంగా వ్యాపారాలు చేసుకుంటున్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి వడ్డీ లేని రుణాలు, బ్యాంకు లింకేజీలు, మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తున్నారు. ఇప్పటి వరకు రూ.1,397 కోట్ల వడ్డీ రాయితీ మహిళా సంఘాలకు ప్రభుత్వం చెల్లించగామహిళా వారోత్సవాల్లో మరో రూ.650 కోట్లను చెల్లించనున్నారు. 'ఇందిరా మహిళా శక్తి' కార్యక్రమం ద్వారా మహిళలను స్వయం ఉపాధి రంగంలో బలోపేతం చేస్తున్నారు.

# కోకాపేటలో భారీ అగ్నిప్రమాదం..

● ఒక్కసారిగా చెలరేగిన మంటలు



**హైదరాబాద్ , మే 24:** హైదరాబాద్ నగరంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఆదివారం సాయంత్రం కోకాపేటలోని మూవీ టవర్స్ అపార్ట్ మెంట్ లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ మంటలు క్రమంగా అపార్ట్ మెంట్ లోని ఫ్లాట్లకు వ్యాపించే అవకాశం ఉండటంతో.. అపార్ట్ మెంట్ వాసులు భయంతో బయటికి పరుగులు తీశారు. సి -- బ్లాక్ లోని సెల్లార్ మంటలు చెలరేగడంతో.. వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారమివ్వగా.. ఫైరింజన్లు ఘటనా ప్రాంతానికి చేరుకుని మంటల్ని ఆర్పేందుకు శ్రమిస్తున్నాయి. కాగా.. షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. ఏరియా పోలీసులు ఇప్పటికే ఘటనా స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు. ఈ అగ్నిప్రమాద ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కలకలం రేపుతున్న ఎబోలా వైరస్..

(మొదటి పేజీ తరువాయి)

విశాఖ, విజయవాడ, తిరుపతి విమానాశ్రయాలపై ప్రత్యేక దృష్టిని సారించాలని ఆదేశించింది. వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల వైద్యాధికారులు ఎబోలాపై అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. వైరస్ లక్షణాలున్న వారిని క్వారంటైన్ చేస్తామని ఆయన వెల్లడించారు. ఓడరేవులతో పాటు రోడ్డు మార్గాలపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.కాగా ఎబోలాకు గురైన వారికి తీవ్రమైన జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పులు, విపరీతమైన వాంతులు, విరేచనాలు, ముక్కు, నోరు, అంతర్గత అవయవాల నుంచి తీవ్రమైన రక్తస్రావం జరుగుతుందని వివరించారు. కాగా ప్రపంచ ఆరోగ్య సంస్థ మధ్య ఆఫ్రికాలోని ఉగాండా,కాంగో దేశాల్లో హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించింది. నమోదైన కేసుల్లో దాదాపు 50 శాతం మరణాలు సంభవిస్తుండడంతో వైరస్ వ్యాప్తి ఆందోళన కలిగిస్తోంది.

# నీట్ లీకేజీపై మోడీ మౌనం

(మొదటి పేజీ తరువాయి)

మోడీ మౌనం గా ఉంటున్నారు. అంటే ఈ ప్రభుత్వం సమాధానం చెప్ప డంపై కాకుండా, తప్పించుకోవడంపైనే దృష్టి పెట్టింది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసి, నీట్ వంటి పేపర్ లీక్‌లను అరికట్టడానికి ఒక పటిష్టమైన వ్యవస్థ ఏర్పాటు చేసే వరకు మేము విశ్రమించం." అని రాహుల్ గాంధీ తెలిపారు. **విద్యార్థుల కలలపై దాడి!...** నీట్ పేపర్ లీక్ సమస్యపై ఎన్ఎస్‌యూఐ తనదైన రీతిలో స్పందించింది. నీట్–యూజీ 2026 పేపర్ లీక్ అనేది '22 లక్షల మంది విద్యార్థుల కలలపై జరిగిన దాడి' అని అభివర్ణించింది. విద్యార్థుల భవిష్యత్‌తో చలగాటమాడటాన్ని ఇకపై సహించేది లేదని, ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. నీట్ పేపర్ లీక్‌కు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది.

# సీఎంతో తమిళనాడు మంత్రి భేటీ

(మొదటి పేజీ తరువాయి)

గతంలో ఆయన తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి ఇన్‌చార్జీ బాధ్యతలు నిర్వర్తించారు. రాష్ట్ర నాయకులతో ఆయనకు సత్సంబంధాలున్నాయి.

# చంద్రబాబు అణచివేత చర్యలతో ఏపీలో ప్రజాస్వామ్యం ప్రమాదం : వైఎస్ జగన్

(మొదటి పేజీ తరువాయి)

జోగి రమేష్, జూపూడి ప్రభాకర్, వరికూటి అశోక్‌బాబు, పీట నాగ మోహన్ కృష్ణ, అంబటి మురళి తదితర నాయకులు, కార్యకర్తలపై పోలీసుల దాడి అత్యంత హేయమని అన్నారు. శాంతియుతంగా నిరసన తెలియజేయడానికి వెళితే చంద్రబాబుకు బీపీ ఎందుకు వస్తోంది ? అంత ఫ్రస్టేషన్ ఎందుకు చూపిస్తున్నారని ప్రశ్నించారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ జర్నలిస్టు, మాజీ ఎమ్మెల్సీ, నిత్యం ప్రజా గొంతుకై నిలిచే ప్రొ. నాగేశ్వర్ గారిపై దగ్గరుండి కేసులు పెట్టించడం దారుణం కాదా? అని అన్నారు.మొక్కజొన్న కనీస ధర రూ.2,400 అయితే ఈ ఏడాది రూ.1,400– రూ.1,600లు కూడా రాలేదని పేర్కొన్నారు. తీవ్రంగా నష్టపోతున్న నేపథ్యంలో గ్రామంలో కొంతమంది కాపు సామాజిక వర్గానికి చెందిన రైతులు తమ మొక్కజొన్న పంటను, తమకు సంబంధించిన రైతు గోడౌన్‌లో నిల్వచేసుకుంటే, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర తన అనుచరులతో దాడులు చేయించారని ఆరోపించారు. ఆ రైతులపై అన్యాయంగా ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టించారని వెల్లడించారు.ప్రతిపక్షం గొంతు నొక్కి, పోలీసులను రాజకీయ ఆయుధంగా వాడుకుంటూ ఎంతకాలం పాలిస్తారని అన్నారు. ప్రభుత్వ అక్రమాలు, అణచివేతలు, కక్షసాధింపులపై తమ పోరాటం ఆగదని,ప్రజల పక్షాన వైఎస్సార్ కాంగ్రెస్ ఎప్పటికీ గళం విప్పుతూ ఉంటుందని, ప్రజలకు అండగా ఉంటుందని వైఎస్ జగన్ స్పష్టం చేశారు.

# మీడియా సంస్థలపై కేంద్రమంత్రి బండి పరువు నష్టం దావా

(మొదటి పేజీ తరువాయి)

కేసు ఫైల్ విడుదల చేశారు. అందులో శాటిలైట్ ఛానళ్లు, పలు యూట్యూబ్ ఛానళ్లు, ఎక్స్ అకౌంట్లు, ఇన్ స్టా గ్రామ్ అకౌంట్లపై పరువు నష్టం దావా దాఖలు చేశారు. 22 ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలు, 50 ఎక్స్ ఖాతాలు, 99 ఇన్‌స్టాగ్రామ్‌లు, 45 యూట్యూబ్, వాటి లింకులపై ఆయన దావా వేశారు. ఇటీవల బండి సంజయ్ కుమారుడిపై పోక్సో కేసు నమోదు కావడంతో దానిపై మీడియా సంస్థలు పలు కథనాలు ప్రసారం చేసిన విషయం తెలిసిందే.

# కాంగ్రెస్‌ను మూసీలో కలపాలి: కెటిఆర్

(మొదటి పేజీ తరువాయి)

కేబినెట్ మీటింగ్ లో ధాన్యంపై కనీసం చర్చ జరగలేదని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ మీటర్స్ పెడతామని తెలియజేశారు. ప్రధాని నరేంద్ర మోడీ తానా అంటే సిఎం రేవంత్ రెడ్డి తందానా అంటున్నారని ఎద్దేవా చేశారు. కొందరు ఓట్లు తీసేందుకు బిజెపి ప్రయత్నిస్తోందని 'సర్' పై అందరు అలర్ట్ గా ఉండాలని సూచించారు. శనివారం, ఆదివారం వస్తే హైడ్రా వచ్చి పేదల ఇళ్లు కూల్చుతోందని, కాంగ్రెస్ ను మూసీలో కలపాలని మండిపడ్డారు. ప్రభుత్వంపై ప్రజలకు పీకల వరకు కోపం ఉందని కెటిఆర్ పేర్కొన్నారు.


# కార్మికులు, లారీల కొరత వల్లే ధాన్యం తరలింపు ఆలస్యమైంది : ఉత్తమ్

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తమ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉన్నాయని, 51 లక్షల టన్నుల ధాన్యం కొని రైతులకు చెల్లింపులు చేశామని, రెండు పంటలకు కలిపి వరి రైతులకు రూ.45 వేల కోట్లు చెల్లిస్తున్నామని తెలియజేశారు. బెంగాల్ కార్మికులు ఈ సారి ఓట్ల కోసం వెళ్లి తిరిగి రాలేదని, ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా వ్యవహరించవద్దు అని తరుగు పేరుతో రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని ఉత్తమ్ కుమార్ హెచ్చరించారు. వర్షాల వల్ల ధాన్యం తడిసినా అధికారులు కొనాల్సిందేనని, ఫీల్డ్ లో 21 కోట్ల గన్నీ బ్యాగులు ఉన్నాయని..కొరత లేదని అన్నారు. ఇసుక, సిమెంట్ రవాణా లారీలను వాడుకోవాలని అధికారులకు సూచించారు. రైసు మిల్లుల్లో తెలంగాణ ప్రజలు చాలా తక్కువగా పనిచేస్తున్నారని, రాష్ట్రంలో ఎక్కువగా బిహార్, బెంగాల్ కార్మికులు పనిచేస్తున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# రౌడీయిజం చేస్తే .. రౌడీషీటే

**కేసు నమోదుపై హర్షం వ్యక్తం చేసిన ప్రజలు.**
**పసర ఎస్సై తాజుద్దీన్.**




**ములుగు జిల్లా ప్రతినిధి మే 24( పీపుల్స్ న్యూస్):**గోవిందరావుపేట మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి 11 గంటల సమయంలో మద్యం మత్తులో పోలీసులపైనే దాడికి యత్నించిన ఏడుగురు యువకులపై కేసు నమోదు చేయడంపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. పస్రా ఎస్ఐ ఎస్కే తాజుద్దీన్ తీసుకున్న తక్షణ చర్యలను అభినందించారు. రెండు వర్గాలుగా విడిపోయి బహిరంగంగా మద్యం సేవిస్తూ ఘర్షణకు దిగిన యువకులు, శాంతింపజేయడానికి వచ్చిన ఎస్ఐ తాజుద్దీన్‌ను వెనక్కి తోసేసి దురుసుగా ప్రవర్తించారు. పోలీసు విధులకు ఆటంకం కలిగించిన లెంకలపల్లి కుమారస్వామి, గంటా మల్లేష్, గంటా అంజన్ కుమార్, నాలా అశోక్, బద్దం పద్మ రెడ్డి, బద్దం పవన్, బద్దం సాయిలపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.పోలీసులపైనే చేయి చేసుకునే స్థాయికి వెళ్లారంటే ఇక సామాన్యుల పరిస్థితి ఏంటి? ఎస్ఐ సకాలంలో స్పందించి కేసు పెట్టడం చాలా మంచి పని. ఇలాంటి వారిపై రౌడీషీట్ ఓపెన్ చేయాలి" అని స్థానికులు పేర్కొన్నారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, రౌడీషీట్ ఓపెన్ చేస్తామని ఎస్ఐ హెచ్చరించడాన్ని ప్రజలు స్వాగతించారు. రాత్రి వేళ గస్తీ పెంచడం, మందుబాబుల ఆగడాలకు చెక్ పెట్టడంపై గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

## మెహదీపట్నం స్మార్ట్ స్కైవాక్, పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే పనుల నేపథ్యంలో ట్రాఫిక్ మళ్లింపులు

**హైదరాబాద్ కమిషనరేట్ , క్రైమ్ బ్యూరో మే 24 (పీపుల్స్ న్యూస్):** మెహదీపట్నం రైతుబజార్ వద్ద స్కైవాక్ నిర్మాణ పనులు, అలాగే పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వేపై సీసీటీవీ కెమెరా పోల్స్ ఏర్పాటు పనుల నేపథ్యంలో నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూసేందుకు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. వాహనాల రాకపోకలు సజావుగా సాగేలా మే 24, 25 తేదీలలో సాయంత్రం 4:00 గంటల నుండి మరుసటి రోజు ఉదయం 6:00 గంటల వరకు ట్రాఫిక్ మళ్లింపులు , ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేసినట్లు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ జాయింట్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.ట్రాఫిక్ మళ్లింపుల వివరాలు మాసబ్ ట్యాంక్ నుండి రేతిబౌలి వైపు మాసబ్ ట్యాంక్, ఎన్ఎండిసి , ఎస్.డి కంటి ఆసుపత్రి వైపు నుండి రేతిబౌలి – నానల్ నగర్ వైపు వెళ్లే ట్రాఫిక్‌ను పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే పిల్లర్ నెం. 2 & 3 (అజీజియా మసీదు) వద్ద మెరాజ్ కేఫ్ మీదుగా కుడి వైపునకు మళ్లించి, మెహదీపట్నం పిల్లర్ నెం. 15 వద్ద సాధారణ మార్గంలోకి అనుమతిస్తారు.టోలిచౌకి, లంగర్‌హౌస్ నుండి మాసబ్ ట్యాంక్ వైపు: టోలిచౌకి, లంగర్‌హౌస్ , అత్తాపూర్ నుండి నానల్ నగర్ – రేతిబౌలి మీదుగా మాసబ్ ట్యాంక్ వైపు వెళ్లే ట్రాఫిక్‌ను పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే పిల్లర్ నెం. 23 వద్ద యూ–టర్న్ చేయించి, వ్యతిరేక దిశలో పంపి, అనంతరం పిల్లర్ నెం. 4 & 5 వద్ద మళ్లీ సాధారణ మార్గంలోకి విలీనం చేస్తారు.మాసబ్ ట్యాంక్ నుండి శంషాబాద్ విమానాశ్రయం వైపు: మాసబ్ ట్యాంక్ నుండి శంషాబాద్ విమానాశ్రయం వైపు వెళ్లే వాహనాలను ఎస్.డి కంటి ఆసుపత్రి వద్ద లక్ష్మీనగర్ రాంప్ (పిల్లర్ నెం. 77) వైపునకు మళ్లిస్తారు. శంషాబాద్ విమానాశ్రయం (RGIA) నుండి మెహదీపట్నం వైపు: శంషాబాద్ విమానాశ్రయం నుండి మెహదీపట్నం వైపు వచ్చే వాహనాలు లక్ష్మీనగర్ రాంప్ (పిల్లర్ నెం. 88) వద్ద ఎగ్జిట్ తీసుకోవాల్సి ఉంటుంది. పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వేపై పనుల పురోగతిని బట్టి వాహనాలను ఆయా డౌన్ రాంపుల ద్వారా కిందకు అనుమతిస్తారు.వాహనదారులకు విజ్ఞప్తి:వాహనదారులు ఎప్పటికప్పుడు ట్రాఫిక్ అప్‌డేట్ల కోసం హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ అధికారిక ఫేస్‌బుక్ పేజీ ఎక్స్ (ట్విట్టర్) హ్యాండిల్ (@HYDTP) లను పరిశీలించాల్సిందిగా కోరారు. ప్రయాణంలో ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా, సహాయం కోసం ట్రాఫిక్ హెల్ప్‌లైన్ నంబర్ 9010203626 ను సంప్రదించవచ్చు.నగర ప్రజలు, వాహనదారులు ఈ ట్రాఫిక్ మళ్లింపులను గమనించి, ట్రాఫిక్ ఇబ్బందులు లేని ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకుని తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని, హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులకు సంపూర్ణంగా సహకరించాలని జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్ బ్రాంచ్, హైదరాబాద్) విజ్ఞప్తి చేశారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌పై హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసుల ఉక్కుపాదం

**రెండు రోజుల్లో 438 మందిపై కేసులు నమోదు**




**హైదరాబాద్ కమిషనరేట్ , క్రైమ్ బ్యూరో మే 24 (పీపుల్స్ న్యూస్) :** రోడ్డు భద్రతను పటిష్టం చేయడమే లక్ష్యంగా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ఉక్కుపాదం మోపారు. ఈ సందర్భంగా మే 22, 23 తేదీల్లో (శుక్ర, శనివారాల్లో) నిర్వహించిన రెండు రోజుల ప్రత్యేక డ్రైవ్‌లో మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ మొత్తం 438 మంది డ్రైవర్లు పట్టుబడినట్లు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ జాయింట్ కమిషనర్ డి. జోయల్ డేవిస్ ఒక ప్రకటనలో తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పట్ల తాము 'జీరో టాలరెన్స్' (సహించేది లేదు) విధానాన్ని అవలంబిస్తున్నామని,ఈ ప్రత్యేక తనిఖీలు నిరంతరాయంగా కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడిన 438 మందిలో ద్విచక్ర వాహనదారులే అత్యధికంగా ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ద్విచక్ర వాహనాలు 365, త్రిచక్ర వాహనాలు: 25, నాలుగు చక్రాల వాహనాలు: 47, ఇతర వాహనాలు: 01 పట్టుకున్నారు. తనిఖీల్లో భాగంగా వాహనదారులకు బ్రీత్ అనలైజర్ పరీక్షలు నిర్వహించగా, రక్తంలో ఆల్కహాల్ శాతం 30 – 50 ఎంజీ: 98 కేసులు, 51 – 100 ఎంజీ: 191 కేసులు, 101 – 150 ఎంజీ : 83 కేసులు, 151 – 200 ఎంజీ: 42 కేసులు, 201 – 250 ఎంజీ: 13 కేసులు, 251 – 300 ఎంజీ: 06 కేసులు, 300 ఎంజీ అంతకంటే ఎక్కువ: 05కేసులు నమోదైనట్లు తెలిపారు. వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల మీ ప్రాణాలకే కాకుండా రహదారిపై ప్రయాణించే ఇతర అమాయకుల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతుందని హైదరాబాద్ ట్రాఫిక్ బ్రాంచ్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ డి. జోయల్ డేవిస్ తెలిపారు. నగరంలో రోడ్డు ప్రమాదాల నివారణకు, సురక్షిత ప్రయాణానికి వాహనదారులు, నగర ప్రజలు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులకు పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు.

# ఈనెల 27న కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పర్యటన

**-- ఏర్పాట్లను పర్యవేక్షించిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్**



**బాలానగర్ మే 25 ( పీపుల్స్ న్యూస్):**సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఈనెల 27న తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పర్యటన జరగనున్న నేపథ్యంలో మంత్రి రాకను పురస్కరించుకుని ఆదివారం టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి పర్యటన ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. కైతలాపూర్‌లో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ఫతేనగర్ డివిజన్ పరిధిలోని అమృత్ నగర్ తండాల్లో నివసిస్తున్న 62 మంది నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం కేటాయించిన విషయం తెలిసిందే. ఈమేరకు ఇళ్లకు సంబంధించిన పత్రాలను మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చేతుల మీదుగా లబ్ధిదారులకు అధికారికంగా అందజేయనున్నట్లు నాయకులు తెలిపారు. ఇదే సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శంకుస్థాపనలు చేయనున్నారు. ఈ నేపథ్యంలో బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పరిసర ప్రాంతాలను పరిశీలించి అవసరమైన ఏర్పాట్లపై అధికారులకు, పార్టీ నాయకులకు సూచనలు చేశారు.మంత్రి రాక సందర్భంగా ఘన స్వాగతం పలికేందుకు భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించారు. అలాగే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వద్ద ప్రత్యేక వేదిక ఏర్పాటు చేసి లబ్ధిదారులకు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో బండి రమేష్ సమావేశం నిర్వహిం చారు. సమావేశంలో మంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు, జనసమ్మేళనం, ర్యాలీలు, ప్రజల భాగస్వామ్యం తదితర అంశాలపై చర్చించారు. మంత్రి పర్యటనతో కూకట్‌పల్లి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు మరింత ఊపు వస్తుందని కాంగ్రెస్ శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

# బాలానగర్‌లో ఘనంగా "హిందూ సమ్మేళనం"

**-- ఆధ్యాత్మిక సందేశాలతో, కాంగ్రెస్ నాయకుల సమక్షంలో విజయవంతమైన కార్యక్రమం**
**-- ముఖ్య అతిథిగా విశ్వబ్రహ్మ వీరధర్మజ స్వామిజీ**




**బాలానగర్ మే 25 ( పీపుల్స్ న్యూస్):**సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నగర్‌లో ఉన్న శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం ఆవరణలో హిందూ సమ్మేళనం నిర్వహణ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆద్యంతం భక్తి, ఆధ్యాత్మికత మరియు సామాజిక ఐక్యతను ప్రతిబింబించేలా "హిందూ సమ్మేళనం" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో భక్తులు, స్థానిక ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై విజయవంతం చేశారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన పూజ్య శ్రీ శ్రీ శ్రీ విశ్వబ్రహ్మ వీరధర్మజ స్వామిజి హిందూ ధర్మ పరిరక్షణ, యువతలో సనాతన విలువల పెంపు, సమాజంలో ఐక్యత అవసరంపై ఆధ్యాత్మిక సందేశం అందించారు. వారి ఆశీర్వచనాలు సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈకార్యక్రమంలో ముఖ్యంగా పాల్గొన్న టీపీసీసీ ఉపాధ్యక్షులు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇంచార్జి బండి రమేష్ మాట్లాడుతూ సమాజంలో సోదరభావం, మతసామరస్యం, సేవాభావం పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రజల మధ్య ఐక్యతను బలోపేతం చేయడంలో హిందూ సమ్మేళనాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. అదేవిధంగా కూకట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కొండకింది పుష్ప రెడ్డి, సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, బాలాజీ, బాలానగర్ డివిజన్ ప్రెసిడెంట్ మధు గౌడ్, మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి మధు మోహన్, కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు పులి శివకుమార్ గౌడ్, స్థానిక ప్రజలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో ఇందిరా నగర్ ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.

# బక్రీద్ పండుగను ప్రజలు సామరస్య వాతావరణంలో జరుపుకోవాలి

**-- బాలానగర్ ఏసీపీ పింగళి నరేష్ రెడ్డి**
**-- వివిధ ప్రభుత్వ శాఖల అధికారులకు సూచనలు చేస్తున్న సీఐ టి. నరసింహారాజు**




**బాలానగర్ మే 25 ( పీపుల్స్ న్యూస్):**సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ బాలానగర్ జోన్ పరిధిలో రాబోయే బక్రీద్ పండుగను అందరూ శాంతియుత వాతావరణంలో, ప్రశాంతంగా జరుపుకోవాలని బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి పిలుపునిచ్చారు. పండుగ నేపథ్యంలో ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి ఆయన ముస్లిం పెద్దలు, గోరక్షక్ సభ్యులతో విడివిడిగా సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొని ముస్లిం సోదరులు ప్రార్థనలు నిర్వహించే ఈద్గాలు, మసీదుల వద్ద భద్రతా చర్యలను కట్టుదిట్టం చేయనున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీసులకు సూచించారు. అలాగే జీహెచ్ఎంసీ, విద్యుత్, నీటి సరఫరా, ఆరోగ్య శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. పరిశుభ్రత నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని జీహెచ్ఎంసీ అధికారులకు సూచించారు.ప్రజలు పండుగను పరస్పర గౌరవం, సామరస్య వాతావరణంలో జరుపుకోవాలని, ఎలాంటి అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఏసీపీ కోరారు. అదేవిధంగా మున్సిపల్ సంబంధిత పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. పండుగలను పరస్పర సహకారంతో జరుపుకోవడం సమాజంలో ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా ఉంటుందని స్పష్టం చేశారు. సమావేశంలో ఆయన పలు కీలక సూచనలు చేశారు. సోషల్ మీడియా ద్వారా వచ్చే అసత్య ప్రచారాలను, వదంతులను ప్రజలు నమ్మవద్దని, అప్రమత్తంగా ఉండాలని కోరారు. అనుమానాస్పద వాహనాలు, అక్రమ రవాణా వంటి విషయాలు దృష్టికి వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలే తప్ప, ఎవరూ చట్టాన్ని చేతిలోకి తీసుకోకూడదని హెచ్చరించారు. గోవులను తరలించే వాహనాలను అడ్డుకోవడం, వ్యక్తులపై దాడులు చేయడం, బలవంతపు తనిఖీలు చేయడం వంటి చర్యలకు పాల్పడరాదని గోరక్షక్ సభ్యులకు సూచించారు. ప్రభుత్వం అనుమతించిన ప్రదేశాల్లోనే జంతు వధ నిర్వహిం చాలని, బహిరంగ ప్రదేశాల్లో జంతు అవశేషాలు వేయకుండా మున్సిపల్ సిబ్బందికి సహకరిస్తూ పరిశుభ్రత పాటించాలని ముస్లిం సోదరులను కోరారు. కూకట్ పల్లి మున్సిపల్ సర్కిల్ డీసీ ఉప కమిషనర్ ఆంజనేయులు మాట్లాడుతూ పండుగ రోజుల్లో మున్సిపల్ సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటూ పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తడిసిన ప్రతి గింజ కొనేదాకా రైతుల పక్షాన పోరాడుతాం : సిపిఐ

**వనపర్తి,మే 24 (పీపుల్స్ న్యూస్) :** వనపర్తి జిల్లా కొనుగోలు కేంద్రాల్లో దాన్యం తడిచేందుకు అధికారులే బాధ్యులని, తడిసిన ప్రతి గింజ కొనేదాకా రైతుల పక్షాన పోరాడుతామని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్, సిపిఐ వనపర్తి పట్టణ కార్యదర్శి గోపాలకృష్ణ హెచ్చరించారు. ఆదివారం వనపర్తి మండలం చిట్యాల మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు.రైతులతో మాట్లాడి ఇబ్బందులను తెలుసుకన్నారు. మాట్లాడుతూ.. మార్కెట్లో 35 వేల బస్తాల ధాన్యం కాంటా వేసి లారీలు రాక నిల్వ ఉంచారన్నారు. సుమారు 6000 బస్తాల ధాన్యం ఇంకా తూకం వేయాల్సి ఉందన్నారు. రాత్రి వర్షానికి వేల సంఖ్యలో ధాన్యం బస్తాలు తడిసాయని, కాంటా వెయ్యని సుమారు 6000 బస్తాల ధాన్యం రాశుల కిందకు నీళ్లు వచ్చి తడిసి పాడయ్యారు. 15 రోజుల క్రితమే 35,000 బస్తాలను తూకం వేసినా తరలించడంలో అధికారుల జాప్యం వల్లే రాత్రి వానకు వడ్లు తడిచాయని అందుకు పూర్తిగా అధికారులే బాధ్యులన్నారు. తడిసిన ధాన్యం ప్రతి గింజ తరుగు లేకుండా కొనాల్సిందేనని, తరలింపులో అధికారుల రైతులకు నష్టం చేస్తామంటే సహించేది లేదన్నారు. మార్కెట్ యార్డు మైదానం పలుచోట్ల పల్లంగా ఉందని వర్షం వచ్చిన ప్రతిసారి నీరు నిలుస్తుంది అన్నారు. పల్లంలో ఉన్న సంచులే అధికంగా రాత్రి వర్షానికి తడి సాయి అన్నారు. మార్కెట్ యార్డ్ మైదానం





సమాంతరం చేయాలని గత సంవత్సరం కూడా కోరామని అయినా అధికారులు పట్టించుకోలేదన్నారు. చిట్యాల మార్కెట్ యార్డులో ఒకే చోట ఐదు కొనుగోలు కేంద్రాలు ఉన్నాయని వీటిని పిఎసిఎస్ ఐకెపి మెప్మా నిర్వహిస్తున్నాయన్నారు. కేంద్రాలకు స్థలాలు వేరువేరుగా లేకపోవడంతో ఒకేచోట రైతులు ఒకే చోట ధాన్యం పోస్తున్నారని, ధాన్యం కొనమంటే ఒకరిపై ఒకరు బాధ్యత నెట్టుకుంటూ రైతులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. కేంద్రానికి ధాన్యం తెచ్చిన రైతుల సీనియార్టీ పాటించాలన్నారు.మార్కెట్కు ధాన్యంతెచ్చిన రైతుల సీనియార్టీ జాబితాను సిద్ధం చేసి, సీనియార్టీ ప్రకారం ధాన్యం కాంటా వేయాలనిడిమాండ్ చేశారు. హమాలీలు నిర్వాహకులు తమకు ఇష్టమైన వారి ధాన్యం ఆలస్యంగా తెచ్చిన ముందుగా కాంటా వేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయన్నారు. హమాలీల కొరత కూడా ఉండటం కూడా కారణమన్నారు చీమనగుంటపల్లి తాండ రైతుల ధాన్యం ఈనెల మూడవ తేదీన 14% తేమ వచ్చిన ఇంతవరకు కాంటావెయ్యలేదని. వారం రోజు తెచ్చిన వారి ధాన్యం కాంటా వేశారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు అన్నారు. మార్కెట్ యార్డులో తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల వసతి లేదన్నారు.మరుగుదొడ్లున్న నీళ్లు లేక దుర్వాసన కొడుతున్నాయని మహిళలు ఇబ్బంది పడుతున్నారని వెంటనే బాగు చేయాలన్నారు. రైతుల సమస్యలు తీరేవరకు సిపిఐ పోరాడుతుందన్నారు. సిపిఐ నాయకులు శేఖర్, వంశీ రైతులు పాల్గొన్నారు.

# తెలంగాణలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు - ప్రతి నియోజకవర్గానికి 2 వేల చొప్పున మంజూరు

హైదరాబాద్ : తెలంగాణలో మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల పథకం పూర్తి కావొస్తుండడంతో రెండో విడత పంపిణీకి సిద్ధమైంది. 2026-27 ఆర్థిక సంవత్సరంలో రూ.10,400 కోట్లతో 2.50 లక్షల ఇళ్ల మంజూరుకు శనివారం తెలంగాణ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. గ్రేటర్ హైదరాబాద్(ఓఆర్?ఆర్? లోపలి ప్రాంతం) మినహా 100 నియోజకవర్గాల్లో ఒక్కో సెగ్మెంట్‌కు 1,500 ఇళ్ల చొప్పున 1.50 లక్షల ఇళ్లను నిర్మించనుంది. పూరిగుడిసెలు లేని ఆదర్శ రాష్ట్రంగా : వివిధ దఫాలుగా చేసిన ప్రభుత్వం చేసిన సర్వేల ప్రకారం తెలంగాణలో 15 వేల కుటుంబాలు గుడిసెల్లో నివాసం ఉంటున్నట్లు గుర్తించింది. వెంటనే ఆ కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందించాలని శనివారం నాటి కేబినేట్? మీటింగ్?లో నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్? రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించి గోడలు, శ్లాబు దశలో నిలిచిపోయిన వాటిని కూడా పూర్తి చేయాలని భావిస్తోంది. బేస్?మెంట్ పూర్తయి గోడలు,



స్లాబ్ పడని ఇళ్లకు రూ.3 లక్షలు, గోడలు పూర్తయి స్లాబ్ నిలిచిపోయిన ఇళ్లకు రూ.2 లక్షలు చొప్పున సాయం అందిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్వయంగా ప్రకటించారు. పూరిగుడిసెలు లేని ఆదర్శ రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలని ప్రభుత్వం భావిస్తోంది. జూన్ 1 నుంచి ఇందిరమ్మ పథకం రెండో విడత కింద పేద కుటుంబాలకు 2.5 లక్షల ఇళ్లను ఇచ్చే విధంగా కార్యాచరణ అమలు చేయనుంది. తొలి విడతలో నిర్మాణం ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్లలో జూన్ 2వ తేదీ నాటికి సుమారు లక్ష గృహ ప్రవేశాలు జరగాలని మంత్రివర్గం నిర్ణయించింది. రూఫ్ పునఃప్రారంభం అనే కొత్త పథకం పేరుతో నియోజకవర్గానికి అదనంగా మరో 500 చొప్పున 50 వేల ఇళ్లను తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేయనుంది. రాష్ట్ర రిజర్వ్ కోటా కింద మరో 50 వేలు (30 వేల ఇందిరమ్మ ఇళ్లు, రూఫ్ పథకంలో 20 వేల ఇళ్లు) ఇవ్వడానికి ఆమోదం తెలిపింది. ఈ మేరకు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పథకంపై ఇప్పటికే సంబంధిత విధివిధానాలను రూపొం దించారు. నిధుల కేటాయింపు ఇలా : రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ప్రభుత్వం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 1.80 లక్షల మందికి ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున రూ.9 వేల కోట్లను కేటాయిస్తుంది. రూఫ్(స్లాబ్) ఆధునికీకరణలో భాగంగా 70 వేల మందికి రూ.2 లక్షల చొప్పున భారీ మొత్తంలో రూ. 1,400 కోట్లు అందించనుంది. ఇళ్లకు అను మతులు ఇలా ఇస్తారు : లబ్ధిదారులను గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల వార్డుల వారీగా ఎంపిక చేస్తారు. వీరి వివరాల పరిశీలనకు మండల, మున్సిపల్ స్థాయిలో గెజిటెడ్ అధికారులను జిల్లా కలెక్టర్ నియమించి బాధ్యతలు అప్పగిస్తారు. చివరిగా జిల్లా కలెక్టరు పరిశీలించి ఇళ్ల మంజూరు ఉత్తర్వుకు సంబంధించిన పత్రాన్ని ఇస్తారు. మొదటి విడతలో మంజూరు కాని, నిర్మాణం ప్రారంభించని ఇళ్లను పూర్తిగా రద్దు అయినట్లుగా పరిగణిస్తారు. అసంపూర్తిగా ఆగిపోయిన వాటికి రూ.2 లక్షలు : అధికారులు ఇందిరమ్మ ఇళ్ల యాప్ ద్వారా క్షేత్రస్థాయిలో పరిశీలన చేసే సమయంలో 2006-2013 మధ్యకాలంలో పాత ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద, 2023లో గృహలక్ష్మి పథకంలో లబ్ధిదారులు ప్రారంభించిన ఇళ్ల నిర్మాణాలు భారీ స్థాయిలో నిలిచిపోయాయని గుర్తించారు. వాటిని పునాది దశ నుంచి కొత్తగా నిర్మించడానికి వీలు ఉండకపోవడం వల్ల తాత్కాలిక పైకప్పు స్థానంలో ఆర్‌సీసీ స్లాబ్‌ను వేయడం ద్వారా నివాసయోగమైనవిగా మార్చవచ్చని అధికారులు అభిప్రాయపడ్డారు. వీటికి మాత్రం రూ.2 లక్షల చొప్పున సాయాన్ని చేస్తారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో పంట అమ్ముకోలేని దుస్థితిలో రైతులు

వనపర్తి, మే 24: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పండించిన పంటను అమ్ముకోలేని దుస్థితిలో రైతులున్నారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యాన్ని తీసుకొచ్చి 50 రోజులు గడిచినా.. వాటిని కొనుగోలు చేసే నాథుడే లేడన్నారు. శనివారం వనపర్తి జిల్లాలో అకాల వర్షం పడింది. ఈ నేపథ్యంలో వనపర్తి మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యాన్ని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పరిశీలిం చారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడారు. అనంతరం సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ధాన్యాన్ని కొను గోలు చేసే విషయంలో రేవంత్ సర్కార్‌కు స్పష్టమైన ప్రణాళిక లేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ హయాంలో దేశంలోనే నెంబర్ వన్‌గా యాసంగి పంట ఉండేదని నిరంజన్ రెడ్డి గుర్తు చేశారు. లారీలు, ట్రక్కులు లేని అనర్హులకు టెండర్లు ఇవ్వడం వల్లే రైతులకు ఈ సమస్య వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. వడ్ల కొనుగోలు, వాహన టెండర్ల అవకతవకల



విషయంపై చిత్తశుద్ధి ఉంటే విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెం ట్‌కు లేఖ రాయాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ హయాంలో కొనుగోలు కేంద్రంలో ధాన్యం పోసిన మూడు, నాలుగు రోజుల్లోనే రైతుల అకౌంట్లో నగదు జమ అయ్యేదన్నారు. ఈ రేవంత్ ప్రభుత్వంలో ధాన్యం కొనుగోలు కాక వాటిని తరలించ లేక రైతులు పడిగాపులు పడుతున్నారని తెలిపారు. ఒక మిల్లరు నుంచి ప్రభుత్వానికి రూ.120 కోట్ల బకాయిలు ఉన్నాయని చెప్పారు. అయినా అతనికి మూడు మండలాలకు ట్రాన్స్‌పోర్ట్ ఇచ్చారని బీఆర్ఎస్ నేత ఆరోపించారు.

# పార్టీ బలోపేతం కోసం అందరూ కలిసి పని చేయాలి




హైదరాబాద్, మే 24: పార్టీ బలోపేతం కోసం అందరూ కలిసి పని చేయాలని పాలకుర్తి నియోజకవర్గంలోని నేతలతోపాటు కేడర్‌కు ఎంపీ, టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో చోటు చేసుకున్న పరిణామాలపై స్థానిక నేతలతో ఆదివారం హైదరాబాద్‌లో మల్లు రవి సమావేశమయ్యారు. అనంతరం గాంధీ భవన్‌లో ఎంపీ మల్లు రవి విలేకర్లతో మాట్లాడుతూ.. క్రమశిక్షణ కమిటీ ఎదుట పాలకుర్తి నియోజకవర్గం నుంచి ఝాన్సీ రెడ్డి హాజరయ్యారన్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి విదేశాల్లో ఉండడం వల్ల ఆమె రాలేదన్నారు. ఎమ్మెల్యే యశస్విని విదేశాల నుంచి వచ్చిన తర్వాత మరోసారి రావాలని ఝాన్సీరెడ్డికి సూచించామని చెప్పారు. దీంతో మే 30వ తేదీన కమిటీ ముందు వారు హాజరవుతారని పేర్కొన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తున్నారంటూ స్థానిక నేతలు హరిప్రసాద్, కృష్ణ కిషోర్‌పై ఝాన్సీరెడ్డి, యశస్విని రెడ్డిలు ఫిర్యాదు చేశారని గుర్తు చేశారు. అలాగే ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీరెడ్డి కూడా పార్టీ క్యాడర్‌ను పట్టించుకోకపోవడంతోపాటు వారిని వేధిస్తున్నారంటూ తమకు ఫిర్యాదులు అందాయన్నారు. ఈ నేపథ్యంలో పాలకుర్తి నియోజకవర్గంలోని ఇరు వర్గాలను పిలిచి కమిటీ మాట్లాడుతుందని ఎంపీ మల్లు రవి స్పష్టం చేశారు. ఇప్పటికే కిషోర్, హరిప్రసాద్‌కి షోకాజ్ నోటీసులు ఇచ్చామన్నారు. అందుకు వారు రికార్డు ఎవిడెన్స్‌తో సమాధానం ఇచ్చారని తెలిపారు. ఝాన్సీరెడ్డి కూడా తన వద్దనున్న సమాచారాన్ని తమకు అందజేశారన్నారు. ఈ అంశంపై జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితోపాటు జిల్లాకు చెందిన నేతలందరితో కూర్చుని మాట్లాడతామని చెప్పారు. తద్వారా అన్ని సమస్యలను పరిష్కరిస్తామని ఎంపీ స్పష్టం చేశారు.

# హైదరాబాద్ మెట్రో మూడో ఫేజ్.. రూ.7168 కోట్లతో 39.6 కి.మీ.లు

హైదరాబాద్ :శరవేగంగా విశ్వనగరంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ మహా నగరంలో రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాబోయే రోజుల్లో నగరంలో ట్రాఫిక్ సమస్యలు ఎదురుకాకుండా ఉండేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు రచిస్తోంది. మెట్రో రైలు రాకతో హైదరాబాద్ రవాణా వ్యవస్థలో కీలక మార్పులు రాగా.. రెండో దశ మెట్రో విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా మూడో దశ మెట్రో విస్తరణకు సంబంధించి ప్రతిపాదనలు చేస్తోంది. ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) చుట్టూ మెట్రో మూడో దశ విస్తరణ చేపట్టాలని భావిస్తోంది. దీనికి సంబంధించి హైదరాబాద్ మెట్రో పాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ, మెట్రో రైలు ప్రాజెక్టు అధికారులు కసరత్తులు చేస్తున్నారు. ఈ మూడో దశ మెట్రో రైలు విస్తరణకు సంబంధించి ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులు నిర్ణయించారు.



ప్రస్తుతం దేశ రాజధాని ఢిల్లీలో నిత్యం 40 లక్షల మంది ప్రయాణికులు మెట్రోలో ప్రయాణాలు చేస్తున్నారు. ఇక హైదరాబాద్ మెట్రోలో దాదాపుగా 6 లక్షల మంది ప్రయాణిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) పరిధిలో అన్ని వైపుల మెట్రో రైలు కనెక్టివిటీని పెంచేందుకు ప్రణాళికలు తయారు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది. శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నుంచి భారత్ ఫ్యూచర్ సిటీ వరకు 39.6 కిలోమీటర్ల మార్గాన్ని రూ.7,168 కోట్ల అంచనాలతో రెండో దశ(బీ)గా ప్రతిపాదనలు చేశారు. అయితే దీన్నే హైదరాబాద్ మెట్రో మూడో దశ ప్రాజెక్టుగా పరిగణించాలని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ఈ మూడో దశలోనే ఔటర్ రింగ్ రోడ్డు(ఓఆర్ఆర్) మెట్రో రైలును విస్తరించాలని సర్కార్ భావిస్తోంది. రెండో దశ ప్రాజెక్టునుప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ఈ కేంద్ర ప్రభుత్వం ఆమోదం కల్పించగానే దానికి సంబంధించిన పనులను చేపట్టడంతోపాటు మూడో దశ మెట్రో ప్రాజెక్టులకు సంబంధించిన ప్రతిపాదనలు, డీపీఆర్ తయారు చేసేందుకు అధికారులు రెడీ అవుతున్నారు. హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓఆర్ఆర్ 158 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. అయితే మెట్రో రెండో దశ ప్రతిపాదనలు కూడా ఓఆర్ఆర్‌కు సమీపంలోనే ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ఢిల్లీ తరహాలో అన్ని ప్రాంతాను కలిపే విధంగా మెట్రో రైలు ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. అయితే ఇబ్రహీంపట్నం, పటాన్ చెరు, చౌటుప్పల్, మేడ్చల్, శామీర్‌పేట్, శంషాబాద్, తుక్కుగూడ, ఘట్‌కేసర్ వంటి ప్రాంతాల నుంచి ఉద్యోగ, వ్యాపార, ఉపాధి కోసం నిత్యం వేలమంది హైదరాబాద్‌కు వస్తున్నారు. దీంతో వాహనాల రద్దీ పెరిగి ట్రాఫిక్ భారీగా పెరిగిపోతోంది. దీన్ని అధిగమించేందుకు మెట్రో రైలే పరిష్కారమని సర్కార్ భావిస్తోంది. ఇప్పటికే మొదటి దశలో 69 కిలోమీటర్ల మెట్రో రైలు ఉండగా.. రెండో దశలో 122.6 కిలోమీటర్లు.. ఓఆర్ఆర్ చుట్టూ మూడో దశలో 160 కిలోమీటర్లు.. భారత్ ఫ్యూచర్ సిటీ 39.6 కిలోమీటర్లు ఇలా మొత్తం 391 కిలోమీటర్ల మేర హైదరాబాద్ మెట్రో రైలును విస్తరించే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్న ట్రాఫిక్ పోలీసులు.







మల్కాజిగిరి కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, మే 24 (పీపుల్స్ న్యూస్): రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులు ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటు కున్నారు. బేగంపేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్లాజా జంక్షన్ వద్ద ట్రాఫిక్ నియంత్రణ విధిని నిర్వహిస్తున్న ఎస్ఐ కె. దేవిదాస్, తులసిరామ్, ఎన్. జగన్ మోహన్లు జరిగిన రోడ్డు ప్రమాదంలో (ఏపీ24ఏఏ4961) నంబరు గల ద్విచక్ర వాహనం , బస్సు మధ్య జరిగిన రోడ్డు ప్రమాదాన్ని గమనించారు. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడైన జి. రాజు (30) కుడి కాలికి రక్తస్రావ గాయాలయ్యాయి. వెంటనే, పై అధికారులు సంఘటనా స్థలానికి హుటాహుటిన చేరుకుని, గాయపడిన వ్యక్తిని సురక్షిత ప్రాంతానికి తరలించి, తక్షణ సహాయం అం దించారు. ఆ తర్వాత, గాయపడిన వ్యక్తిని తదుపరి చికిత్స కోసం కిమ్స్ ఆసుపత్రికి తరలిం చారు. ఎస్ఐ కె. దేవిదాస్, తులసిరామ్, ఎన్. జగన్ మోహన్‌లు చూపిన సకాల స్పందన, సమ యస్ఫూర్తి , మానవతా సేవ అత్యంత ప్రశంసనీయం. వారి అంకితభావంతో కూడిన సేవకు గుర్తింపుగా, మల్కాజ్‌గిరి, త్రిముల్‌ఘేరి డివిజన్ ట్రాఫిక్ ఏసిపి జి. శంకర్ రాజు సిబ్బంది సమక్షంలో వారికి శాలువా కప్పి అభినందించారు. అధికారులు , సిబ్బంది అందరూ ఇదే విధమైన నిబద్ధత, అప్రమత్తత ,ప్రజా సేవా దృక్పథంతో తమ విధులను నిర్వర్తించాలని ఆదేశించారు.




# సైబరాబాద్ లో వీకెండ్--స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 294 మందిపై కేసులు

**సైబరాబాద్ కమిషనరేట్ , క్రైమ్ బ్యూరో మే 24 (పీపుల్స్ న్యూస్) :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ డ్రైవ్‌లో భాగంగా 294 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశామని, 255 ద్విచక్ర వాహనదారులు,05 ఆటోలు,34 కార్లు, 00 హెవీ వాహనదారులపై కేసులు నమోదైనట్లు సైబరాబాద్ ట్రాఫిక్ ఎడీసీపీ ట్రాఫిక్ ×, జి హన్మంతరావు తెలిపారు. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఎసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే 244 మంది 36 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, 30 మంది 201 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య,20 మంది 301 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారని తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత -- 2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్




అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉందన్నారు. గత వారం (18.05.2026-- 23.05.2026) లో మొత్తం156 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి. వీరిలో10 మందికి జరిమానా, జైలు




శిక్ష,01 మందికి జరిమానా, సోషల్ సర్వీస్,145 మందికి జరిమానా విధించినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.

# తెలంగాణలో ప్రీపెయిడ్ విద్యుత్ స్మార్ట్ మీటర్లు..

హైదరాబాద్ :కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన రీవ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్ (ఆర్‌డీఎస్ఎస్)లో చేరేందుకు తెలంగాణ ప్రభుత్వం అంగీకరించిం ది. దీంతో విద్యుత్ వినియోగదారులకు స్మార్ట్ విద్యుత్ మీటర్లు బిగించనున్నారు. దీనికి సంబంధించి.. శనివారం రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో సమావేశమైన తెలంగాణ కేబినెట్.. ఆమోద ముద్ర వేసింది. అయితే ఇందులో నుంచి రైతులను మినహాయించారు. వ్యవసాయ కనెక్షన్లు మినహా అన్ని విద్యుత్ వినియోగదారులకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయనున్నారు. ఈ స్మార్ట్ మీటర్ల ఖర్చును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తాయని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. విద్యుత్ పంపిణీ




వ్యవస్థను బలోపేతం చేయడం.. ట్రాన్స్‌మిషన్ నష్టాలను తగ్గించడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఈ ఆర్‌డీఎస్ఎస్ పథకాన్ని అమలు చేస్తోందని.. ఈ పథకం కింద వ్యవసాయ కనెక్షన్లు మినహా మిగతా అన్ని విద్యుత్ వినియోగదారులకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయనున్నారని తెలిపింది. కేబినెట్ భేటీ తర్వాత మాట్లాడిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.. ఈ విషయాలను వెల్లడించారు. అయితే ఈ ఆర్‌డీఎస్ఎస్‌లో తెలంగాణ చేరడం కొత్త నిర్ణయం కాదని తేల్చి చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. ఇప్పటికే కేంద్ర విద్యుత్ శాఖ, తెలంగాణ ప్రభుత్వం, సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ మధ్య త్రైపాక్షిక ఒప్పందం కుదుర్చుకుందని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. అయితే కేసీఆర్ ప్రభుత్వం.. ఒప్పందాన్ని ముందుకు తీసుకెళ్లలేదని తెలిపారు. అసెంబ్లీలో రెండు రోజుల పాటు చర్చించిన తర్వాతే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. అదే సమయంలో వ్యవసాయ కనెక్షన్లకు మాత్రం ఎట్టి పరిస్థితుల్లో స్మార్ట్ మీటర్లను అమలు చేసేది లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఇక.. స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు అయ్యే ఖర్చు వినియోగదారులపై పడదని అధికారులు వెల్లడించారు. వీటికి అయ్యే వ్యయాన్ని మొత్తం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో భరిస్తాయని తెలిపారు. డిస్కంల ఆదాయ వ్యయాల మధ్య వ్యత్యాసాన్ని తగ్గించడం ఈ పథకం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. విద్యుత్ ఛార్జీల పెంపు అంశం రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి పరిధిలోనే ఉంటుందని అధికారులు తేల్చి చెప్పారు.

## రక్తచరిత్ర ఎవరిదో ప్రజలకు తెలుసు



**నెల్లూరు, మే 24 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రక్తచరిత్ర ఎవరిదో ఏపీ ప్రజలందరికీ తెలుసునని చెప్పుకొచ్చారు. జగన్ అండ్ కో అసత్యాలు మాట్లాడేస్తే జనం నమ్మరని అన్నారు. రక్తచరిత్ర తెలుసు కాబట్టే గత ఎన్నికల్లో వైసీపీని 11సీట్లకు ప్రజలు పరిమితం చేశారని.. ఈ సారి జీరో తప్పదని హెచ్చరించారు. తమ ప్రభుత్వంపై కావాలని జగన్ అండ్ కో అసత్య ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు ఎందుకు వినియోగించలేదని ప్రశ్నించారు. చివరకు స్వచ్ఛభారత్ నిధులను కూడా వినియోగించలేదని ఆగ్రహించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పారదర్శకంగా డీఎస్సీ పరీక్షలు నిర్వహించి, నిజాయతీగా పోస్టులు కేటాయించారని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంపై జగన్ అండ్ కో విమర్శలు చేయడం దారుణమని దుయ్యబట్టారు. హైబ్రిడ్ ద్వారా మహానాడు నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. గతంలో మహానాడు మాదిరిగానే తీర్మానాలు, ఆమోదాలు ఉంటాయని చెప్పారు. కచ్చితంగా కార్యకర్తలకు మాట్లాడే అవకాశం ఉంటుందని అన్నారు.(ఆదివారం) నెల్లూరు జిల్లాలో మంత్రి నారాయణ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నెల్లూరు నగరంలోని పరమేశ్వరనగర్ వక్ఫ్ బోర్డు స్థలంలో నిర్మిస్తున్న కార్పొరేట్ స్కూల్ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, నెల్లూరు మేయర్ సుజాత, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడారు. వక్ఫ్‌బోర్డు స్థలంలో కార్పొరేట్ స్కూళ్లను నిర్మిస్తున్నామని చెప్పుకొచ్చారు. గుతున్నాయని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## వైఎస్ కుటుంబ రాజకీయ ప్రస్థానం మొదలైందే దారుణ మారణకాండలు, హత్యలతోనే

**పులివెందుల:** నియోజకవర్గంలో వైఎస్ కుటుంబ రాజకీయ ప్రస్థానం మొదలైందే దారుణ మారణకాండలు, హత్యలు, అరాచకాలు, గృహదహనాలతోనని టీడీపీ సీనియర్ నాయకుడు, వైఎస్ కుటుంబ బాధితుడు పేర్ల పార్థసారథిరెడ్డి ధ్వజమెత్తారు. పులివెందుల నియోజకవర్గంతో పాటు కడప జిల్లాలో, రాష్ట్రంలోని మిగతా ప్రాంతాల్లో వైఎస్ కుటుంబం అనేక దారుణాలకు, నరమేధానికి పాల్పడిందని మండిపడ్డారు. ప్రత్యర్థులను ఘోరంగా చంపేయడం, కాళ్లూ, చేతులూ విరిచేయడం, పచ్చని పొలాల్ని భస్మీపటలం చేయడం, భూములు, గనులను ఆక్రమించుకోవడం, ఆస్తులను దోచుకోవడం ఆ కుటుంబానికి వెన్నతో పెట్టిన విద్యని దుయ్యబట్టారు. సొంత బాబాయి వివేకానందరెడ్డిని గొడ్డలితో నరికించిన రాక్షసుడు జగన్ అని, అంతటి దుర్మార్గుడు ఈ భూప్రపంచంలోనే మరొకరు ఉండరని పార్థసారథిరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జగన్ తాత రాజా రెడ్డిపై 1962లోనే 'రౌడీ షీట్' (నేర చరిత్ర) నమోదైందని ఆయన గుర్తు చేశారు. పండుగలు వచ్చినప్పుడల్లా రాజా రెడ్డి తన సొంత ఇంట్లో కాకుండా తప్పనిసరిగా పోలీస్ స్టేషన్‌లోనే గడపాల్సి వచ్చేదని ఆయన పేర్కొన్నారు. చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న



సమయంలో కుటిల రాజకీయాల కోసం హైదరాబాద్‌లో మత ఘర్షణలను రెచ్చగొట్టి తద్వారా వందలాది మంది మరణానికి కారణమైన జగన్ తండ్రి రాజశేఖర రెడ్డి 'రక్త చరిత్ర'ను ప్రస్తావిస్తూ ఆయన తన ఆగ్రహాన్ని వెలిబుచ్చారు. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వైఎస్ రాజా రెడ్డి కాలం నుంచి రాజశేఖర రెడ్డి జగన్ హయాం వరకు వైఎస్ కుటుంబం సాగించిన అరాచకాలను వివరిస్తూ ఆయన డాక్యుమెంటరీ ఆధారాలను ప్రదర్శించారు.వైఎస్ కుటుంబం చేసిన అకృత్యాలను వివరిస్తున్నప్పుడు ఆయన తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. తాము ఎదుర్కొన్న వేధింపుల తీవ్రతను వివరిస్తూ ఆయన కన్నీటి పర్యంతమయ్యారు. ఇన్ని దారుణాలకు పాల్పడిన జగన్ తాను సద్గుణాలకు, మంచితనానికి నిలువెత్తు నిదర్శనం అన్నట్లుగానో లేదా తన సొంత తాతను హత్య చేసిన వారిని తానే గొప్ప మనసుతో క్షమించిన ట్లుగానో నటిస్తూ శాంతి గురించి ఉపన్యాసాలు ఇవ్వడం అత్యంత విడ్డూరమని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అరాచకానికి, విధ్వంసానికి పర్యాయపదంగా నిలిచిన జగన్‌ను జైలులో ఉంచడమే ఆంధ్రప్రదేశ్‌కు మేలు చేస్తుందని, లేకపోతే ఆయన వ్యాపింపజేస్తున్న దుష్ప్రచారం వల్ల రాష్ట్రం తీవ్రంగా దెబ్బతింటుందని ఆయన నొక్కిచెప్పారు.జగన్ స్వేచ్ఛగా తిరిగితే అభివృద్ధి ప్రాజెక్టులు నిలిచిపోతాయని తన మోసపూరిత ప్రచారాలతో ఆంధ్రప్రదేశ్‌ను మరింత నాశనం చేస్తారని ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. జగన్ దురాగతాలు, మోసాల గురించి ప్రస్తుత తరానికి తెలియజేయాలని ఆయన ప్రకటించారు. ప్రతి ఒక్కరికీ నిజాన్ని వివరించడానికి రాష్ట్రమంతటా పర్యటిస్తానని ప్రతిజ్ఞ చేశారు. వైఎస్ కుటుంబ చరిత్రకు సంబంధించి పార్థసారథి రెడ్డి వెల్లడించిన వివరాలు ఇవి.రాజా రెడ్డి పర్యవేక్షణలో నాపై దాడి జరిగింది : పులివెందుల నియోజకవర్గంలో టీడీపీకి నేను ఒక బలమైన కోటలా నిలిచాను. ఎన్నికల సమయంలో, వైఎస్ కుటుంబాన్ని ఓటమి అంచులకు నెట్టివేశాను. ఈ కక్షతో రగిలిపోయి 1996 ఆగస్టులో జగన్ తాత అయిన రాజా రెడ్డి స్వయంగా పర్యవేక్షిస్తుండగా ఆయన నియమించిన కిరాయి హంతకులు నాపై విచక్షణారహితంగా దాడి చేసి నరికివేశారు. సరిగ్గా ఆ కీలక సమయంలో డా॥ సునీల్ కుమార్ గన్‌మెన్ అక్కడికి చేరుకుని కిరాయి హంతకులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవడం వల్లే నేను ప్రాణాలతో బయటపడగలిగాను. నా ప్రాణాల మీద జరిగిన ఈ దాడికి సంబంధించిన కేసులో రాజా రెడ్డి ప్రధాన నిందితుడిగా ఉన్నారు. నేను స్వయంగా న్యాయవాదిని కావడం వల్ల అలాగే నాపై జరిగిన దాడికి నిరసనగా రాజా రెడ్డి తరఫున బెయిల్ పిటిషన్ దాఖలు చేయడానికి ఏ ఇతర న్యాయవాదులు ముందుకు రాలేదు. జగన్ వివాహానికి హాజరయ్యేందుకు రాజా రెడ్డి హైకోర్టు నుంచి షరతులతో కూడిన బెయిల్ పొందాల్సి వచ్చింది.

## తిరుమలలో సరికొత్త రికార్డు - శ్రీవారి అభిషేక సేవలోనూ 94,758 మందికి దర్శనం

**తిరుమల:** సామాన్యులకు తిరుమల శ్రీవారి దర్శనం కల్పించడంలో టీటీడీ మరో సరికొత్త రికార్డు సృష్టించింది. సాధారణంగా శుక్రవారాల్లో స్వామివారికి పూజా కైంకర్యాల కారణంగా స్వామివారి దర్శన సమయం తక్కువగా ఉంటుంది. అయినప్పటికీ, ఈ నెల 22(శుక్రవారం)న తొలిసారిగా 94,758 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వేకువజామున శ్రీవారి అభిషేక సేవ సమయంలోనూ సర్వదర్శనం క్యూలైన్‌ను అధికారులు యథావిధిగా కొనసాగించారు. దీంతో అదనంగా 5,850 మంది దర్శించుకోగలిగారు. మొత్తంగా ఆ రోజు(శుక్రవారం) సర్వద ర్శనానికి ఏకంగా 17 గంటలకుపైగా సమయం కేటాయించారు.అంతేగాక ఇంటగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ సాంకేతికతతో టీటీడీ భక్తుల రద్దీని సమర్థంగా పర్యవేక్షిస్తోంది. ఇలా నడక మార్గాలు, వాహనాల ద్వారా, కంపార్ట్‌మెంట్లలోకి ప్రవేశిస్తున్న వారి సంఖ్యను టీటీడీ నిరంతరం ఐసీసీసీతో అంచనా వేస్తోంది. ఈ నెలలో ఒక్కరోజులో స్వామివారిని



దర్శించుకున్న భక్తుల సంఖ్య ఏకంగా 90 వేలు దాటడం ఇది నాలుగోసారి.కిటకిటలాడుతున్న తిరుగిరులు : మరోవైపు తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తుతున్నారు. తిరుగిరులు వారం రోజులుగా కిటకిటలాడుతున్నాయి. దేవ దేవుని దర్శనం కోసం వేలాది మంది భక్తులు తరలిరావడంతో క్యూ కాంప్లెక్స్‌లు నిండిపోయాయి. వేసవి సెలవుల దృష్ట్యా ప్రత్యేక చర్యలు చేపట్టిన టీటీడీ వివిధ శాఖల సమన్వయంతో గతంలో ఎన్నడూ లేని రీతిలో భక్తులకు దర్శనాలు చేయిస్తోంది. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు అందిస్తోంది. తిరుగిరులు భక్తజనంతో కిటకిటలాడుతున్నాయి. కొండంత జనం శ్రీవారి దర్శనానికి తరలివస్తున్నారు. వేసవి అంటేనే శ్రీవారి భక్తులకు ప్రత్యేక అనుభూతి. కోరిన కోరికలు తీర్చే కలియుగ వైకుంఠనాథుని తనివితీరా దర్శించుకొని మొక్కులు చెల్లిస్తారు. సుమారు 45 రోజుల పాటు దేశవ్యాప్తంగా విద్యార్థులకు సెలవులు ఉండటంతో శ్రీవారి దర్శనానికి తరలి వస్తున్నారు.కోనేటి రాయుడిని కొండ భక్తులతో నిండిపోయింది. వారం రోజుల నుంచి తిరుమలకు అధిక సంఖ్యలో భక్తులు చేరుకుంటున్నారు. వైకుంఠ క్యూ కాంప్లెక్సులు, నారాయణగిరి ఉద్యానవన షెడ్లు, ఔటర్ రింగు రోడ్డు క్యూలైన్లు కిటకిటలాడుతున్నాయి.సీఎం సూచనలతో నిరంతర పర్యవేక్షణ : సీఎం చంద్రబాబు సూచనల మేరకు తిరుమలలో టీటీడీ అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ప్రణాళికబద్ధంగా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ ద్వారా నిరంతర పర్యవేక్షణతో భక్తులకు మెరుగైన సేవలను అందిస్తున్నారు. సమయపాలన, క్యూలైన్ మేనేజ్మెంట్ ద్వారా రియల్ టైమ్ మానిటరింగ్ చేస్తూ శ్రీవారి దర్శనంతో పాటు వసతి, అన్నప్రసాదాలను అందజేస్తున్నారు. సామాన్య భక్తుల సౌకర్యార్థం వీఐపీ సిఫార్సు లేఖలపై ఇచ్చే దర్శనాలను రద్దు చేశారు. గత శుక్రవారం నుంచి నిన్నటి(శనివారం) వరకు సుమారు 6 లక్షల మంది స్వామి వారిని దర్శించుకున్నారు. వేసవి రద్దీని ముందస్తుగా అంచనా వేసిన టీటీడీ అధికారులు తిరుపతి జిల్లా యంత్రాంగాన్ని అనుసంధానం చేశారు. తోపులాటలు, ట్రాఫిక్, క్రైమ్ వంటి సమస్యలకు తావులేకుండా పోలీసు సిబ్బందిని నియమించారు. వారాంతపు సెలవుల నేపథ్యంలో భక్తుల రద్దీ పెరగనున్నందున టీటీడీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. భక్తుల భద్రతతే ప్రధాన లక్ష్యంగా టీటీడీ విజిలెన్స్, పోలీస్ శాఖలతో పాటు మిగిలిన విభాగాలు పనిచేస్తున్నాయి.

## మహానాడును విజయవంతం చేద్దాం




**అనకాపల్లి జిల్లా, మే 24 :** ఈసారి తెలు గుదేశం పార్టీ నిర్వహించే మహానాడును మరింత విజయవంతం చేద్దామని ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత పిలుపుని చ్చారు. క్లస్టర్ స్థాయిలో జరగనున్న మహానా డును విజయవంతం చేయాలని టీడీపీ శ్రేణులకు సూచించారు. (ఆదివారం) పాయకరావుపేట నియోజకవర్గంలో హోంమంత్రి అనిత పర్యటించారు. మే 27, 28 తేదీల్లో హైబ్రిడ్ పద్ధతిలో పాయకరావుపేట నియోజకవర్గంలో నిర్వహించే మహానాడు కల్యాణ మండపాలు, స్థలాలను పరిశీలించారు. అలాగే, పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్ రాయవరం, కోటవురట్ల మండలాల్లో మహానాడు ఏర్పాట్లును అనిత పరిశీలించారు.పాయకరావుపేట నియోజకవర్గ పరిధిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. యస్ రాయవరం మండలం పెదగుమ్ములూరులో రుద్రలక్ష్మి, సాయి ంకర్‌కు ఇంటికి వెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడారు. మహానాడు అనేది కేవలం పార్టీ కార్యక్రమం కాదని తెలిపారు. తెలుగుదేశం బలం, త్యాగం, క్రమశిక్షణ, సంస్థాగత స్ఫూర్తికి ప్రతిబింబమని అభివర్ణించారు. తెలుగుజాతి ప్రగతి, తెలుగు ప్రజల అభ్యున్నతి కోసం ఏర్పడిన పార్టీ తెలు గుదేశం పార్టీ అని వ్యాఖ్యానించారు. కోవిడ్ సమయంలో మహానాడును వర్చువల్‌గా ఏర్పా టు చేసుకున్నామని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

## జగన్ కుటుంబం జోలికొస్తే ఎవరినైనా దారుణంగా చంపేస్తారు




**కడప, మే 24 :** దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి కుటుంబంలో ఓటమి చరిత్ర ఆనాడే మొదలైందని పులివెందుల తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ బీటెక్ రవి వ్యాఖ్యానించారు. 1968లో వైఎస్ రాజశేఖరరెడ్డి తండ్రి రాజారెడ్డి భార్య పులివెందుల సర్పంచ్‌గా పోటీచేశారని ప్రస్తావించారు. వార్డు మెంబర్‌గా పోటీ చేసి కృష్ణమూర్తి చేతిలో జయమ్మ ఓడిపోయారని చెప్పుకొచ్చారు. (ఆదివారం) కడప వేదికగా బీటెక్ రవి మాట్లాడారు. రాజకీయంగా అడ్డువస్తారని పేర్ల పార్థసారథిపై హత్యాప్రయత్నం చేశారని ఆరోపించారు. 1962లోనే పులివెందుల పీఎస్‌లో రాజారెడ్డిపై రౌడీషీట్ ఉందని ప్రస్తావించారు.నమ్మి పెట్టుబడి పెట్టిన వెంకటనరసయ్యను హత్య చేసిన చరిత్ర జగన్ కుటుంబానిదని బీటెక్ రవి విమర్శించారు. వ్యాపారం కోసం సహకరించిన వ్యక్తినే చంపేస్తారా..? అని ప్రశ్నించారు. మంగంపేట బెరైటీస్ సొంతం చేసుకుని.. వచ్చిన ఆదాయంతో రాజకీయాల్లోకి జగన్ కుటుంబం ప్రవేశించిందని తెలిపారు. త్రివేణి స్టీల్స్ పెట్టి ఎదుగుతున్న వ్యక్తిని కూడా హత్య చేయించారని ధ్వజమెత్తారు.

## కూటమి ప్రభుత్వంలో పేదల ఆరోగ్య సంరక్షణకు పెద్ద పీట వేస్తున్నాం

**విజయవాడ, మే 24 :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల ఆరోగ్య సంరక్షణకు పెద్ద పీట వేస్తున్నామని ఏపీ మంత్రి అనగాని సత్యప్రసాద్ వ్యాఖ్యానించారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను, ఎల్వోసీలను ఎప్పటికప్పుడు అందిస్తూ, పేద, మధ్య తరగతి ప్రజలకు కష్ట కాలంలో అండగా నిలబడుతున్నామని పేర్కొన్నారు. సీఎం సహాయనిధి పేదల పాలిట సంజీవనిగా మారిందని తెలిపారు. జగన్ హయాంలో సకాలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు చెల్లించక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ధ్వజమెత్తారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కావాలని సీఎం చంద్రబాబు మొదటి నుంచి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. పేదలకు ఆర్థికంగా చేయూతను ఇచ్చేలా సీఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా సీఎం సాయం




చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న ప్రతి పేదవాడికి సీఎం రిలీఫ్ ఫండ్ రూపంలో రూ.8 కోట్లు ఇప్పటి వరకు అందజేశారని తెలిపారు.ఆదివారం) విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 63 మంది లబ్దిదారులకు మంజూరైన రూ.87 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులన ు, ఎల్వోసీలను ఎమ్మెల్యేతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ఈ ప్రాంత ప్రజలకు ఎనలేని సేవ చేస్తున్నారని ప్రశంసించారు. రాత్రింబగళ్లు కష్టపడుతూ, ఎక్కడ ఎవరికి ఇబ్బంది పడినా సొంత సాయం అందిస్తున్నారని కొనియాడారు. 20 సంవత్సరాల నుంచి ఇక్కడ పేదవాళ్లకు తోపుడు బండ్లు, టిఫిన్ సెంటర్ల ఏర్పాటుకు ముందుకు వస్తున్నారని మంత్రి అనగాని చెప్పుకొచ్చారు. తాము ప్రతిపక్షంలో ఉండి పోరాటం చేసినప్పుడు కూడా తమ అందరికీ అన్నగా ఉండి, తమకొక దిక్సూచిగా గద్దె రామ్మోహన్ ఉన్నారని మంత్రి అనగాని ప్రస్తావించారు. ముఖ్యమంత్రితో జరిగిన సమావేశంలో అన్ అబ్జెక్షనబుల్ ల్యాండ్స్ అయితే ఇమ్మీడియట్‌గా జీవో నంబర్- 30 ప్రకారంగా ఇచ్చేయమని ఆదేశించారని అన్నారు. విజయవాడలో 22,000 మందికి రాబోయే రోజుల్లో పట్టాలు రానున్నాయని తెలిపారు. గద్దె రామ్మోహన్‌తో పాటు, ఇతర ఎమ్మెల్యేలు విజ్ఞప్తి మేరకు సీఎం చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. ఇవన్నీ రాబోయే ఒకటి, రెండు నెలల్లో రూపకల్పన కాబోతున్నాయని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.


## అగ్నిగుండంలా రాష్ట్రం - వడదెబ్బతో 16 మంది మృతి

**అమరావతి:**మే నెల చివరికి వస్తున్నా ఎండ తీవ్రత ఇంకా తగ్గుముఖం పట్టడంలేదు. వేడి సెగకు రాష్ట్రం అగ్ని గుండంలా మారింది. 2015, 2023వ సంవత్సరాల మాదిరి ఈ ఏడాది సైతం ఎల్ నినో ప్రభావం ఉండటం మూలంగా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వేడిగాలులు ఎక్కువగా రావడంతో ఉక్కపోత అధికమ వుతోంది. ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్యన అత్యవసరమైతేనే ప్రజలు బయటికి వెళ్లేందుకు ఆసక్తి చూపించడం లేదు. అయినా ఎండ వేడికి తట్టుకోలేని ప్రజలు వడదెబ్బకు గురవుతున్నా రు. అలానే ప్రాణాలు కోల్పోతున్నారు.వివిధ ప్రాంతాల్లో వడదెబ్బతో 16 మంది మృతి : రాష్ట్రవ్యాప్తంగా వేడిగాలుల తీవ్రత కారణంగా శనివారం ఒక్కరోజే వివిధ ప్రాంతాల్లో వడదెబ్బతో 16 మంది చనిపోయారు. ఇందులో పన్నెండు మరణాలు ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు జిల్లాల పరిధిలోనే సంభవించాయి. పల్నాడు జిల్లా



మాచవరం మండలం వేమవరం గ్రామానికి చెందిన జల్లా కొండలు (54), కేతనకొండకు చెందిన పఠాన్ నాగుల్మీర (32), కొటికలపూడికి చెందిన మేకా నిర్మల (50), కంచికచెర్లకు చెందిన ఎండీ అబిదున్నీసా (26), మేడికొండూరు జిల్లా మంద్రూరుపురం నుంచి కడియాల బాలయ్య (94) వడదెబ్బ. విజయవాడలోని పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ వద్ద వడదెబ్బకు గురై ముగ్గురు ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు.సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి (60) మృతి చెందగా, పెనమలూరు మండలం (కృష్ణా జిల్లా) చోడవరంలో భిక్షపతి (45) మృతి చెందాడు. విజయవాడలోని ఓల్డ్ టౌన్ ప్రాంతంలో రాజకుమారి థియేటర్ సమీపంలో, వరంగల్‌కు చెందిన వి.నరసయ్య (50) వడదెబ్బతో మృతి చెందాడు. వట్టిచెరుకూరు మండలం (గుంవరంగల్‌కు చెందిన వి.నరసయ్య (50) టూరు జిల్లా) ముట్లూరులో పడవల బసవయ్య (86) తీవ్ర వేడిమికి అస్వస్థతకు గురై తుదిశ్వాస విడిచారు. చివరగా, పిడుగురాళ్ల పట్టణంలో (పల్నాడు జిల్లా) దొండేటి వెంకట్రావమ్మ (80), రావికమతం మండలం (అనకాపల్లి జిల్లా) కెబిపి అగ్రహారంలో వికలాంగుడైన గాడిగొయ్యిల సత్యనారాయణ (28) కూడా వడదెబ్బతో మరణించారు. ఏలూరు జిల్లా పెదవేగి మండలం పెదవేగికి చెందిన మారగాని శ్రీనివాసరావు (60), అదే మండలం కొప్పాకకు చెందిన చల్లారి రత్నాలరావు (55) మృతి చెందారు.

## ఘనంగా మాజీ గవర్నర్ జీవిత చరిత్ర పుస్తకావిష్కరణ సభ



**విశాఖపట్నం:** మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ జీవిత ప్రస్థానాన్ని ఆవిష్కరించే 'ప్రజల కథే నా ఆత్మకథ' పుస్తకావిష్కరణ సభ ఘనంగా జరిగింది. (ఆదివారం) విశాఖ మద్దిలపాలెంలోని కాకతీయ కన్వెన్షన్ సెంటర్‌లో ఈ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. దత్తాత్రేయ రాజకీయ జీవితం, ప్రజా సేవా, సామాన్య ప్రజలతో ఆయనకి ఉన్న అనుబంధాన్ని ప్రతిబింబించేలా ఈ ఆత్మీయ అవలోకనం పుస్తకాన్ని రూపొందించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు హాజరయ్యారు. అలాగే ఎమ్మెల్సీ సోము వీర్రాజు, జీవీఎల్ నర్సింహారావు సహా పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'ప్రజల కథే నా ఆత్మకథ' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ప్రజల మధ్య నుంచి ఎదిగి గవర్నర్ పదవికి వరకు చేరుకున్న దత్తాత్రేయ జీవిత ప్రయాణం యువతకు ఆదర్శప్రాయమని కంభంపాటి హరిబాబు అన్నారు. తన రాజకీయ ప్రయాణంలో ఎదురైన అనుభవాలు, ప్రజల ఆశీర్వాదాలే తన జీవితానికి బలమని బండారు దత్తాత్రేయ అన్నారు. పుస్తకానికి 'ప్రజల కథే నా ఆత్మకథ' అనే పేరు పెట్టడం వెనుక కూడా అదే ఉద్దేశ్యం ఉందన్నారు.

# పెట్రోల్, డీజిల్ ధరలు మరింత పెరుగుతాయ్ అది అనివార్యం

**న్యూ ఢిల్లీ :**దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని, అది అనివార్యమని భారత్ పెట్రోలియం కార్పోరేషన్ లిమిటెడ్ మాజీ డైరె క్టర్ రాజ్‌కుమార్ దూబే హెచ్చరించారు. ప్రప ంచవ్యాప్తంగా కొనసాగు తున్న ఇంధన సంక్షో భం, పశ్చిమాసియా ఉద్రిక్తతలు, ముడిచమురు ధరల పెరుగుదల నేపథ్యంలో భవిష్యత్తులో మరిం త భారం తప్పకపోవచ్చని పేర్కొన్నారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు. మొదట్లో అంత ర్జాతీయ మార్కెట్లలో 20 నుంచి 50 శాతం వరకు పెరిగిన ఇంధన ధరలను తాత్కాలిక సమస్యగా భావించామని చెప్పారు. అయితే ప్రస్తుతం పరిస్థితులు చూస్తుంటే ఈ సంక్షోభం ఇంకా కొనసాగుతుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. అయితే, ఇంధన ధరల పెరుగుదలను ఎదుర్కొనేందుకు మూడు మార్గాలను దూబే సూచించారు. 'మొదటిది పెట్రోల్ బంకుల్లో ధరలు పెంచడం, రెండోది చమురు కంపెనీలే నష్టాలను భరించడం, మూడోది లోటు బడ్జెట్ ద్వారా ప్రభుత్వ నిధులు సమకూర్చడం' అని చెప్పారు.వరుసగా పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలుఇక, చమురు ధరల విషయానికొస్తే, ఇటీవలే దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు



వరుసగా పెరుగుతున్నాయి. శనివారం పెట్రోల్‌పై 87 పైసలు, డీజిల్‌పై 91 పైసలు పెంచారు. అదే సమయంలో సీఎన్‌జీ(కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్) ధరలు కూడా కిలోకు రూ.1 మేర పెంచారు. ఢిల్లీలో పెట్రోల్ ధరను 87 పైసలు పెంచి, గతంలో ఉన్న రూ.91.58 నుంచి లీటర్‌కు రూ.92.49కి చేర్చారు. అంతర్జాతీయ మార్కెట్లలో ముడిచమురు ధరలు పెరగడం, రూపాయి బలహీనపడటం, రిఫైనింగ్ ఖర్చులు అధికమవడం వల్ల దిగుమతి వ్యయం భారీగా పెరిగిందని నిపుణులు చెబుతున్నారు.ధరల పెంపుపై సామాన్యులపై భారంప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్? కంపెనీలు మే 15 వరకు ఇంధన ధరలపై దీర్ఘకాల విరామం కొనసాగినప్పటికీ, ఆ తర్వాత నుంచి వరుస పెంపులు జరుగుతున్నాయి. మే 15న పెట్రోల్, డీజిల్ ధరలు ఒక్కసారిగా లీటర్‌కు రూ.3 చొప్పున పెంచిన చమురు సంస్థలు, మే 19న మరో 90 పైసలు పెంచాయి. తాజా పెంపుతో సామాన్యులపై మరింత భారం పడుతోంది. రవాణా ఖర్చులు పెరగడం ద్వారా ద్రవ్యోల్బణ ఒత్తిడి కూడా పెరిగే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు.ఇక, పశ్చిమాసియా దేశాల్లో కొనసాగుతున్న ధ్వంసమయ్యాయని, వాటి పునర్నిర్మాణానికి చాలా సమయం పట్టవచ్చని దూబే అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా హర్మూజ్ జలసంధి వద్ద రోజుకు 20 లక్షల బ్యారెల్లకు పైగా చమురు సరఫరా అంతరాయం ఏర్పడి దని తెలిపారు. అయితే, సరఫరా సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు భారత్ పలు దేశాల నుంచి చమురు దిగుమతులు పెంచుతోందని చెప్పారు. రష్యా, ఆఫ్రికా తదితర ప్రాంతాల నుంచి సరఫరా వనరులను విస్తరించడం ద్వారా మాత్రమే ఈ సమస్యను అధిగమించవచ్చునని ఆయన భావించారు. అంతేకాదు, వాస్తవానికి పశ్చిమాసియా ఉద్రిక్తతల తర్వాత దేశంలో ఇంధన వినియోగం పెరిగిందని చెప్పారు. ఇక ఈ సంక్షోభం భారత్‌ను గ్రీన్ ఎనర్జీ వైపు మరింత వేగంగా నడిపిస్తోందని దూబే అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం దేశంలో 200 గిగావాట్లకు పైగా సోలార్ విద్యుత్ సామర్థ్యం ఏర్పాటైందని, దిగుమతి బిల్లులు పెరుగుతున్న నేపథ్యంలో పునరుత్పాదక ఇంధనాలపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. అలాంటి ప్రత్యామ్నాయాలే దేశానికి సహజవాయువు వాటాను ప్రస్తుతం ఉన్న 7-8 శాతం నుంచి 15 శాతానికి పెంచాలని, అలాగే కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్రోత్సాహం వంటి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్ష్యాలను దూబే ప్రస్తావించారు. కంప్రెస్డ్ బయో గ్యాస్, ఎథనాల్ మిశ్రమ ఇంధనాలపై ప్రభుత్వం దూకుడుగా ముందుకెళ్తోందన్నారు. 20 శాతం ఎథనాల్ మిశ్రమ విధానం చాలా దూరదృష్టితో తీసుకున్న నిర్ణయమని దూబే ప్రశంసించారు. భవిష్యత్తులో హరిత ఇంధనం, సోలార్ ఎనర్జీ, హైడ్రోజన్? వంటి ప్రత్యామ్నాయాలే దేశానికి స్థిరమైన పరిష్కారమని ఆయన అభిప్రాయపడ్డారు.

# డీఎంకే కష్టకాలంలో ఆదుకున్నాం



**శివకాశీ:** తమిళనాడులో డీఎంకే వల్లే కాంగ్రెస్ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలు గెలిచారని, విజయ్ సారథ్యంలోని టీవీకేతో చేతులు కలిపి తమకు వెన్నుపోటు పొడిచిందని ఉదయనిధి స్టాలిన్ చేసిన విమర్శలను కాంగ్రెస్ పార్టీ తిప్పి కొట్టింది. డీఎంకే కష్టకాలంలో ఉన్నప్పుడల్లా తమ పార్టీ వెన్నంటే ఉందని కాంగ్రెస్ ఎంపీ మాణిక్యం ఠాగూర్ ) ఆదివారంనాడిక్కడ మీడి యాతో మాట్లాడుతూ అన్నారు.'డీఎంకే కష్ట కాలంలో ఉన్నప్పుడల్లా కాంగ్రెస్ అండగా నిలిచి ంది. వాళ్లు మైనారిటీలో ఉన్నప్పుడు మేము బయటే వేచిచూసాం. ఉదయనిధి వ్యాఖ్యలు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు' అని మాణిక్యం ఠాగూర్ అన్నారు. సెక్యులర్ అల యెన్స్‌కు కాంగ్రెస్ కట్టుబడి ఉందని, డీఎంకే, అన్నాడీఎంకే మధ్య రాజకీయ పొత్తు కోసం బీజేపీ మధ్యవర్తిత్వానికి ప్రయత్నించడం కాం గ్రెస్ సిద్ధాంతాలకు వ్యతిరేకమని అన్నారు. బీజే పీతో ఎలాంటి అవగాహనను కాంగ్రెస్ సహించే ప్రసక్తే లేదన్నారు.బీజేపీ వరుస విజయా పై..బీజేపీ వరుస విజయాలకు కాంగ్రెస్సే కారణమంటూ ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ సీనియర్ నేత తిరునావుక్కరసు తప్పుపట్టారు. ఇప్పటి వరకూ కాంగ్రెస్ కూటమిలో డీఎంకే కూడా ఉన్నప్పుడు బీజేపీ విజయాలకు డీఎంకే కూడా కారణమ వుతుందని అన్నారు. 'డీఎంకే మిత్రులు ఒక విషయం గ్రహించాలి. ఇప్పుడు ఎవరికి వారు తమ మార్గంలో వేర్వేరు పొత్తుల్లో కొనసాగుత న్నాం. పరుషపదజాలంతో విమర్శించుకునే బదులు మనమంతా కలిసి ప్రజల సంక్షేమం కోసం పనిచేద్దాం' అని ఆయన సూచించారు.

# అభిజీత్ దీప్కే, కిరణ్ రిజిజు మధ్య సోషల్ మీడియా వార్..

**ఢిల్లీ:** కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవ స్థాపకుడు అభిజీత్ దీప్కే, కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు మధ్య సోషల్ మీడియా వార్ నడు స్తోంది. కాక్రోచ్ జనతా పార్టీ ఇన్‌స్టాగ్రామ్ పేజ్ ప్రారంభించిన ఐదు రోజుల్లోనే రెండు కోట్లకు పైగా ఫాలోవర్లు చేరారు. అయితే, సీజేపీ ఫాలో వర్లను ఉద్దేశించి కిరణ్ రిజిజు ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. వారిని పాకిస్థాన్, జార్జ్ సోరో స్‌కు చెందిన వర్గాలుగా పేర్కొన్నారు. దీనిపై అభిజీత్ దీప్కే ఆగ్రహం వ్యక్తం చేశారు.సీజేపీ ఫాలోవర్లను పాకిస్థాన్ వారిగా చెప్పడాన్ని అభిజీత్ తీవ్రంగా ఖండించారు. తన ఖాతా హ్యాక్ కావడానికి ముందు ఫాలోవర్ల భౌగోళిక వివరాలకు సంబంధించిన సమాచా రాన్ని సోషల్ మీడియాలో వెల్లడించారు. అందుకు సంబంధించిన స్క్రీన్ రికార్డింగ్‌ను తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు. ఆ వివరాల ప్రకారం, 94 శాతానికి పైగా ఫాలోవర్లు




భారతదేశానికి చెందినవారేనని అభిజీత్ తెలిపారు. 'భారత యువతను పాకిస్థానీయులుగా కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఎందుకు ముద్ర వేస్తున్నారు?' అంటూ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. దీనికి కేంద్ర మంత్రి రిజిజు మరో పోస్టు చేశారు.

# రాజస్థాన్‌లో భారీగా బయటపడ్డ నేచురల్ గ్యాస్ నిల్వలు

ఇరాన్- అమెరికా మధ్య యుద్ధం కారణంగా ప్రపంచ వాణిజ్యానికి గుండెకాయ లాంటి హర్మూజ్ జలసంధిని ఇరాన్ మూసివేసిన నేప థ్యంలో చమురు, గ్యాస్ సరఫరా నిలిచిపోయి ప్రపంచ దేశాలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొం టున్నాయి. ఇప్పటికే భారత్‌లో వారం రోజుల వ్యవధిలో పెట్రోల్, డీజిల్ ధరలు మూడు సార్లు పెరిగాయి. అలాగే గ్యాస్ బుకింగ్, డెలివరీ విధానంలోనూ పలు మార్పులు సంభవించా యి. అయితే ఈ సంక్షోభ సమయంలో భారత్ కు ఒక గుడ్‌న్యూస్. రాజస్థాన్‌లోని జైసల్మేర్ బేసిన్‌లోని దండేవాలా క్షేత్రం (ఫీల్డ్)లో సహజ వాయువు నిల్వలు భారీగా బయటపడ్డాయి. ప్రభుత్వ రంగ ఇంధన సంస్థ అయిన ఆయిల్ ఇండియా లిమిటెడ్ ఈ ప్రాంతంలో గ్యాస్ నిల్వలు ఉన్న ఒక కొత్త పే జోన్‌ను విజయవం తంగా కనుగొంది. దీంతో దండేవాలా క్షేత్రం ద్వారా దేశం ఇంధన రంగంలో ఒక కీలకమైన పురోగతిని సాధించింది.ఆయిల్ ఇండియా లిమిటెడ్ ప్రకారం దండేవాలా క్షేత్రంలో తక్కువ లోతులో ఉండే సాను ఫార్మేషన్ అనే పొరలో తొలిసారిగా సహజవాయువు నిల్వలు ఉన్నట్లు



ఆయిల్ ఇండియా లిమిటెడ్ సైంటిస్టులు గుర్తించారు. ప్రస్తుతం ఈ గ్యాస్ క్షేత్రం రోజుకు సగటున 25,000 స్టాండర్డ్ క్యూబిక్ మీటర్ల సహజ వాయువును ఉత్పత్తి చేస్తోంది. ఈ ప్రాథమిక ఉత్పత్తి ఫలితాలు ప్రోత్సాహకరంగా ఉన్నాయి. విస్తృతమైన పరీక్షలు, అభివృద్ధి కార్యకలాపాల తర్వాత సహజ వాయువు ఉత్పత్తి సామర్థ్యం మరింత పెరగొచ్చు.ఈ విజయం దేశ ఇంధన స్వయం సమృద్ధి దిశగా పడిన ఒక పెద్ద ముందడుగుగా ఇంధన రంగ నిపుణులు అభివర్ణించారు. చమురు, గ్యాస్ దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడానికి భారత్ చాలా కాలంగా ప్రయత్నిస్తోందని వెల్లడించారు. ఈ నేపథ్యంలో కొత్త దేశీయ సహజ వాయువు నిల్వలను కనుగొనడం, ఉత్పత్తిని ప్రారంభించ డం ఇంధన భద్రతకు ఒక సానుకూల సంకేతంగా పనిచేస్తుంద ని కొనియాడారు. ఈ చొరవ దేశీయంగా సహజ వాయువు లభ్యతను పెంచడానికి, దిగుమతు లపై చేసే వ్యయాన్ని తగ్గించడానికి సహాయపడుతుందని అభిప్రాయ పడ్డారు. ఈ ఆవిష్కరణ రాజస్థాన్‌లో పెట్టుబడి, ఉపాధి అవకాశాలను పెంచుతుందని భావిస్తు న్నారు.'దేశ ఇంధన రంగానికి దక్కిన విజయం 'దండేవాలా క్షేత్రంలో నేచురల్ గ్యాస్ నిల్వలను ఆయిల్ ఇండియా లిమిటెడ్ కనుగొనడంపై కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ సంతోషం వ్యక్తం చేశారు. ఇది దేశ ఇంధన రంగానికి దక్కిన ఒక ముఖ్యమైన విజయంగా అభివర్ణించారు. ఈ క్రమంలో ఆయిల్ ఇండియా లిమిటెడ్ బృందాన్ని అభినందించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం ఇంధన భద్రత, స్వయం సమృద్ధి దిశగా నిరంతరం పురోగమి స్తోందని కొనియాడారు. దేశీయ ఇంధన స్వయం సమృద్ధి లక్ష్యాన్ని సాధించడంలో ఆవిష్కరణలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు."దేశీయ ఇంధన ఉత్పత్తిని బలోపేతం చేయాలన్న భారత్ ప్రయత్నం రాజస్థాన్‌లో ఒక కొత్త అధ్యాయాన్ని లిఖిస్తోంది. ఆయిల్ ఇండియా లిమిటెడ్ దండేవాలా క్షేత్రంలో కొత్త గ్యాస్ నిల్వలున్న పే జోన్‌ను విజయవంతంగా కనుగొంది. ప్రధాని నరేంద్ర మోదీ మార్గదర్శకత్వం, నాయకత్వంలో తక్కువ లోతులో ఉన్న సాను ఫార్మేషన్ నుంచి రోజుకు దాదాపు 25,000 స్టాండర్డ్ క్యూబిక్ మీటర్ల సహజ వాయువు తొలిసారిగా విడుదల కావడం ఇంధన స్వయం సమృద్ధి దిశగా భారత్ సాగిస్తున్న ప్రయాణానికి మరింత ఊపునిస్తు ంది. ఆయిల్ ఇండియా లిమిటెడ్ బృందం పట్టుదల, సాంకేతిక నైపుణ్యం, అచంచలమైన నిబద్ధతకు అభినందనలు" అని హర్దీప్ సింగ్ పూరీ ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

# లక్షల మంది విద్యార్థుల భవిష్యత్ ప్రమాదంలో పడినా ప్రధాని మోదీ మౌనంగా ఉన్నారు

**న్యూ ఢిల్లీ :** నీట్-యూజీ 2026 పేపర్ లీక్ వివాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మౌనం వహించడాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా విమర్శించారు. వరుసగా జరుగుతున్న నీట్ పేపర్ లీక్‌లకు ప్రభుత్వ ఉదాసీనతే కారణమని పేర్కొన్నారు. అందుకే దీనికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే పదవి నుంచి తప్పుకోవాలని మరోసారి డిమాండ్ చేశారు. తెలంగాణలోని హైదరాబాద్ లో నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్‌యూఐ) ఆధ్వర్యంలో జరిగిన నిరసన వీడియోను జతచేస్తూ రాహుల్ ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. అందులో రాహుల్ ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించారు." లక్షలాది మంది యువకులు రోడ్లపైకి వచ్చిన ప్పుడు, 22 లక్షల మంది పిల్లల భవిష్యత్ ప్రమాదంలో పడినప్పుడు కూడా ప్రధాని మోదీ మౌనంగా ఉంటున్నారు. అంటే ఈ ప్రభుత్వం



సమాధానం చెప్పడంపై కాకుండా, తప్పిం చుకోవడంపైనే దృష్టి పెట్టింది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసి, నీట్ వంటి పేపర్ లీక్‌లను అరికట్టడానికి ఒక పటిష్టమైన వ్యవస్థ ఏర్పాటు చేసే వరకు మేము విశ్రమించం."- రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేతపేపర్ లీక్ మాఫియా వర్ధిల్లుతోంది!నీట్ పేపర్ లీక్‌కు నిరసనగా ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు వినోద్ జాఖర్ ఆధ్వర్యంలో ఆ సంస్థ సభ్యులు హైదరాబాద్‌లో పాదయాత్ర నిర్వహిం చారు. యువజన వ్యతిరేక విధానాలను అవలంబిస్తే ఊరుకునేది లేదని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇక కాంగ్రెస్ పార్టీ కూడా ఈ సమస్యపై స్పందిస్తూ, రాహుల్ గాంధీ షేర్ చేసిన వీడియోనే రీషేర్ చేసింది. నీట్ పేపర్ లీక్ అనేది లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్?ను చీకట్లోకి నెట్టేసిందని పేర్కొంది."మోదీ ప్రభుత్వంలో పేపర్ లీక్ మాఫియా వర్ధిల్లుతోంది. కానీ బాధ్యత వహించాల్సినవారు మాత్రం కూర్చొని వేడుక చూస్తున్నారు. విద్యార్థుల భవిష్య త్తుతో జరుగుతున్న ఈ చలగాటాన్ని మేము ఎంత మాత్రం సహించం. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి. దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి."- కాంగ్రెస్ పార్టీ ఎక్స్‌పోస్ట్‌విద్యార్థుల కలలపై దాడి!నీట్ పేపర్ లీక్ సమస్యపై ఎన్ఎస్‌యూఐ తనదైన రీతిలో స్పందించింది. నీట్-యూజీ 2026 పేపర్ లీక్ అనేది '22 లక్షల మంది విద్యార్థుల కలలపై జరిగిన దాడి' అని అభివర్ణించింది. విద్యార్థుల భవిష్యత్‌తో చలగాటమాడడాన్ని ఇకపై సహించేది లేదని, ధర్మేంద్ర ప్రధాన్‌వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. నీట్ పేపర్ లీక్‌కు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది.మే 3న నిర్వహించిన నీట-యూజీ 2026 పరీక్ష పేపర్ లీక్ అయ్యిందని మొదట్లో వార్తలు వచ్చాయి. దీనితో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ఆ ఆరోపణలను పరిశీలించి, పేపర్? లీక్ అయినట్లు ధ్రువీకరించి మే 12న పరీక్షను రద్దు చేసింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రధాన్ కూడా గెస్ పేపర్లు బయటకు వెళ్లాయని అంగీకరించారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించింది.

# యురేనియం అప్పగించేందుకు ఇరాన్ అంగీకారం

**: అమెరికా--ఇరాన్** మధ్య చర్చలు ఒక కొలిక్కి వచ్చినట్లే కనిపిస్తోంది. తాజాగా అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో చేసిన ప్రకటనే దీనికి నిదర్శనం. మరికొన్ని గంటల్లోనే ప్రపంచం శుభవార్త వినబోతుంది అంటూ రుబి యో తాజాగా ప్రకటించారు. భారత పర్యట నలో ఉన్న రుబియో ఢిల్లీలో భారత విదేశాంగ మంత్రి జై శంకర్‌తో కలిసి ఆదివారం మీడియా సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇరాన్‌తో యుద్ధం, శాంతి చర్చల విషయంలో ప్రపంచం మరికొన్ని గంటల్లో శుభవార్త వినే అవకాశం ఉందన్నారు. హార్ముజ్ జలసంధి, ఇరాన్ అణు కార్యక్రమం విషయంలో చర్చల్లో పురోగతి కనిపించిందని రుబియో అన్నారు. రెండు దేశాల మధ్య చర్చల్లో కీలకంగా నిలిచిన అంశాలివే. యురేని యం అప్పగించాల్సిందే అని అమెరికా డిమాం డ్ చేస్తోంది. ఈ రెండు అంశాల్లో ఏకాభిప్రా యం కుదిరితే ఇరాన్--అమెరికా, ఇజ్రాయెల్ మధ్య యుద్ధం ముగిసే అవకాశాలున్నాయి. మరోవైపు.. శుద్ధి చేసిన యురేనియంను



అప్పగించేందుకు ఇరాన్ అంగీకరించినట్లు సమాచారం. ఒకవేళ తమ డిమాండ్లకు ఇరాన్ అంగీకరించకపోతే శాంతి చర్చలు విఫలమయ్యే అవకాశం ఉంది. దీంతో మళ్లీ సైనిక చర్యకు దిగేందుకు సిద్ధమని అమెరికా ప్రకటించింది. ఇందుకోసం ముందస్తు ప్రయత్నాలు కూడా చేస్తోంది. ఏదేమైనా ఇరు దేశాల మధ్య శాంతి చర్చలు కీలక దశకు చేరుకున్నాయి. అన్నింటిమీదా ఒప్పందం కుదిరే అవకాశం ఉంది. మరోవైపు ఇండియాతో చర్చలపై మార్కో రుబియో కీలక ప్రకటన చేశారు. ఇండియా తమకు అత్యంత ముఖ్యమైన వ్యూహాత్మక భాగస్వామి అన్నారు.

# పాకిస్తాన్‌లోని క్వెట్టాలో భారీ పేలుడు 24 మంది మృతి 50 మందికి గాయాలు?



**పాకిస్తాన్:** భారీ పేలుడు సంభవించింది. ఈ పేలుడు ఘటనలో 24 మంది మరణించగా, 50 మందికిపైగా గాయపడ్డట్లు తెలుస్తోంది. ఈ ఘటన ఆదివారం, బలూచిస్తాన్ ప్రావిన్స్‌లోని క్వెట్టాలోని చమాన్ పాతక్ రైల్వే స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. స్థానిక మీడియా వెల్లడించిన వివరాల ప్రకారం.. ఆర్మీ జవాన్లు, వారి కుటుంబ సభ్యులు ప్రయాణిస్తున్న రైలు అక్కడి సిగ్నల్ దాటుతుండగా, పేలుడు పదార్థాలతో ఉన్న ఒక కార్ ట్రాక్‌పైకి దూసుకొచ్చి, రైలును ఢీకొని పేలిపోయింది.ఈ ఘటనలో 24 మంది మరణించగా, 50 మంది వరకు గాయపడ్డారు. మృతుల్లో ఎక్కువగా పాక్ ఆర్మీ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులే ఉన్నారు. ఇది ఆత్మాహుతి దాడిగా అధికారులు భావిస్తున్నారు. ఈ పేలుడు ధాటికి రైల్వే స్టేషన్ సమీపంలో పార్క్ చేసిన పలు కార్లు దెబ్బతిన్నాయి. రైలు బోగి కూడా ధ్వంసమైంది. పేలుడు తీవ్రతతో వాహనాలకు చెందిన గ్లాస్‌లు, వాహన భాగాలు ఎగిరిపోయి సమీపంలోని బిల్డింగ్‌లపై పడ్డాయి. పేలుడు జరగగానే స్థానికులు భయాందోళనతో పరుగులు తీశారు. ఘటన సమాచారం అందుకున్న అధికారులు సహాయక చర్యలు ప్రారంభించారు. గాయపడిన వారిని స్థానిక ఆస్పత్రులకు తరలించారు.

# అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్నాయి

**న్యూ ఢిల్లీ :**అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్నాయని భారత విదేశాంగ మంత్రి జైశంకర్ అన్నారు. త్వరలోనే అమెరికా బృందం భారత్‌కు రాబోతోందని వెల్లడించారు. ఒప్పం దంలోని కొన్ని అంశాలపై భారత్ అభ్యంతరం చెబుతోందని, 140 కోట్ల భారతీయుల ప్రయో జనాలే మాకు ముఖ్యమని చెప్పారు. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియోతో కలిసి నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో ఈ మేరకు వ్యాఖ్యానించారు."రక్షణ, భద్రతా సహకారం విషయానికి వస్తే, 10 ఏళ్ల ప్రధాన రక్షణ భాగస్వామ్య ఫ్రేమ్‌వర్క్ ఒప్పందం ఇటీవల పునరుద్ధరించాం. సమగ్రమైన జలా ంతర్గత డొమైన్ అవగాహన రోడ్‌మ్యాప్‌పై కూడా సంతకాలు జరిగాయి. రక్షణ రంగంలో ముందుకు సాగే క్రమంలో 'మేక్ ఇన్ ఇండియా' విధానాన్ని, ఇటీవలి సంఘర్షణల నుంచి నేర్చుకున్న పాఠాలను పరిగణనలోకి తీసుకో వాల్సిన ప్రాముఖ్యంపై చర్చించాము. ఆర్థిక రంగంలో పరస్పర, ఉభయ ప్రయోజనకరమైన



వాణిజ్యానికి సంబంధించిన మధ్యంతర ఒప్పందం తుది ముసాయిదాను త్వరగా ఖరారు చేయడంపైనా మాట్లాడాము. 2025 ఫిబ్రవరిలో ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా సమగ్ర ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం దిశగా ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అవుతుంది. ఇటీవల మా బృందం వాషింగ్టన్‌లో పర్యటిం చగా, త్వరలోనే అమెరికన్ బృందం భారత్‌ను సందర్శిస్తుందని మేము ఆశిస్తున్నాము. ఈ రోజు మేము ఇంధన సమస్యలపై కొంత సమ యం చర్చించాము. 140 కోట్ల మంది ప్రజల అవసరాలను తీర్చడం మా ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత. వారికి ఇంధనం అందుబాటులో సరసమైన ధరలకు లభించేలా చూడటమే మా ప్రధాన కర్తవ్యం. అందువల్ల, ఇటీవలి నెలల్లో మన ఇంధన వాణిజ్యం విస్తరించడాన్ని స్వాగ తిస్తున్నాము."జైశంకర్, భారత విదేశాంగ మంత్రిగల్ఫ్ సంక్షోభం, రష్యా- ఉక్రెయిన్ యుద్ధంపై చర్చించాం: రూబియోభారత్‌లో పర్య టించడం గర్వకారణమని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో అన్నారు. భారత్, అమెరికా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలని కొనియాడారు. ఉగ్రవాదంపై పోరులో భారత్, అమెరికా కలిసి నడుస్తాయని, రెండూ ఉగ్రవాదబాధిత దేశాలేనని చెప్పారు. ఇరుదేశాలు వ్యూహాత్మక భాగస్వాములని అన్నారు. గల్ఫ్ సంక్షోభం, రష్యా- ఉక్రెయిన్ యుద్ధంపై చర్చించామని వివరించారు.

# అరసవల్లి గుడి తర్వాత ప్రాచీనమైన సూర్యుడి ఆలయం ఎక్కడుంది దాని విశిష్టత ఏంటి

"తింటే గారెలు తినాలి, వింటే భారతం వినాలి" అని పెద్దలు అంటారు. వ్యాస మహర్షి రచించిన మహాభారతం గొప్ప ఇతిహాసం. మహాభారత కథ మనందరికీ తెలిసిందే! పాండవులు వనవాసం సమయంలో సంచరించిన కొన్ని ప్రదేశాలు ఈ ఇతిహాసానికి ఆనవాళ్లుగా చారిత్రక ప్రదేశాలుగా, ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రాలుగా విరాజిల్లుతున్నాయి. అయితే కొన్ని ప్రదేశాలు గురించి అందరికీ తెలిసి ఉండక పోవచ్చు. అలాంటి ఒక చారిత్రాత్మక క్షేత్రం గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.

**పాండవుల మెట్ట – పెద్దాపురం**

తూర్పుగోదావరి జిల్లా, పెద్దాపురం పట్టణంలో అతి పురాతనమైన అమరగిరి కొండపైన ఉన్న శ్రీ సూర్యనారాయణుని దేవాలయం ప్రకృతి రమణీయతతో ప్రశాంతమైన వాతావరణంలో విలసిల్లుతున్నది. శ్రీకాకుళం జిల్లాలోని అరసవల్లిలో ప్రసిద్ధి చెందిన సూర్య దేవాలయం తరువాత ఇదే అతి ప్రాచీనమైన ఆలయంగా విరాజిల్లుతోంది. పాండవులు వనవాసం సమయంలో ఇక్కడ సంచరించారని ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది.

**స్థల పురాణం**

శకుని పన్నిన మాయోపాయంతో ధర్మరాజు జూదంలో రాజ్యాన్ని, సంపదలను కోల్పోయి అరణ్యవాసం చేయాల్సి వస్తుంది. 13 సంవత్సరాల పాటు కొనసాగిన ఈ అరణ్యవాసంలో పాండవులు ఎన్నో ప్రాంతాలు తిరిగారు. అరణ్యాలలో, కొండ లోయల్లో సంచరించారు. ఈ సందర్భంగా పాండవులు తూర్పు గోదావరి జిల్లా పెద్దాపురం పట్టణానికి సమీపంలో ఉన్న అమరగిరి కొండపై కొన్ని సంవత్సరాలు బస చేశారని చెబుతారు. ఈ కొండ ఒక దట్టమైన అడవి మధ్యలో ఉండేది. పాండవులు ఇక్కడ నివసించే సమయంలో గోదావరి నదిలో స్నానం చేయడానికి రాజమండ్రికి ప్రయాణించేందుకు ఒక సొరంగాన్ని కూడా నిర్మించారని ఇతిహాసం చెబుతుంది. తెలుగులో "మెట్ట" అంటే కొండ అని అర్థం. అందుకే పాండవులు నివసించిన ఈ కొండకు పాండవ మెట్ట అనే పేరు వచ్చింది.

**భీమసేనుని పాదముద్రలు**

ఈ అమరగిరి పైన పాండవులు నివశించారనడానికి ఆధారంగా ఇక్కడ ఒకరాతిపై భీమసేనుని పాదముద్రలు ఉండడం చూడవచ్చు. ఇవి సాధారణ మనిషి పాదాలకన్నా చాలా పెద్దవి.

**శ్రీ సూర్య నారాయణ మూర్తి దేవస్థానం – పాండవుల మెట్ట**

చారిత్రాత్మక ప్రదేశంగా ఖ్యాతి చెందిన



పాండవుల మెట్టపై 1952 వ సంవత్సరంలో రాజయోగిగా, పంచ ప్రణవానందగా కీర్తి గడించిన శ్రీ సాలూరి సుబ్బారావు గారు సూర్యదేవుని ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. తాను స్వయంగా ఆలయ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని చదును చేసి గొప్ప ఆలయాన్ని నిర్మించారు.

**ఆలయ విశేషాలు**

అరసవిల్లి సూర్యనారాయణ స్వామి ఆలయం తరువాత ఇదే అతి పెద్ద సూర్య దేవాలయంగా ప్రసిద్ధి చెందింది. గర్భాలయంలో శ్రీ సూర్యనారాయణ స్వామివారు తూర్పుకు అభిముఖంగా కొలువై దర్శనమిస్తారు. అలాగే ఆలయ ప్రాంగణంలో ఛాయా, పద్మిని, ప్రభ, ప్రజ్ఞాదేవిల మందిరాలను కూడా దర్శించుకోవచ్చు. ఈ ఆలయంలో స్మార్త సంప్రదాయంలో ఒక ఆరాధనా విధానమైన పంచాయతన విధానంలో పూజాదికాలు జరుగుతాయి. ఆలయ ప్రాంగణంలో వెలసిన గణేశుడు, శ్రీకృష్ణుడు, శివుడు, శ్రీ వేంకటేశ్వరస్వామి వార్లతో పటు కొండ దేవతను కూడా దర్శించుకోవచ్చు. అలాగే నవగ్రహాలు కూడా ఇక్కడ ప్రతిష్ఠించి ఉన్నాయి. ప్రధాన దైవమైన సూర్యనారాయణ స్వామి ఆలయానికి వాయవ్య దిశలో శ్రీ వల్లి సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం కూడా వెలసి ఉంది.ప్రకృతి సౌందర్యం నడుమ వెలసిన ఆలయపాండవుల మెట్ట నుంచి సముద్రం కేవలం 22 కిలోమీటర్ల దూరంలోనే ఉన్నందున సూర్యనా రాయణ స్వామి ఆలయాన్ని దర్శించడానికి వచ్చే భక్తులకు అన్ని వేళల్లో అద్భుతమైన సముద్రపు గాలి ఆహ్వానం పలుకుతు ంది. ఆలయం పరిసర ప్రాంతాలన్నీ పచ్చని పరచినట్లుగా ఆహ్లాదం కలిగిస్తుంది.

**పూజోత్సవాలు**

సూర్యనారాయణ స్వామి ఆలయంలో ప్రతి రోజు ఉదయం 6:30 గంటల నుంచి పూజాదికాలు ప్రారంభం అవుతాయి. ప్రతి ఆదివారం స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు జరుగుతాయి. మాఘ శుద్ధ సప్తమి నాడు వచ్చే రథసప్తమి ఇక్కడ ప్రధాన పండుగ. అలాగే మహాశివరాత్రికి ఇక్కడ జాతర జరుగుతుంది. ఇక మార్గశిర శుద్ధ షష్టి రోజు సుబ్రహ్మణ్య షష్టి వైభవంగా జరుగుతుంది. పాండవుల మెట్ట సూర్యనారాయణ స్వామి ఆలయ దర్శనం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందంతో పాటు ఆహ్లాదాన్ని కూడా పంచుతుంది.ఎలా చేరుకోవాలి? పెద్దాపురం నుంచి ఈ ఆలయానికి చేరుకోవడానికి ఆటోలు, బస్సులు అందుబాటులో ఉంటాయి. అలాగే రాజమండ్రి నుంచి కూడా బస్సు సౌకర్యాలున్నాయి. ఆలయంలో దర్శనం ఉదయం 6:00 గంటల నుంచి మధ్యాహ్నం 11:00 గంటల వరకు, తిరిగి సాయంత్రం 4 గంటల నుంచి 9 గంటల వరకు ఉంటుంది. అతి ప్రాచీనమైన ఈ సూర్యనారాయణ స్వామి ఆలయాన్ని దర్శిస్తే ఆరోగ్యం, సంపదలు చేకూరుతాయని విశ్వాసం. మనం కూడా

# చిన్న వయసులోనే "చర్మం ముడతలు" పడుతోందా? - కారణాలు ఇవే కావచ్చట!



కొంతమందికి చిన్నవయసులో ముఖం ముడతలు పడుతుంది. దీనివల్ల వారు వయసు మళ్లిన వారిలా కనిపిస్తుంటారు. ముఖంపై ముడతలు రావడానికి కాలుష్యం, ఒత్తిడి, పోషకాహార లోపం ఇలా ఏదైనా కారణం కావచ్చంటున్నారు నిపుణులు. వీటికి తోడు మనం రోజు చేసే కొన్ని చిన్న చిన్న పొరపాట్లు కూడా ముడతలకు కారణమవుతాయని చెబుతున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం !మోతాదుకు మించి వద్దు : షుగర్ ఎక్కువగా తీసుకోవడం వల్ల కొంతమ ందిలో చర్మం ముడతలు పడుతుందని చెబుతు న్నారు. మోతాదుకు మించి షుగర్ తీసుకోవడం వల్ల చర్మం మృదుత్వాన్ని కోల్పోయి ముడతలు పడడం మొదలవుతుందని వివరిస్తున్నారు. శరీరంలోని అన్ని చక్కెర స్థాయిలు పెరిగినప్పుడు ఈ ప్రక్రియ వేగవంతమవుతుం దని పేర్కొంది.'అపరాధ భావం'తో బాధ పడుతున్నారా? – అతిగా ఆలోచించొద్దంటున్న నిపణులు!వాటిని పూర్తిగా దూరం పెట్టద్దు : చర్మం అందంగా, మృదువుగా కనిపించడానికి తగిన పరిమాణంలో ఆరోగ్యకరమైన కొవ్వులు కూడా అవసరమని నిపుణులు చెబుతున్నారు. అయితే, చాలా మంది బరువు పెరుగుతామన్న భయంతో కొవ్వు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉంటారని.. ఫలితంగా, వీటి ద్వారా లభించే ఒమేగా -3 ఫ్యాటీ యాసిడ్స్ శరీరానికి అందవని పేర్కొంటున్నారు. ఈ యాసిడ్స్ చర్మం యవ్వనంగా ఉండేందుకు, మెదడు చురుగ్గా పని చేయడానికి, గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయని సూచిసున్నారు. అందుకే, ఆరోగ్యకరమైన కొవ్వు పదార్థాలనూ అవసరమైన మేరకు ఆహారంలో చేర్చుకోవాలని సలహా ఇస్తున్నారు. ముఖ్యంగా ఒమేగా-3, ఒమేగా-6 పాలీ అన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్లు.. చర్మంలోని వాపును తగ్గించి దృఢమైన, యవ్వనమైన ఛాయను ఇస్తాయని పేర్కొంది.ఒక పక్కకే నిద్రపోతున్నారా?: ఒక్కోసారి నిద్రపోయే విధానం కూడా చర్మం ముడతలు పడడానికి కారణం కావచ్చని నిపుణులు చెబుతున్నారు. చాలా మందికి ఒక పక్కకే తిరిగి పడుకునే అలవాటు ఉంటుంది. ఇలా రోజూ ఒకే దిశలో నిద్రపోవడం వల్ల ఆ వైపు ఉన్న చర్మం మృదుత్వాన్ని కోల్పోతుందని పేర్కొంటున్నారు. కొంతమంది చెంపలను దిండుకు ఆనించి పడుకుంటారు. అలాకాకుండా తలను ఆన్చి నిద్రపోవాలని సూచిస్తున్నారు. ఎందుకంటే, తలగడ వల్ల ముఖ చర్మం ఒత్తిడికి గురై ముడతలు పడే ఉంటుందని తెలియజేస్తున్నారు.బ్రాండ్ ఒక్కటే సరిపోదు : మనలో చాలా మంది సబ్బును కొనేటప్పుడు బ్రాండ్?ని బట్టి ఉపయోగిస్తుంటారు. అంతే కానీ, ఆ సబ్బు చర్మానికి సరిపడుతుందా లేదా అని మాత్రం ఆలోచించరు. ఇలా చేయడం వల్ల కూడా ఒక్కోసారి చర్మం ముడతలు పడే అవకాశం ఉంటుందంటున్నారు నిపుణులు. అందుకే, శరీరతత్వానికి సరిపోయే సబ్బును ఎంచుకోవాలని సూచిస్తున్నారు. ఈ విషయంలో అవసరమైతే సౌందర్య నిపుణులను సంప్రదించదృదుత్వాన్ని కోల్పోతుందని పేర్కొంటున్నారు. కొంతమంది చెంపలను దిండుకు ఆనించి పడుకుంటారు. అలాకాకుండా తలను ఆన్చి నిద్రపోవాలని సూచిస్తున్నారు. ఎందుకంటే, తలగడ వల్ల ముఖ చర్మం ఒత్తిడికి గురై ముడతలు పడే ఉంటుందని తెలియజేస్తున్నారు.బ్రాండ్ ఒక్కటే సరిపోదు : మనలో చాలా మంది సబ్బును కొనేటప్పుడు బ్రాండ్?ని బట్టి ఉపయోగిస్తుం మేలని సలహా ఇస్తున్నారు.: ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# కాకతీయుల కళా వైభవానికి అద్దం 'కూసుమంచి గణపేశ్వర' క్షేత్రం- ఒక్క దర్శనంతో కొండంత ఆపదలు దూరం!






మహాదేవుడు వెలసిన ఆలయాలు తెలుగు రాష్ట్రాల్లో కోకొల్లలుగా ఉన్నప్పటికీ కొన్ని ఆలయాల చారిత్రక నేపథ్యం కారణంగా అవి ఎంతో ప్రసిద్ధి చెందాయి. పిలిస్తే పలికే దైవం శివుడు. కాసిని నీళ్లతో అభిషేకం చేస్తే చాలు వరాలిచ్చే దైవం భోళాశంకరుడు. తన భక్తులను ఆపదల నుంచి గట్టెక్కించే ఈశ్వరునికి ఎందరో రాజులు ఆలయాలు నిర్మించి తమ భక్తిని చాటుకున్నారు. అలంటి ఓ చారిత్రక ప్రసిద్ధి చెందిన ఓ ఆలయం గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.శివ భక్తులు ఈ రాజులుకాకతీయుల కాలంలో శివాలయాల నిర్మాణం విస్తృతంగా జరిగింది. కాకతీయ రాజులు శివ భక్తులు కావడంతో, అనేక ప్రాంతాల్లో శివాలయాలను నిర్మించి ఆ ఈశ్వరునిపై తమ భక్తి శ్రద్ధలను చాటుకున్నారు. కాకతీయులు శివాలయాలను, ఆ ఆలయాల్లో ప్రతిష్ఠించిన శివలిం గాలను తమ దైన శైలిలో రూపొందించారు. అందువలన ఆ ఆలయాలను చూడగానే అవి కాకతీయుల కాలం నాటివని చెప్పవచ్చు. ఆ విధంగా కాకతీయుల నిర్మాణశైలిలో ఆకట్టుకునే శివాలయమే కూసుమంచి శివాలయం. అలనాటి కాకతీయుల వైభవాన్ని చాటే ఈ ఆలయ విశేషాలు చూద్దాం. కూసుమంచి శివాలయం ఎక్కడుంది? కాకతీయులు నిర్మించిన ఆలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలుగా ఈనాటికీ విరాజిల్లుతున్నాయి. అలాంటి క్షేత్రాలలో తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం జిల్లాలో వెలసిన 'కూసుమంచి' శివాలయం కూడా ఒకటి. ఈ ఆలయాన్ని గణపతిదేవుడు నిర్మించినట్టు ఆలయంలో లభించే శాసనాల ఆధారంగా తెలుస్తోంది.విజయాలకు కృతజ్ఞతగాకూసుమంచి రామలి ంగేశ్వర స్వామి ఆలయాన్ని 11-12వ శతాబ్దంలో కాకతీయ రాజులు నిర్మించారు. కాకతీయుల రాజైన గణపతి దేవునికి శివుడంటే అపారమైన భక్తి. యుద్ధాలలో తనకి అనేక విజయాలను కట్టబెట్టిన స్వామి వారి పట్ల కృతజ్ఞతతో ఆయన ఈ ఆలయాన్ని నిర్మించినట్టు చెబుతారు. గణపతిదేవుడు కాలంలో కూసుమంచి రామలింగేశ్వరస్వామిగా పూజలందుకున్న శివుడు, గణపతిదేవుని తరువాతి కాలంలో ఆయన పేరును కలుపుకుని 'గణపేశ్వర స్వామి'గా ప్రసిద్ధిచెందాడు.ఆలయ నిర్మాణ శైలిగణపేశ్వరాలయం కూసుమంచి బస్ స్టాండ్ నుండి 1.7 కి.మీ దూరంలో ఉంది. కాకతీయులు రాజ్య అవసరాల కోసం, ఆధ్యాత్మిక ప్రశాంతత కోసం నిర్మించిన ఆలయాలలో ఒకానొక పురాతన చారిత్రక ఆధారమే ఈ కూసుమంచి గణపేశ్వరాలయం. ఈ ఆలయంలో ప్రకటితమయ్యే కాకతీయుల శిల్పరీతి అతి ప్రాచీనమైనదే కాకుండా అత్యంత విశిష్టమైనది కూడా! ఈ ఆలయ నిర్మాణంలో సిమ్మెంటు సున్నం వంటి పదార్థాలు వాడకుండా కేవలం రాళ్లను అనుసంధానం అంటే ఇంటర్ లాకింగ్ విధానంలో నిర్మించడం విశేషం. పెద్ద పెద్ద రాళ్లకు గాడులూ, కూసాలు పద్ధతిలో బిగింపు చేయడం ద్వారా ఆలయాన్ని మొత్తం నిర్మించారు.ఆలయ విశేషాలుగణపేశ్వర ఆలయం అలనాటి కాకతీయుల వైభవానికి ప్రతీకగా నిలుస్తుంది. రాతి పలకల వేదికను ఒకదానిపై ఒకటి వరుసలుగా పేరుస్తూ ఆలయాన్ని నిర్మించడం విశేషం. ఆలయంలోని స్తంభాలను కూడా అదే తరహాలో ఒక దానిపై ఒకటి నిలుపుతూ వారు చేసిన నిర్మాణం అద్భుతం. ఎటువంటి ఆధునిక నిర్మాణ పరికరాలు లేని ఆ రోజుల్లో ఇంతటి గొప్ప నిర్మాణం చేసిన ఖ్యాతి కాకతీయులకు దక్కుతుంది. గర్భాలయంలోని ప్రతిష్ఠించిన అందమైన శివలింగం కాకతీయుల శిల్పకళా వైభావానికి అద్దం పడుతున్నాయి.ఇతర ఉపాలయాలుగర్భాలయంలో గణపేశ్వర స్వామిని దర్శించిన అనంతరం ఆలయ ప్రాంగణంలో కొలువైన ఇతర ఉపాలయాలు కూడా భక్తులు దర్శించుకుంటారు. ప్రసిద్ధి చెందిన ఈ ఆలయ ప్రాంగణంలో పార్వతీదేవి, గణపతి, సుబ్రహ్మణ్య స్వామి వారికి కూడా ఉపాలయాలున్నాయి. ఇక క్షేత్ర పాలకుడైన హనుమంతుని ఆలయం కూడా ఆలయ ప్రాంగణంలోనే ఉంది. ఆధ్యాత్మిక ఆనందంచుట్టూ కొండలు, ప్రకృతి సౌందర్యం మధ్య నెలకొని ఉండే ఈ ఆలయం ఆధ్యాత్మిక అనుభూతితో పాటు ఆహ్లాదాన్ని కూడా పంచుతుంది. అందుకే ఈ ఆలయం ఆధ్యాత్మికంగానే కాకుండా చారిత్రక పర్యాటక చెందింది.పూజోత్సవాలుశివుడికి సోమవారం అంటే ఇష్టం కనుక ఇక్కడ ఈ రోజున ప్రత్యేక పూజలు జరుగుతాయి. భక్తుల రద్దీ కూడా సోమవారం రోజు ఎక్కువగా వుంటుంది. ఇక గణపేశ్వరం క్షేత్రంలో ప్రధాన పండుగ మహాశివరాత్రి. 'మహాశివరాత్రి' సందర్భంగా ఇక్కడ విశేష పూజలు ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తుంటారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రాంతం నుంచే కాకుండా ఆంధ్రప్రాంతం నుంచి కూడా భక్తులు విశేషంగా తరలి వస్తారు. ఇక కార్తిక మాసం నెల రోజుల పాటు ఆలయంలో దీపోత్సవాలు జరుగుతాయి.ఎలా చేరుకోవాలి?తెలంగాణలోని ఖమ్మం పట్టణానికి దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి రైలు, బస్సు సౌకర్యాలున్నాయి. ఖమ్మం నుంచి గణపేశ్వరం చేరుకోవడానికి బస్సులు, ప్రైవేట్ వాహనాలు అందుబాటులో ఉంటాయి.

ఒక్క దర్శనంతో కొండంత ఆపదలను కూడా తొలగించే దేవునిగా గణపేశ్వరుడు భక్తుల పాలిట కొంగుబంగారమై విరాజిల్లుతున్నాడు. గణపేశ్వర స్వామిని ఒక్కసారి దర్శించి పూజిస్తే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల విశ్వాసం.మనం కూడా గణపేశ్వర స్వామిని దర్శించి అభీష్ట సిద్ధిని పొందుదాం. ఓం నమః శివాయముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది గా మీ వ్యక్తిగత విషయం.

# మీ జుట్టు ఒత్తుగా పెరగాలా? - ఈ నూనెలు ట్రై చేస్తే మంచిదట!



అందంగా కనిపించాలంటే చర్మ సౌందర్యంతో పాటు కురుల సంరక్షణ కూడా చాలా ముఖ్యం. అందుకే, చాలామంది ఒత్తైన, పొడవాటి కురులు సొంతం చేసుకోవాలని విశ్వప్రయత్నాలు చేస్తుంటారు. ఇందుకోసం మార్కెట్లో దొరికే నూనెలు, షాంపూలు, కండిషనర్లు వాడుతుంటారు. వీటి వల్ల జుట్టు పొడిబారిపోవడం, రాలిపోవడం, చుండ్రు, దురద వంటి పలు రకాల సమస్యలతో ఇబ్బంది పడుతుంటారు. ఈ క్రమంలో కేశ సంపదను పెంచుకోవాలంటే ఎలాంటి నూనెలు వాడాలో ఇప్పుడు తెలుసుకుందాం!

రోజ్?మేరీ ఆయిల్ : ఇది జుట్టు పెరుగుదలకు ఒక అద్భుతమైన ఔషధంగా పనిచేస్తుందంటన్నారు నిపుణులు. ఇది స్కాల్ప్?కు రక్తప్రసరణను మెరుగుపరచడంతోపాటు జుట్టు కుదుళ్లను బలోపేతం చేయడం వల్ల జుట్టు రాలడాన్ని గణనీయంగా తగ్గిస్తుందని చెబుతున్నారు. అలాగే, రోజ్?మేరీ ఆయిల్‌లోని యాంటీ ఫంగల్, యాంటీ ఇన్?ఫ్లమేటరీ గుణాలు చుండ్రు, తల దురదను తగ్గిస్తాయని పేర్కొంటున్నారు. రోజ్‌మేరీ-ఆముదం జుట్టు మందాన్ని, ఒత్తుదనాన్ని, పొడవును పెంచడమే కాకుండా, జుట్టు రాలడాన్ని కూడా తగ్గిస్తాయనిచీఫ్ఆశీఋశ్రీ 'సెల్ఫ్ లవ్, కేర్' మాత్రమే కాదు – ఫ్రెండ్?షిప్ కూడా ముఖ్యమంటున్న నిపుణులు!ఆముదం : ఇందులో రిబోలిక్ యాసిడ్, విటమిన్ ఇ పుష్కలంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి తల చర్మానికి మంచి పోషణను అందించి, బలహీనమైన జుట్టు కుదుళ్లను బలోపేతం చేస్తాయంటున్నారు. దీని జిగట స్వభావం జుట్టు చిట్లిపోకుండా రక్షిస్తుందని పేర్కొంటున్నారు. ఇందులోని యాంటీ మైక్రోబియల్ లక్షణాలు జుట్టు ఎదుగుదలకు స ఎ ి య ం ఎ డ తా య ం ని వివరిస్తున్నారు.కొబ్బరినూనె : కొబ్బరి నూనె జుట్టు సంరక్షణకు శతాబ్దాలుగా వాడుతున్న అత్యుత్తమ సహజ ఔషధం. ఇది జుట్టు లోపలి పొరల్లోకి సులభంగా చొచ్చుకుపోయి, తేమను అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల జుట్టు కుదుళ్లు బలంగా మారి, వెంట్రుకలు ఒత్తుగా పెరుగుతాయంటున్నారు నిపుణులు. కొబ్బరి నూనె వెంట్రుకలపై ఒక రక్షణ పొరను ఏర్పరిచి, క్యూటికల్ (వెంట్రుక పైపొర)ను మూసివేయడం ద్వారా తేమను నిలిపి ఉంచుతుందని ×అఎఋఅ

ఉసిరి నూనె : చాలామంది జుట్టు ఒత్తుగా, బలంగా పెరగడానికి ఉసిరి నూనెను ఉపయోగిస్తున్నారు. ఇందులో ఉండే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు అనేవి ఆక్సిడేటివ్ స్ట్రెస్?ను అడ్డుకుంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇదే జుట్టు పలచబడటానికి ప్రధాన కారణమంటున్నారు. ఇది స్కాల్ప్?కు రక్త ప్రసరణను పెంచి, కుదుళ్లను బలోపేతం చేస్తాయని వివరిస్తున్నారు. తద్వారా జుట్టు ఆరోగ్యంగా, ఒత్తుగా పెరుగుతుందని తెలియజేస్తున్నారు. దీనిని క్రమం తప్పకుండా వాడటం వల్ల జుట్టు అకాలంగా తెల్లబడటం తగ్గుతుందని వివరిస్తున్నారు. జుట్టును దృఢపరచడానికి, జుట్టు ఎదుగుదలను ప్రోత్సహించడానికి, జుట్టు అకాలంగా తెల్లబడకుండా నిరోధించడానికి ఉసిరికాయ నూనె ఒక హేర్ టానిక్‌లా పనిచేస్తుందని పేర్కొంది.ఆర్గన్ ఆయిల్ : లిక్విడ్ గోల్డ్ అని పిలవబడే ఆర్గన్ ఆయిల్, పలచని జుట్టుకు చాలా మంచిదంటున్నారు నిపుణులు. ఇది చాలా తేలికగా ఉంటూనే జుట్టుకు అద్భుతమైన పోషణను అందిస్తుందని చెబుతున్నారు. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు, ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్ ఇ అధికంగా ఉంటాయని పేర్కొంటున్నారు. అంతేకాదు, ఆర్గన్ ఆయిల్ జుట్టు చిక్కుబడకుండా చేస్తుందట. దీనిని క్రమం తప్పకుండా వాడటం వల్ల జుట్టు ఒత్తుగా, ఆరోగ్యంగా కనిపిస్తుందని వెల్లడిస్తున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. కానీ, వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## ఇందిరా కాలనీలో ఇందిరమ్మ దుస్థితి



**భద్రాద్రి కొత్తగూడెం, మే 24:** ఇందిరా కాలనీలో ఇందిరమ్మ విగ్రహం దయనీయ పరిస్థితిలో ఉండటం బాధాకరం.మూడు రోజులుగా విగ్రహం నిర్లక్ష్యంగా పడివున్నా పట్టించుకునే నాయకుడు లేకపోవడం కాంగ్రెస్ కార్యకర్తలను కలచివేస్తోంది.ఇందిరా కాలనీ ఏర్పడింది కాంగ్రెస్ పార్టీ దయ వల్లే.ఆనాటి కాంగ్రెస్ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర రావు ప్రభుత్వ భూమిలో నిరుపేదలకు స్థలాలు ఇచ్చి, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి “ఇందిరా కాలనీ”గా ఏర్పాటు చేశారు.అలాంటి ప్రాంతంలోనే ఇందిరమ్మ విగ్రహం చెత్త మధ్య నిర్లక్ష్యంగా ఉండటం కాంగ్రెస్ పార్టీ చరిత్రకు అవమానం.ఇందిరా కాలనీ కాంగ్రెస్ కార్పొరేటర్ వెంటనే స్పందించి విగ్రహాన్ని తిరిగి ప్రతిష్టించాలి.పార్టీ మారిన డాక్టర్లకు కార్పొరేటర్ టికెట్లు ఇవ్వడం వల్ల, పార్టీపై నిబద్ధత లేని వ్యక్తులు నాయకత్వంలోకి రావడంతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానిక కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## సారపాక సెంటర్లో మరో గుర్తు తెలియని మృతదేహం




**సారపాక, మే 24:** ఎండ ఉష్ణోగ్రత తీవ్రత ఎక్కువగా ఉండడం చేత వడదెబ్బకు చిన్న పెద్దా అనే తేడా లేకుండా చాలామంది మృతి చెందుతున్నారు. అదేవిధంగా నిన్న సాయంత్రం కూడా సారపాక ప్రధాన సెంటర్ వద్ద రక్తపు వాంతులు చేసుకొని భద్రాచలంలో చెందిన ఒక వ్యక్తి మృతి చెందాడు అదేవిధంగా ప్రగతి బుక్ స్టాల్ ఎదురుగా ఉన్నటువంటి శ్రీ కనకదుర్గ మ్యాచింగ్ సెంటర్ షాపు ముందు మరో వ్యక్తి వాంతులు చేసుకొని మృతి చెంది ఉన్నాడు ఈ వ్యక్తిని ఎవరైనా గుర్తించినట్లయితే వారి కుటుంబ సభ్యులకు తెలియజేయగలరు ఇకనైనా సారపాక పంచాయతీ వారు తాళ్ల గోమ్మూరు పంచాయతీ వారు పంచాయతీ వారు చలివేంద్రాలు ఏర్పాటు చేయగలరు కొంతమంది ప్రాణాలైనా కాపాడవచ్చు అందరూ మంచినీళుకొనుక్కొని తాగేవారు ఉండరు చలివేంద్రాలు ఉంటే ఇలాంటి మరణాలు చాలా వరకు ఆగుతాయి

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ డాక్టర్ సెల్- మెడికల్ ఢ హెల్త్ విభాగంలో కీలక నియామకం జరిగింది



**నల్గొండ :** డాక్టర్ చకిలం ఫణి కుమార్ ఎంబిబిఎస్ ఏం డి, గారిని నల్గొండ డాక్టర్ సెల్ జిల్లా చైర్మన్ గా నియమిస్తూ పీసీసీ నాయకత్వం అధికారిక నియమాక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ ఫణి కుమార్ గారు కూడా పార్టీ తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రజల ఆరోగ్య సేవల బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు


### జానకమ్మ ఇంటి ఫర్నీచర్ అగ్నికి ఆహుతి కావడం తో ఆర్థిక సహాయం అందించిన

## బాలాజీ నగర్ సర్పంచ్ పాయం స్వాతి




**ఇల్లందు న్యూస్ :-**ఇల్లందు మండలంలోని బాలాజీ నగర్ గ్రామ పంచాయతీ మూడవ వార్డులో పులిపాక జానకమ్మ ఇంట్లో శనివారం అకస్మాత్తుగా అర్ధరాత్రి మంటలు చెలరేగి ఫర్నిచర్ అంతా అగ్నికి ఆహుతి అయ్యింది. ఈ విషయాన్ని తెలుసుకున్న బాలాజినగర్ సర్పంచ్ పాయం స్వాతి వారి ఇంటికీవెల్లి ఎలా మంటలు చెలరేగి ఏమేమి కాలి పోయాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. జానకమ్మ కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు. జానకమ్మ కుటుంబానికి ఆర్థికంగా సహాయం అందించారు. ఈ కార్యక్రమములో మూడో వార్డ్ నెంబర్ అఖిల్ , ఉప సర్పంచ్ ఈశ్వరమ్మ , పంచాయతీ కార్యదర్శి రాజు, చీమల మల్లేష్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సుడా చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన పువ్వల్ల దుర్గాప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఇల్లందు మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర, డానియల్ దంపతులు



**ఇల్లందు న్యూస్ :-**తెలంగాణ రాష్ట్ర సూడా ఛైర్మెన్ గ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పువల్ల దుర్గాప్రసాద్ ను ఇల్లందు మున్సిపల్ ఛైర్పర్సన్ దొడ్డ కిరణ్మిత్ర డానియేల్ దంపతులు హైదరాబాద్ వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సుడా చైర్మన్‌గా పువ్వల్ల దుర్గాప్రసాద్ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి తోపాటు ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలు మరింత వేగవంతంగా అభివృద్ధి చేకూరాలని ఆకాంక్షిస్తూ, ఆయనకు అభినందనలు తెలియజేశారు.

## ఇల్లందు మాస్టర్ మైండ్ స్కూల్ ఆణిముత్యానికి స్టేట్ ర్యాంక్




**ఇల్లందు న్యూస్ :-** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన టీజీ పాలిసెట్ లో ఇల్లందు పట్టణంలోని మాస్టర్ మైండ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థి అబ్దుల్ రెహమాన్ స్టేట్ 17వ ర్యాంకు సాధించాడు. మ్యాత్ మెటిక్స్ లో 60 మార్కులకు గాను 60 మార్కులు, ఫిజిక్స్లో 30 మార్కుల గాను 29 మార్కులు, కెమిస్ట్రీలో 30 మార్కుల గాను 30 మార్కులు సాధించిన అబ్దుల్ రెహమాన్ స్టేట్ లెవెల్ లో 17వ ర్యాంకు సాధించి మాస్టర్ మైండ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కు ఇల్లందు పట్టణానికి తల్లిదండ్రులకు పేరు తీసుకరావడంతో పట్టణంలోని పలువురు విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మాస్టర్ మైండ్ హై స్కూల్ డైరెక్టర్లు పెరుగు రామకృష్ణ, సర్వేశ్వరరావు, అధ్యాపక బృందం, అబ్దుల్ రెహమాన్ కు అభినందనలు తెలిపారు.

# స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన విశ్వశాంతి విద్యార్థికి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి అభినందనలు

**సత్తుపల్లి, మే 24:**శనివారం ప్రకటించిన తెలంగాణ పాలిసెట్ ఎంట్రన్స్ లో 120 కి 120 మార్క్స్ తెచ్చుకోవడం ద్వారా స్టేట్ 1st ర్యాంక్ సాధించిన విశ్వశాంతి విద్యాలయం విద్యార్థి ఎండి. అర్ఫస్ అలీని ఆదివారం సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దయానంద్ సత్తుపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ ఎండి. రెహానా బేగం కమల్ పాషా గారుఅభినందించారు.ఈ సందర్భంగా డాక్టర్. రాగమయి మాట్లాడుతూ.. పాలిటెక్నిక్ ఎంట్రన్స్ ఫలితాలలోసత్తుపల్లి కి స్టేట్ 1st ర్యాంకు రావడం ఇదే మొదటిసారి కావడం నాకు ఆనందంగా ఉందన్నారు. అభినందన గ్రహీత అర్ఫజ్ అలీ మాట్లాడుతూ

ఈ ప్రాంతంలో విద్యార్థులకు నిర్వహించే అన్ని పోటీ పరీక్షలకు విశ్వశాంతి విద్యార్థులు పాల్గొనేలా టీచర్లు ప్రోత్సహిస్తారు.

దీనివలన విశ్వశాంతి విద్యార్థులకు కాంపిటేటివ్ ఎగ్జామ్స్ పై అవగాహన వస్తుంది.అంతేకాక పాల్గొన్న ప్రతి పోటీలో విశ్వశాంతి విద్యార్థులు ఏదో ఒక ప్రైస్ సాధిస్తుంటారు. విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు, డైరెక్టర్ నరుకుళ్ల సత్యనారాయణ మాట్లాడుతూమార్కులు, ర్యాంకులు మాత్రమే ధ్యేయంగా కాకుండావిశ్వశాంతి లో విద్యార్థులకుసబ్జెక్టు పట్ల అవగాహన కల్పిస్తారు.విద్యార్థులపై పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తారు అని అన్నారు.విద్యార్థి తండ్రి అఫ్జల్ మాట్లాడుతూ...



టీచర్ల సహకారంతో తన కుమారుడికి ఎస్ఎస్సి లో 573 మార్కులు,పాలిసెట్లో ఎంపీసీలో 30 /30 మ్యాథ్స్ లో 30/ 30 కెమిస్ట్రీలో 30/30. మొత్తంగా120/120 మార్కులు సాధించాడు.ఉపాధ్యాయుల సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆ సత్తుపల్లి సొసైటీ పిఏ సొసైటీ అధ్యక్షులు సహకార సంఘ అధ్యక్షులు చెల్లగల కృష్ణయ్య, కాంగ్రెస.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రోహనా కమల పాషా టౌన్ పార్టీ అధ్యక్షులు చెన్నారావు పలువురు కౌన్సిలర్లు పాఠశాల ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయం

- **70 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన యూనియన్లో ఉండటం గర్వకారణం**
- **వృత్తికి కళంకం తెచ్చే కలుపు మొక్కల పట్ల అప్రమత్తంగా ఉండాలి**
- **టియూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ**
- **రాష్ట్ర కార్యదర్శి రామ్నారాయణ**
- **మహా సంకల్ప్,**



**కొత్తగూడెం, మే 24 :**జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా టియూడబ్ల్యూజే (ఐజేయు) నిరంతరం పోరాటాలు సాగిస్తుందని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ అన్నారు. టియూడబ్ల్యూజే (ఐజేయు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 3వ మహాసభ పూర్వ అధ్యక్షులు ఇమ్మంది ఉదయ్ కుమార్ అధ్యక్షతన ఆదివారం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్ లో ఘనంగా జరిగింది. ఇందులో భాగంగా మృతి చెందిన జర్నలిస్టు మిత్రుల జ్ఞాపకార్థం మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 70 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర గలిగిన జర్నలిస్టు యూనియన్ సభ్యులుగా ఉండటం మనందరి అదృష్టమన్నారు. ఆ నాటి నుండి నేటి వరకు యూనియన్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతోందని చెప్పారు. తెలుగు రాష్ట్రాల్లో బలమైన యూనియన్గా ఉందని, దేశంలోనే నెంబర్ వన్ సంఘంగా ముందుకు దూసుకుపోతున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డుల కోసం నిరంతరం ప్రభుత్వానికి వినతులు అందిస్తూనే ఉన్నామని, ఉమ్మడి తెలుగు రాష్ట్రం వ్యాప్తంగా ఇప్పటికే 47 వేల అక్రిడేషన్ కార్డులు ఉన్నాయని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సానుకూలంగా ఉన్నారని చెప్పారు. ప్రజలు, ప్రభుత్వానికి వారధి అయిన జర్నలిజం వృత్తి ఎంతో పవిత్రమైందని, అలాంటి వృతి కొందరి కారణంగా దిగజారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వృత్తికే కళాంకాన్ని తెచ్చే కలుపు మొక్కల భరతం పట్టాలని చెప్పారు. బ్లాక్ వెతికిపట్టుకుని వృత్తి నుండి తప్పించాలన్నారు. సమాజాన్ని జాగృతం చేయాలనే తపన జర్నలిస్టుల మదిలో అనునిత్యం ఉండాలని, అలాంటి వారికి సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి టియూడబ్ల్యూజే (ఐజేయు) నిత్యం ముందడుగులో ఉంటుందని, వృత్తిలో ఎదురయ్యే ఆటుపోట్లకు జర్నలిస్టులు భయపడకుండా నిజాన్ని నిర్భయంగా బహిర్గతం చేయాలన్నారు. కత్తిమీద సాములాంటిది ఇ జర్నలిస్టు వృత్తని, అలాంటి జర్నలిస్టులు సమాజ మేలుతో పాటు తమ హక్కుల సాధన కోసం నిరంతర పోరాటాలు




చేయాలని టియూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి కే రామ్నారాయణ అన్నారు. అనగారిన వర్గాల గొంతుకగా జర్నలిస్టులు ఉన్నారని, అలాంటి జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడేషన్ కార్డుల కోసం యూనియన్ తొలినాళ్ల నుండి రాజీలేని పోరాటం సాగిస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతీ జర్నలిస్టులకు ప్రభుత్వం ద్వారా సంక్షేమ ఫలాలు అందించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర తొలి ప్రభుత్వంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నోచుకోక పోవడంతో దేశరాజధాని ఢిల్లీలోని జంతర్మంతర వద్ద మన గళం వినిపించామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డితో కలిసి యూనియన్ అధ్వర్యంలో ముఖ్యమంత్రిని కలిసి సమస్యలు వివరించామని, వాటి పరిష్కారానికి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర కృషి సాగుతోందని, నూతనంగా ఏర్పాటైన జిల్లా కార్యవర్గం ప్రతీ మూడునెలలకోసారి సమావేశాలు , సెమినార్లు నిర్వహించుకోవాలని, నానాటికి పెరుగుతున్న శాస్త్ర సాంకేతిక రంగాన్ని అందిపుచ్చుకుని వృత్తిలో నైపుణ్యాన్ని మరింతగా పెంచుకోవాలని సూచించారు.

టియూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులుగా రత్నం

టియూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులుగా జాగు వెంకట రత్నం, ప్రధాన కార్యదర్శిగా జునుమాల రమేష్, కోషాధికారిగా శీమకుర్తి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టియూడబ్ల్యూజే ఐజేయు జిల్లా 3వ మహాసభ ఆదివారం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్లో జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోగా మహాసభఆమోదించింది. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ... జిల్లాలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటాలు సాగిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల విలేకరుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, ప్రతీ మూడు నెలలకు ఓ సారి కమిటీ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయడంతో పాటు వృత్తి నైపుణ్యాన్ని మరింతగా మెరుగుపరుచుకునేందుకు సెమినార్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో యూనియన్ బలోపేతానికి కలిసికట్టుగా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. కోశాధికారితో పాటు తమ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు విరహత్ అలీ, రామ్నారాయణ, జర్నలిస్టు నాయకులు వేణు, వెంకట్రావు. ఏనుగు వెంకటేశ్వరరావు, శ్రీనివాస్తో పాటు జిల్లాలోని జర్నలిస్టులందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. అదేవిదంగా ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీని కూడా ఈసందర్భంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా ఆర్ నవీన్, ప్రధాన కార్యదర్శిగా జి నాగచంద్ర, కోషాధికారిగా ఎన్ రాజేష్ తో పాటు ఉపాధ్యక్షులుగా ప్రభుదాస్, ఈశ్వర్, సహాయ కార్యదర్శులుగా టి. రవికుమార్, శ్రీహరితో పాటు మరో 13 మందిని ఇసి మెంబర్లా ఎనుకున్నారు.

# తెలంగాణ రాష్ట్ర సుడో చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన పువ్వల్ల దుర్గాప్రసాద్ను మర్యాదపూర్వకంగా కలిసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి మహమ్మద్ ఇబ్రహీం





**ఇల్లందు న్యూస్:-** తెలంగాణ రాష్ట్ర సుడా చైర్మన్ గా నూతనంగా బాధ్యతలను స్వీకరించిన పువ్వల్ల దుర్గాప్రసాద్ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అనుబంధ జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఇబ్రహీం హైదరాబాద్ వెళ్లి కలిసి శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. సుడా చైర్మన్ పువ్వల్ల దుర్గాప్రసాద్ అదే శాలువను తిరిగి ఇబ్రహీం కు కప్పి తన ఆనందాన్ని వ్యక్తపరిచారు.ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ ఇబ్రహీంను ఎంతో ఆత్మీయతతో అలింగణం చేసుకొని క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి మహమ్మద్ ఇబ్రహీం మాట్లాడుతూ తమ నాయకత్వంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి బాటలో పయనించేందుకు తమ సహకారం ఉండాలని ముఖ్యంగా ఇల్లందు పట్టణాన్ని దృష్టిలో ఉంచుకొని మరింత అభివృద్ధి పరిచేందుకు దృష్టిని కేంద్రీకరించాలని ఆయన కోరారు.

# టి పి సి సి డాక్టర్స్ సెల్ సలహాదారుడిగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి



పెద్ద శంకరంపేటతెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ డాక్టర్స్ సెల్, మెడికల్ ఓ హెల్త్ వింగ్ రాష్ట్ర సలహాదారుడిగా నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి నియమితులయ్యారు. టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్ , డాక్టర్స్ సెల్ మెడికల్ ఓ హెల్త్ వింగ్ చైర్మన్ డా. ఎం. రాజీవ్ తో సంప్రదించి ఈ మేరకు నియామక ఉత్తర్వులను జారీ చేశారు.వైద్య రంగంలో ప్రజా సేవలో డాక్టర్ సంజీవరెడ్డి కి ఉన్న సుదీర్ఘ అనుభవాన్ని, నిబద్ధతను గుర్తించి పార్టీ అధిష్ఠానం వారికి ఈ కీలక బాధ్యతలను అప్పగించింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రజారోగ్య పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలోనూ, వైద్య విభాగ బలోపేతానికి సలహాలు, సూచనలు అందించడంలోనూ ఆయన కీలక పాత్ర పోషించనున్నారు.తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు టిపిసిసిఅధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ , చైర్మన్ డా. ఎం. రాజీవ్‌కు కాంగ్రెస్ పార్టీ పెద్దలకు ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వైద్య సేవలను మరింత మందికి చేరువ చేస్తూ, పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఎమ్మెల్యే నియామకం పట్ల నారాయణఖేడ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైద్య ప్రముఖులు అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు పెద్ద ఎత్తున అభినందనలు తెలుపుతున్నారు.

## మాడుగులపల్లి మండలం కనేకల్‌లో మోసంబి FPO రైతు అవగాహన సదస్సు





నల్లగొండ కనేకల్: నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం కనేకల్ గ్రామంలోని రైతు వేదికలో 23-05-2026 శనివారం ఉదయం 10 గంటలకు మోసంబి ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ (FPO) ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి FPO ఇంచార్జ్ ఉపేందర్ సార్ ఓరుగంటి రామ్మూర్తి శివకుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలం సీజన్‌కు ముందు జీలుగు, పచ్చిరొట్ట, జనుము, నవధాన్యాలు వంటి పచ్చిరొట్ట పైర్లను సాగు చేయడం వల్ల భూసారం పెరిగి దిగుబడులు వృద్ధి చెందుతాయని తెలిపారు.45 రోజులకు పచ్చిరొట్ట పైర్లను భూమిలో కలియదున్నడం ద్వారా యూరియా, DAP వంటి రసాయన ఎరువుల వాడకం 30% వరకు తగ్గించి, ఎకరానికి 3000 వరకు పెట్టుబడి ఖర్చు ఆదా చేసుకోవచ్చని రైతులకు సూచించారు. రైతుల సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామ సర్పంచ్, FPO డైరెక్టర్లు, సుమారు 40 మంది రైతులు పాల్గొన్నారు.

## ఇంట్లో తయారు చేసే కాఫీ రుచిగా రావడం లేదా.. అయితే వీటిపై ఓ లుక్కేయండి..



ఇంట్లో కాఫీ తయారు చేసే సమయంలో చాలామంది అంచనాలకే ఆధార పడతారు. కానీ మంచి కాఫీ రుచి రావడంలో సరైన కొలతలు చాలా కీలకమని నిపుణులు చెబుతున్నారు. కేవలం రూ.300 నుంచి రూ.500 మధ్యలో దొరికే చిన్న కిచెన్ స్కేల్ ఉపయోగిస్తే కాఫీ తయారీలో ఉండే ఊహాగానాలు పూర్తిగా తగ్గిపోతాయి. కాఫీ పొడి ఎక్కువైతే కాఫీ రుచి మరీ గట్టిగా, కొన్నిసార్లు చేదుగా మారుతుంది. అదే తక్కువైతే కాఫీ రుచి లేకుండా నీళ్లలా అనిపిస్తుంది. అందుకే కాఫీ పొడి, నీటి నిష్పత్తిని కొలిచి తయారు చేయడం వల్ల ప్రతిసారీ ఒకే రకమైన రుచి పొందవచ్చు. కొద్ది రోజులు ఇలా కొలతలతో తయారు చేస్తే తర్వాత సహజంగానే సరైన అంచనా వచ్చేస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. కేఫ్‌లలో కాఫీకి ఒకే రకమైన రుచి రావడానికి ప్రధాన కారణం అక్కడి బారిస్టాలు ప్రతి దశను కచ్చితంగా పాటించడమే. కాఫీ పరిమాణం, నీటి ఉష్ణోగ్రత, తయారీ సమయం వంటి అంశాలను నిరంతరం గమనిస్తూ ఉంటారు. ఇంట్లో కూడా కనీసం సాధారణ స్థాయిలో ఈ పద్ధతులను పాటిస్తే కేఫ్ కాఫీకి దగ్గరగా రుచి పొందవచ్చని చెబుతున్నారు.గాలి, తేమ, వేడి, వెలుతురు శత్రువులు...కాఫీని నిల్వ చేసే విధానం కూడా రుచిపై ప్రభావం చూపుతుంది. గాలి, తేమ, వేడి, వెలుతురు కాఫీకి ప్రధాన శత్రువులుగా భావిస్తారు. కాఫీని కొనుగోలు చేసిన టిన్ లేదా ప్యాకెట్‌లో కొద్ది రోజుల పాటు ఉంచవచ్చు. అయితే ప్యాకెట్ ఓపెన్ చేసిన తర్వాత గాలి చొరబడని డబ్బాల్లో నిల్వ చేయడం మంచిదని సూచిస్తున్నారు. స్టవ్ దగ్గర లేదా నేరుగా సూర్యకాంతి పడే ప్రదేశాల్లో కాఫీని ఉంచకూడదు. అలాగే ఫ్రిజ్ లేదా ఫ్రీజర్‌లో నిల్వ చేయడం కూడా మంచిది కాదు. ఉష్ణోగ్రతల మార్పుల వల్ల తేమ ఏర్పడి కాఫీ గింజల నాణ్యత దెబ్బతినే అవకాశం ఉంటుంది. సెరామిక్ లేదా స్టెయిన్‌లెస్ స్టీల్‌తో తయారైన చిన్న ఎయిర్‌టైట్ డబ్బాలు కాఫీ తాజాదనాన్ని ఎక్కువకాలం నిల్వ ఉంచడంలో సహాయపడతాయి. ఒకేసారి పెద్ద మొత్తంలో కొనుగోలు చేయడం కంటే చిన్న పరిమాణాల్లో తరచూ కొనడం మంచిది. ఉదాహరణకు మూడు వారాల్లో ఉపయోగించే 250 గ్రాముల కాఫీ, రెండు నెలలు వాడే 500 గ్రాముల కాఫీ కంటే మెరుగైన రుచి ఇస్తుంది.ఖరీదైన మెషీన్లతో పనిలేదు...గత దశాబ్దంలో భారత్‌లో కాఫీ మార్కెట్ భారీగా అభివృద్ధి చెందిందని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం మంచి నాణ్యత గల కాఫీ గింజలు, పరికరాలు, తయారీపై సమాచారం సులభంగా అందుబాటులోకి వచ్చాయి. మంచి కాఫీ కోసం ఖరీదైన మెషీన్లు అవసరం లేదు. సరైన అలవాట్లు ఉంటే ఇంట్లోనే అద్భుతమైన కాఫీ తయారు చేయవచ్చు. తాజా కాఫీ గింజలు, సరైన గ్రైండ్, తగిన ఉష్ణోగ్రతలో నీరు, సులభమైన తయారీ విధానం, కొలతల్లో స్థిరత్వం, సరైన నిల్వ పద్ధతి వంటి ఆరు అంశాలు ఉదయపు కాఫీ రుచిని పూర్తిగా మార్చగలవు. కేఫ్ అనుభవానికి అసలు కారణం ఖరీదైన పరికరాలు కాదు, ప్రతి దశలో చూపే శ్రద్ధేనని పేర్కొంటున్నారు.

# షాద్‌నగర్‌లో రియల్ ఎస్టేట్ యాజమాన్యం దౌర్జన్యం: కోటిన్నర బకాయిల కోసం కాంట్రాక్టర్ ఆందోళన!

**హైకోర్టు ఉత్తర్వులు ఉన్నా బేఖాతరు చేస్తున్న 'సంపద ఇన్ఫ్రా' యాజమాన్యం.**
**ప్రైవేట్ రౌడీలు, కొందరు మీడియా ప్రతినిధులతో కాంట్రాక్టర్‌పై బెదిరింపులు.**
**న్యాయం జరిగే వరకు వెంచర్ వద్దే తిష్ట వేస్తాం: బాధితుడు నరసింహారెడ్డి హెచ్చరిక.**









షాద్‌నగర్ రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పరిధిలో రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆగడాలు శృతి మించుతున్నాయి. డెవలప్‌మెంట్ పనులు చేసిన కాంట్రాక్టర్‌కు రావాల్సిన కోటిన్నర రూపాయల భారీ బకాయిలను ఎగ్గొట్టేందుకు, ప్రైవేట్ రౌడీలతో బెదిరింపులకు పాల్పడుతున్న వ్యవహారం తాజాగా వెలుగులోకి వచ్చింది. కోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ దౌర్జన్యంగా వెంచర్‌లో ప్లాట్ల అమ్మకాలు జరిపేందుకు యాజమాన్యం ప్రయత్నించడంతో, ఆదివారం సంపద ఇన్ఫ్రా వెంచర్ వద్ద తీవ్ర ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది.
అసలు వివాదం ఏమిటంటే..?
'ఎఫ్.ఎన్ రియల్టీ' (సంపద ఇన్‌ఫ్రా) సంస్థ తమకు చెందిన 16 ఎకరాల వెంచర్ అభివృద్ధి పనుల కోసం అక్టోబర్ 22, 2025న 'ఏఆర్ఎస్సే (రాంశాఖ) కన్‌స్ట్రక్షన్స్' సంస్థకు వర్క్ ఆర్డర్ ఇచ్చింది. లేఅవుట్ పనులకు సంబంధించి గజానికి ?1,000 చొప్పున ఇరువర్గాల మధ్య ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం కాంట్రాక్టర్ సుమారు 70 శాతం పనులను పూర్తి చేశారు. అయితే, కాంట్రాక్టర్‌కు యాజమాన్యం చెల్లించాల్సిన రూ. 1.5 కోట్ల (కోటిన్నర) బకాయిలను నిలిపివేసింది. బకాయిల విషయమై పనులు ఆపివేయడంతో.. కాంట్రాక్టర్‌కు కనీస సమాచారం ఇవ్వకుండా వేరే వారితో పనులు చేయించేందుకు యాజమాన్యం ప్రయత్నించింది. అంతేకాకుండా, సంస్థ ప్రతినిధులు కొందరు మీడియా ప్రతినిధులు (ఫణీంద్ర, రాధా, సుబ్రహ్మణ్యం, శరత్) మరియు దాదాపు 50 నుండి 100 మంది ప్రైవేట్ వ్యక్తులతో సైట్ వద్దకు వచ్చి కాంట్రాక్టర్‌ను, సిబ్బందిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని బాధితులు ఆరోపించారు.
బాధితులు వెనక్కి తగ్గేదే లేదు.. లీగల్ సమస్యలు తప్పవు!
తమకు న్యాయం జరిగే వరకు వెనకడుగు వేసే ప్రసక్తే లేదని, అవసరమైతే ఇక్కడే ప్రాణత్యాగానికైనా సిద్ధమని బాధితుడు నరసింహారెడ్డి స్పష్టం చేశారు. సంపద ఇన్ఫ్రా అన్యాయానికి నిరసనగా రేపటి నుండి వెంచర్ వద్దే తిష్ట వేసి ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వివాదంలో ఉన్న ఈ వెంచర్‌లో ఎవరైనా ప్లాట్లు అమ్మినా లేదా కొనుగోలు చేసినా భవిష్యత్తులో తీవ్రమైన చట్టపరమైన (లీగల్) సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన కొనుగోలుదారులను హెచ్చరించారు. బాధితుల ఫిర్యాదుతో ప్రస్తుతం పోలీసులు రంగప్రవేశం చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# చిలపల్లి దొంగతనం కేసులను ఛేదించిన మెదక్ పోలీసులు

**కోటి ముప్పై ఐదు లక్షల విలువైన బంగారం, వెండి వస్తువుల రికవరీ**
**విలువైన బంగారాన్ని బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవాలి**
**విశేషంగా కృషి చేసిన పోలీసు బృందాలకు రివార్డులు**
**మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్**







Medak: మెదక్ చిలపల్లిలో దోపిడీ కేసు ఛేదించిన పోలీసులు

పెద్ద శంకరంపేటమెదక్ జిల్లా పెద్దశంకరంపేట మండలం చిలపల్లి గ్రామంలో వరుసగా జరిగిన చోరీల కేసులను మెదక్ జిల్లా పోలీసులు అత్యంత వేగంగా ఛేదించి నిందితులను అరెస్ట్ చేశారని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ తెలిపారు. దొంగిలించబడిన భారీ మొత్తంలో బంగారం, వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. పూర్తి వివరాలను మీడియా సమావేశంలో వెల్లడిస్తూ.ఈ నెల 14వ తేదీ రాత్రి గ్రామంలోని తాళం వేసిన ఐదు ఇండ్లను లక్ష్యంగా చేసుకున్న దుండగులు తాళాలు పగలగొట్టి చోరీలకు పాల్పడ్డారు. సుమారు 109 తులాలు 9 గ్రాముల బంగారు ఆభరణాలు, రెండున్నర కిలోల వెండి వస్తువులు, రూ.19 వేల నగదు అపహరించారు. మరో ఇంట్లో మూడు తులాల బంగారం దొంగిలించారు. ఘటనపై కేసులు నమోదు చేసిన పోలీసులు దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సాంకేతిక ఆధారాలు, గూఢచారి సమాచారంతో నిందితులను గుర్తించి రామాయంపేట సమీపంలో చాకచక్యంగా పట్టుకున్నారు. నిందితుల వద్ద నుంచి 929.7 గ్రాముల బంగారం, 1.7 కిలోల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు జాదవ్ జైరాం నాయక్ అలియాస్ జెమ్లా నాయక్‌పై ఇప్పటికే పలు జిల్లాల్లో అనేక చోరీ కేసులు ఉన్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. శంకరంపేట-ఏ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఐదు కేసులతో పాటు కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో జరిగిన మరో 12 కేసులను కూడా నిందితుడు ఒప్పుకున్నాడు. మొత్తం 17 కేసుల్లో అతడు ప్రమేయం ఉన్నట్లు వెల్లడించారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉండగా వారిని త్వరలో అరెస్ట్ చేస్తామని ఎస్పీ తెలిపారు.నిందితులను వేగంగా పట్టుకున్నందుకు బాధితులు రాములు, మాణిక్ రెడ్డి జిల్లా ఎస్పీతో పాటు కేసు దర్యాప్తు చేసిన పోలీసు సిబ్బందిని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా బాధితుడు రాములు మాట్లాడుతూ తమ బంగారం మళ్లీ దొరుకుతుందని ఆశించలేదని, దొంగతనం జరిగినప్పటి నుంచి పోలీసులు అండగా నిలిచి ధైర్యం చెప్పారని తెలిపారు. రాత్రింబవళ్లు కష్టపడి కేసును ఛేదించిన పోలీసు శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. తమ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కేసులో విశేషంగా కృషి చేసిన ఐదు ప్రత్యేక బృందాల సిబ్బందికి రివార్డులు, నగదు పురస్కారాలు అందజేశారు. ప్రజలు ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే ముందు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, విలువైన బంగారాన్ని బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవాలని అవగాహన కల్పించారు. అత్యవసర సహాయం కోసం డయల్ 100ను సంప్రదించాలని పోలీసులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, సీఐలు రేణుక రెడ్డి, జార్జ్, సందీప్ రెడ్డి, ఎస్ఐలు శంకర్, ప్రవీణ్ రెడ్డి, పోచయ్య, సీసీఎస్ బృందం, ఐటీ కోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి నిరంతర కృషి ఫలితం..

**కొందుర్గు--పరిగి--లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు భూసేకరణకు రూ.587 కోట్లు...**








పరిగి డివిజన్ గత ఫిబ్రవరి నెలలో పరిగి మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన కొందుర్గు--పరిగి--లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ అనుమతులు త్వరలోనే మంజూరు చేస్తామని ప్రకటించారు.ఈ నేపథ్యంలో కొందుర్గు--పరిగి--లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌కు సంబంధించిన భూసేకరణ పనులపై పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి నీటిపారుదల,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని పలుమార్లు కలిసి మంత్రి దృష్టికి సుకెళ్లారు.ప్రాజెక్టు నిర్మాణాని కి అవసరమైన భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి గారిని ఎమ్మెల్యే టి ఆర్ ఆర్ కోరారు. నిన్న జరిగిన క్యాబినెట్ మీటింగ్ లో పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన కొందుర్గు--పరిగి--లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు భూ సేకరణ కొరకు రూ.587 కోట్లు నిధులు మంజూరు చేశారు.పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారి ప్రత్యేక కృషితోనే ఈ నిధులు మంజూరు య్యాయని నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# తరుగు లేకుండా తడిసిన ప్రతి గింజ కొనేదాకా పోరాటం

## : సిపిఐ నేతలు



**వనపర్తి జిల్లా ప్రతినిధి, 24 :**ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దాన్యం తడిచేందుకు అధికారులే బాధ్యులని, తడిసిన ప్రతి గింజ కొనేదాకా రైతుల పక్షాన పోరాడుతామని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్, సిపిఐ వనపర్తి పట్టణ కార్యదర్శి గోపాలకృష్ణ హెచ్చరించారు. ఆదివారం వనపర్తి మండలం చిట్యాల మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యాన్ని సిపిఐ బృందం పరిశీలించారు. రైతులతో మాట్లాడి ఇబ్బందులను తెలుసుకున్నారు. మార్కెట్లో 35 వేల బస్తాల ధాన్యం కాంటా వేసి లారీలు రాక నిల్వ ఉందని, సుమారు 6000 బస్తాల ధాన్యం ఇంకా తూకం వేయాల్సి ఉందన్నారు. శనివారం రాత్రి వర్షానికి వేల సంఖ్యలో ధాన్యం బస్తాలు తడిసాయని, కాంటావెయ్యని సుమారు 6000 బస్తాల ధాన్యం రాశుల కిందకు నీళ్లు వచ్చి తడిసి పాడయ్యాయన్నారు. 15 రోజుల క్రితమే 35,000 బస్తాలను తూకం వేసినా తరలించడంలో అధికారుల జాప్యం వల్లే అకాల వానకు వడ్లు తడిచాయని, అందుకు పూర్తిగా అధికారులే బాధ్యులన్నారు. తడిసిన ధాన్యం ప్రతి గింజ తరుగు లేకుండా కొనాల్సిందేనని, తరలింపులో అధికారులు రైతులకు నష్టం చేస్తామంటే సహించేది లేదన్నారు. మార్కెట్ యార్డు మైదానం పలుచోట్ల పల్లంగా ఉందని వర్షం వచ్చిన ప్రతిసారి నీరు నిలుస్తుంది అన్నారు. పల్లంలో ఉన్న సంచులే అధికంగా రాత్రి వర్షానికి తడిసాయి అన్నారు. మార్కెట్ యార్డ్ మైదానం సమాంతరం చేయాలని గత సంవత్సరం కూడా కోరామని, అయినా అధికారులు పట్టించుకోలేదన్నారు. చిట్యాల మార్కెట్ యార్డులో ఒకే చోట ఐదు కొనుగోలు కేంద్రాలు ఉన్నాయని వీటిని పిఎసిఎస్, ఐకెపి మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నాయన్నారు. కేంద్రాలకు స్థలాలు వేరువేరుగా లేకపోవడంతో రైతులు ఒకే చోట ధాన్యం పోస్తున్నారని, ధాన్యం కొనమంటే ఒకరిపై ఒకరు బాధ్యత నెట్టుకుంటూ రైతులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. కేంద్రానికి ధాన్యం తెచ్చిన రైతుల సీనియార్టీ పాటించాలన్నారు. మార్కెట్కు ధాన్యంతెచ్చిన రైతుల సీనియార్టీ జాబితాను సిద్ధం చేసి, సీనియార్టీ ప్రకారం ధాన్యం కాంటా వేయాలని వారు డిమాండ్ చేశారు. హమాలీలు నిర్వాహకులు తమకు ఇష్టమైన వారి ధాన్యం ఆలస్యంగా తెచ్చిన ముందుగా కాంటా వేస్తున్నారని రైతులు ఆరోపించారన్నారు. హమాలీల కొరత కూడా ఉందని, చీమనగుంటపల్లి తాండ రైతుల ధాన్యం ఈనెల మూడవ తేదీన 14% తేమ వచ్చిన ఇంతవరకు కాంటా వెయ్యలేదని, వారం రోజుల క్రితం తెచ్చిన ధాన్యం కాంటా వేశారని పలువురు రైతులు ఆరోపించాలన్నారు. మార్కెట్ యార్డులో తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లకు నీటి వసతి లేక దుర్వాసన వెదజల్లుతున్నట్లు, దీంతో మహిళలు ఇబ్బంది పడుతున్నారని, వాటిని వెంటనే బాగు చేయాలన్నారు. రైతుల సమస్యలు తీరే వరకు సిపిఐ పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు శేఖర్, వంశీ రైతులు పాల్గొన్నారు.

# ఏ.ఎన్.ఎం. నిరంజనమ్మ కు జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలో బంగారు పతకం




**నాగర్ కర్నూల్ జిల్లా ,మే24 :**నాగర్‌కర్నూలు జిల్లా తెలకపల్లి మండలంలోని ఆలేరు ఆరోగ్య ఉపకేంద్రంలో ఏ.ఎన్.ఎం.గా విధులు నిర్వహిస్తున్న అలువాల నిరంజనమ్మ 12వ నాగర్‌కర్నూలు జిల్లా స్థాయి పురుషులు,మహిళలు మరియు జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో ప్రతిభ కనబరిచి బంగారు మరియు వెండి పతకాలు సాధించారు.

ఈరోజు కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీల్లో మహిళల విభాగంలో డిస్కస్ త్రోలో వెండి పతకం,షాట్‌పుట్ త్రోలో బంగారు పతకం సాధించి వైద్య ఆరోగ్యశాఖ కు గర్వకారణంగా నిలిచారు.గతంలో కూడా అనేక పతకాలు సాధించిన నిరంజనమ్మ భవిష్యత్తులో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని మరింత ప్రతిభ కనబరుస్తారని తెలిపారు. నిరంజనమ్మ ఈ విజయాన్ని సాధించడం పట్ల బొప్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గుంపల్లి నాగేశ్వరి,గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి కుమార్ నాయక్,ఆమె భర్త జిలకరి శంకర్,గౌరెడ్డిపల్లి గ్రామస్తులు నిరంజనమ్మను అభినందిస్తూ రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచి అందరికీ మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# రహమత్‌నగర్‌లో ఆస్తి వివాదం.. న్యాయం కోసం హ్యూమన్ రైట్స్ కమిషన్ ఆశ్రయించిన బాధితుడు




**జూబ్లీహిల్స్ మే 24 :**యూసఫ్‌గూడ రహమత్‌నగర్‌కు చెందిన వెంకట రమణ తనకు జరిగిన ఆస్తి మోసం, వేధింపులపై న్యాయం కోరుతూ హ్యూమన్ రైట్స్ కమిషన్‌ను ఆశ్రయించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా మీడియా ముందు తన ఆవేదనను వ్యక్తం చేశారు.బాధితుడు వెంకట రమణ తెలిపిన వివరాల ప్రకారం.. 2019లో ఫణీంద్ర సింగ్ అనే వ్యక్తి వద్ద నుంచి భవనంలోని రెండో, మూడో అంతస్తులను కొనుగోలు చేశానని చెప్పారు. మొదట నోటరీ చేసి, రెండు నెలల్లో నేరుగా రిజిస్ట్రేషన్ చేస్తానని హామీ ఇచ్చిన ఫణీంద్ర సింగ్, తనకు కాకుండా మరొకరికి రిజిస్ట్రేషన్ చేశాడని ఆరోపించారు. ఈ వ్యవహారంపై కోర్టును ఆశ్రయించగా, అనంతరం మహీంద్ర సింగ్ అనే వ్యక్తి పేరుతో కూడా తనకు తెలియకుండా రిజిస్ట్రేషన్ జరిగిందని తెలిపారు.దీనిపై న్యాయస్థానంలో పోరాడగా, ఆ రిజిస్ట్రేషన్‌ను కోర్టు రద్దు చేసినట్లు వెంకట రమణ పేర్కొన్నారు. అయితే అక్కడితో సమస్య ముగియలేదని, తనకు విక్రయించిన ఫణీంద్ర సింగ్ మరో మహిళకు కూడా తాను నివసిస్తున్న అంతస్తులను విక్రయించాడని ఆరోపించారు.ఆ మహిళ తన తల్లి ఇంట్లో అద్దెకు ఉంటున్నట్లు చెప్పి ఇంట్లోకి ప్రవేశించడంతో పాటు, తన పేరుమీద ఉన్న నీటి కనెక్షన్, విద్యుత్ మీటర్ రద్దు చేయడానికి ప్రయత్నాలు చేసిందని వెంకట రమణ ఆరోపించారు. ఈ ఘటనపై మధురానగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.గత కొంతకాలంగా ఆ మహిళ తనను, తన కుటుంబాన్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని వాపోయిన వెంకట రమణ, స్థానికంగా న్యాయం జరగకపోవడంతో హ్యూమన్ రైట్స్ కమిషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వచ్చినట్లు మీడియా ముందు వెల్లడించారు. ఈ వ్యవహారంలో అధికారులు స్పందించి న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా టిపిసిసి ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ గౌడ్ జన్మదిన వేడుకలు



**గంభీరావుపేట :** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో టిపిసిసి ఎమ్మెల్సీబొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ టి పి సి సి రథసారథి మహేష్ గౌడ్ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల పక్షాన శుభాకాంక్షలు తెలుపుతూ మహేష్ గౌడ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు పొంది రాష్ట్రానికి దేశానికి సేవలందించాలని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ దేశంలోనే రైజింగ్ తెలంగాణగా ముందుకు తీసుకు వెళుతున్న సీఎం రేవంత్ రెడ్డి. అని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రాజు వీర్. ఇంద్రమ్మ కమిటీ సభ్యులు వెంకటి.లక్కం నాంపల్లి. మేడ భాస్కర్. గుర్రం రాజు గౌడ్. ఓరుగంటి నర్సింలు .ఏఎంసి డైరెక్టర్లు ప్రభాకర్. ఆజాం. నాయకులు ఎలుక రాజు అక్క పెల్లి బాలయ్య శేఖర్ రాగుల మహేందర్ శనిగరపు శంకర్ నరేష్ లక్కం బాబు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నీటిపారుదల ప్రాజెక్టులపై సమీక్ష సమావేశం



**నాగర్ కర్నూల్ జిల్లా ,మే24 :**సోమవారం ఉదయం 9 గంటలకు నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ ఐడీఓసీ సమావేశ మందిరంలో నాగర్‌కర్నూల్ పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని నీటిపారుదల ప్రాజెక్టులపై కీలక సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ తెలిపారు. సమావేశానికి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ,రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక,సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర పాడి పరిశ్రమ,క్రీడలు,యువజన శాఖల మంత్రి వాకిటి శ్రీహరి,పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి,ఎమ్మెల్సీలు,నాగర్‌కర్నూల్,వనపర్తి, జోగులాంబ గద్వాల్ జిల్లాల ఎమ్మెల్యేలు హాజరుకానున్నారు.సమావేశంలో నాగర్‌కర్నూల్ పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన నీటిపారుదల ప్రాజెక్టుల ప్రస్తుత స్థితి,పనుల పురోగతి,భూసేకరణ సమస్యలు,పెండింగ్ పనులు,పునరావాస అంశాలు తదితర విషయాలపై సమగ్ర సమీక్ష నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అభివృద్ధి పనులు వేగవంతం చేయడం ప్రాజెక్టుల అమలులో ఉన్న అడ్డంకులను తొలగించడం రైతులకు సాగునీటి అందుబాటును మెరుగుపరచడం వంటి అంశాలపై కూడా చర్చించనున్నట్లు పేర్కొన్నారు.అలాగే వనపర్తి మరియు జోగులాంబ గద్వాల్ జిల్లాల కలెక్టర్లు,నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు కూడా ఈ సమావేశానికి హాజరై సంబంధిత ప్రాజెక్టుల పురోగతిపై వివరాలు సమర్పించనున్నారని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో గడ్డి కట్టలు,మోటార్లు కేబుల్ దగ్ధం



**గంభీరావుపేట / :** గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ ప్రధాన రహదారి సిద్దిపేట కామారెడ్డి రోడ్డుపై విద్యుత్ తీగలు లూజుగా ఉన్న వైర్లను సవరించాలంటూ రైతులు రోడ్డు పై బైఠాయించి సెస్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు, ముస్తఫా నగర్ గ్రామ పంట పొలాల్లో 11 కెవి విద్యుత్ తీగలు షార్ట్ సర్క్యూట్ వల్ల, పంట పొలాలలో వ్యవసాయ మోటార్లు వైర్లు, పశుగాసం, దగ్ధమయ్యాయని మేము ఎవరు చూడ కపోతే పెద్ద మొత్తంలో ప్రమాదం జరిగేదని వారు తెలిపారు, గత సంవత్సరాలుగా చాలాసార్లు విద్యుత్ అధికారులకు చేతికందినంత దగ్గరలో 11 కేవీ వైర్ ఉన్నాయని విన్నవించుకున్న పట్టించుకోవడం పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే చర్యలు చేపట్టాలని రైతులు కోరారు, అగ్నికి దద్దమైన వాటికి నష్టపరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేశారు, ధర్నా వద్దకు పోలీసులు చేరుకొని విద్యుత్ అధికారులకు ఫోన్ చేసి మాట్లాడి రెండు మూడు రోజుల్లో లూజ్ వైర్లు సవరిస్తామని తెలపడంతో రైతులు ధర్నా విరవింప చేశారు.ఈ కార్యక్రమంలో చిలుక, స్వామి, రాజు,అనిల్, చిలుక నందం, రంజిత్, దినేష్ రెడ్డి, చిలుక సతీశ్, సత్తయ్య, చిలుక స్వామి, పిల్లి వెంకట్, చేరి పల్లి లింగం, పిల్లి మహేష్, ముత్యాల రాజిరెడ్డి,పాల్గొన్నారు.


# అకాల వర్షాలతో రైతులు అధైర్య పడొద్దు

- ధాన్యం తరలించడానికి లారీల కొరత లేకుండా చూడాలి
- ఆదర్శ్ సురభి, జిల్లా కలెక్టర్



**వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 24 :**అకాల వర్షాలతో తడిసిన ధాన్యం పట్ల రైతులు చెందవద్దని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి రైతులకు భరోసా ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ఆదివారం అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ తో కలిసి పెద్దగూడెంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. కొనుగోలు రిజిస్టర్లను పరిశీలించిన కలెక్టర్ ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేయడం జరిగింది, ఇంకా ఎంత ధాన్యం మిగిలి ఉంది అనే వివరాలను పరిశీలించారు. ఇంకా 11 వేల బస్తాల ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సి ఉందని కొనుగోలు కేంద్రం ఇంచార్జి బదులిచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ వర్షం కారణంగా రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా అధికారులు తక్షణ రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వరి ధాన్యం తరలించడానికి లారీల కొరత లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేసి వేగంగా కేటాయించిన మిల్లు లేదా గోడౌన్ కు తరలించాలని సూచించారు. ఆకస్మిక వర్షాలు నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, ధాన్యం తడవకుండా టార్పాలిన్లు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. తడిసిన ధాన్యం విషయంలో నిబంధనల ప్రకారం రైతులకు నష్టం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అకాల వర్షాల వల్ల రైతులు అధైర్యపడాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం రైతుల పక్షాన ఉంటుందని, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల అధికారులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# పంటపొలాల్లో గడ్డిని తగలబెట్టవద్దు... రాయపోల్ ఎస్సై మానస



**రాయపోల్, కానుక దినపత్రిక 24 మే :**పంట కోసిన తర్వాత పంట పొలాల్లో రైతులు ఎట్టి పరిస్థితుల్లో గడ్డిని అంటిపెట్టకూడదని రాయపోలు ఎస్ ఐ కుంచం మానస రైతు సోదరులకు విజ్ఞప్తి చేశారు. పంట కోత అనంతరం మిగిలిపోయే పంట అవశేషాలు, చెత్త, పోలాల్లోని ఎండిన గడ్డి తగలబెట్టవద్దు. పంట అవశేషాలను తగలబెట్టడం వల్ల భూమి సారవంతత తగ్గిపోవడంతో పాటు నేలలో ఉండే ఉపయోగకరమైన సూక్ష్మజీవులు, పురుగులు నశిస్తాయి. దీని వల్ల భవిష్యత్తులో పంట దిగుబడులు తగ్గే అవకాశం ఉంటుంది. అగ్ని వేగంగా వ్యాపించి సమీపంలోని ఇళ్ళు, గడ్డి వాములు, విద్యుత్ తీగలు మరియు ఇతర ఆస్తులకు నష్టం కలిగించే ప్రమాదం ఉంది. కాబట్టి రైతులు పంట అవశేషాలను కాల్చకుండా వాటిని ఎరువుగా లేదా కంపోస్టుగా వినియోగించుకోవాలని సూచించబడుతోంది. పర్యావరణ పరిరక్షణ మరియు భూమి సారాన్ని కాపాడటం ప్రతి రైతు బాధ్యత. అందరూ సహకరించి పంట అవశేషాల దహనాన్ని పూర్తిగా నివారించండి. ఇటువంటి పంట అవశేషాల దహనం ఎక్కడైనా గమనించినట్లయితే వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు...

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో గడ్డి కట్టలు,మోటార్లు కేబుల్ దగ్ధం

**గంభీరావుపేట :** మండలం ముస్తఫా నగర్ ప్రధాన రహదారి సిద్దిపేట కామారెడ్డి రోడ్డుపై విద్యుత్ తీగలు లూజుగా ఉన్న వైర్లను సవరించాలంటూ రైతులు రోడ్డు పై బైఠాయించి సెస్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు, ముస్తఫా నగర్ గ్రామ పంట పొలాల్లో 11 కెవి విద్యుత్ తీగలు షార్ట్ సర్క్యూట్ వల్ల, పంట పొలాలలో వ్యవసాయ మోటార్లు వైర్లు, పశుగాసం, దగ్ధమయ్యాయని మేము ఎవరు చూడకపోతే పెద్ద మొత్తంలో ప్రమాదం జరిగేదని వారు తెలిపారు, గత సంవత్సరాలుగా చాలాసార్లు విద్యుత్ అధికారులకు చేతికందినంత దగ్గరలో 11 కేవీ వైర్ ఉన్నాయని విన్నవించుకున్న పట్టించుకోవడం పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే చర్యలు చేపట్టాలని రైతులు కోరారు, అగ్నికి దద్దమైన వాటికి నష్టపరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేశారు, ధర్నా వద్దకు పోలీసులు చేరుకొని విద్యుత్ అధికారులకు ఫోన్ చేసి మాట్లాడి రెండు మూడు రోజుల్లో లూజ్ వైర్లు సవరిస్తామని తెలపడంతో రైతులు ధర్నా విరవింప చేశారు.ఈ కార్యక్రమంలో చిలుక, స్వామి, రాజు,అనిల్, చిలుక నందం, రంజిత్, దినేష్ రెడ్డి, చిలుక సతీశ్, సత్తయ్య, చిలుక స్వామి, పిల్లి వెంకట్, చేరి పల్లి లింగం, పిల్లి మహేష్, ముత్యాల రాజిరెడ్డి,పాల్గొన్నారు

# "సంకల్ప యాత్ర" 18వ రోజు "గడప గడపకు భారతీయ జనతా పార్టీ"

- కుత్బుల్లాపూర్ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సేల్ కో కన్వీనర్ గాజులరామారం డివిజన్ మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి




**కుత్బుల్లాపూర్ :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ పరిధిలో బాలాజీ లేఔట్ లో 18వ రోజు గాజులరామారం డివిజన్ మాజీ కార్పొరేటర్ బిజెపి స్టేట్ మున్సిపల్ సెల్ కో కన్వీనర్ రావుల శేషగిరి గారు చేపట్టిన సంకల్పయాత్ర గడపగడపకు బిజెపి కార్యక్రమంలో' భాగంగా భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించి ప్రతి ఇంటినీ సందర్శించి, కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ప్రజల ఆశీస్సులు, మోదీ గారి పాలనపై వారి నమ్మకం అద్భుతం!" ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సాయి నాథ్ నేత, మురళి కృష్ణ, రావుల రాజు, రావుల రాజు, బాలాజీ లేఔట్ కమిటీ సభ్యులు అరుణ్ కృష్ణ, రాజ్ కుమార్, రామాచారి, పాండు స్వామి కృష్ణమోహన్, పి శ్రీనివాసరావు, దామోదర్, సరోజినీ, భాస్కర్ ,జగదీష్ గురు స్వామి, తిరుపతి, ధలరాజ్, రమేష్ బాబు, మంజునాథ్ ,అప్పయ్య, కార్తీక్, కోటిరెడ్డి ,గురువయ్య, రాజీవ్, వరాల మహేష్ ,సందీప్, సాయికిరణ్, యాదిరెడ్డి, శ్రీనివాసరావు, అఖిల్ సాయి, చోలేశ్వర్ తదితర నాయకులు కాలనీవాసులు పాల్గొన్నారు

## ఐపీఎల్ విజేతకే కాదు.. రన్నరప్‌తోపాటు ఆ జట్లపైనా కాసుల వర్షం..!





క్రికెట్ వర్గాల సమాచారం ప్రకారం.. ఈసారి ఐపీఎల్ ప్రైజ్ పూల్‌ను బీసీసీఐ మరింత భారీగా పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. మునుపటి సీజన్ల ట్రెండ్‌ను పరిశీలిస్తే, ఈసారి ఐపీఎల్ 2026 ఛాంపియన్‌గా నిలిచే జట్టుకు కనీసం రూ. 20 కోట్ల భారీ బహుమతి లభించడం ఖాయంగా కనిపిస్తోంది. అలాగే ఫైనల్ చేరి తృటిలో టైటిల్ చేజార్చుకునే రన్నరప్ జట్టుకు దాదాపు రూ. 13 కోట్లు దక్కనున్నాయి.టాప్-2 జట్లతో పాటు ప్లేఆఫ్స్ చేరిన మిగిలిన రెండు జట్లకు కూడా భారీగానే ముట్టనుంది. పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో నిలిచే జట్టుకు రూ. 7 కోట్లు, నాలుగో స్థానంలో నిలిచే జట్టుకు రూ. 6.5 కోట్ల ప్రైజ్ మనీ లభిస్తుంది.2008 నుంచి 2026 వరకు.. ఎంత మార్పు..!2008లో ఐపీఎల్ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు ఈ లీగ్ బ్రాండ్ వాల్యూ వేల రెట్లు పెరిగింది. తొలి సీజన్‌లో విజేతగా నిలిచిన రాజస్థాన్ రాయల్స్ జట్టుకు లభించిన ప్రైజ్ మనీ కేవలం రూ. 4.8 కోట్లు మాత్రమే. ఆ తర్వాత 2010లో దీనిని రూ. 10 కోట్లకు, 2014లో రూ. 15 కోట్లకు, 2018లో రూ. 20 కోట్లకు పెంచారు. గత కొన్ని సీజన్లుగా మొత్తం ప్రైజ్ పూల్ దాదాపు రూ. 45 కోట్లకు పైగా ఉంటోంది. ఈసారి ఫ్రాంచైజీల వాల్యూ ఆకాశాన్ని తాకడంతో బీసీసీఐ ఈ మొత్తాన్ని మరింత పెంచే అవకాశం ఉంది.ఈ లీగ్‌లో కేవలం టాప్-4 జట్లకు మాత్రమే కాకుండా, పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో నిలిచే 10వ జట్టుకు కూడా కోట్ల రూపాయలు లభిస్తాయి. లీగ్ స్టేజ్ సమయంలో ప్రతి మ్యాచ్ గెలిచినందుకు జట్లకు నిర్దిష్ట మొత్తం అందుతుంది. దీనివల్ల ఏ జట్టు కూడా ఖాళీ చేతులతో ఇంటికి వెళ్లదు. వీటితో పాటు ఆరెంజ్ క్యాప్, పర్పుల్ క్యాప్, ఎమర్జింగ్ ప్లేయర్, మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్ (వీఫూ) వంటి వ్యక్తిగత అవార్డులు గెలుచుకునే ఆటగాళ్లకు కూడా లక్షల రూపాయల నగదు బహుమతులు అందనున్నాయి.ఈ ప్రైజ్ మనీ డబ్బులు ఆటగాళ్లకు ఎలా అందుతాయి?చాలా మంది క్రికెట్ అభిమానులు ఈ ప్రైజ్ మనీ మొత్తం నేరుగా ఆటగాళ్ల బ్యాంక్ ఖాతాల్లోకి వెళ్తుందని అనుకుంటారు. కానీ నిబంధనల ప్రకారం.. బీసీసీఐ ఇచ్చే ఈ బహుమతి డబ్బు నేరుగా ఆయా ఫ్రాంచైజీల ఖాతాల్లోకి వెళ్తుంది. ఆ తర్వాత ఫ్రాంచైజీ యాజమాన్యం ఈ డబ్బును పంపిణీ చేస్తుంది. సాధారణంగా ఎక్కువ భాగాన్ని ఆటగాళ్లకు, సపోర్ట్ స్టాఫ్‌కు బోనస్ రూపంలో ఇస్తారు. అయితే ఏ ఆటగాడికి ఎంత డబ్బు ఇవ్వాలనే తుది నిర్ణయం పూర్తిగా ఫ్రాంచైజీ మేనేజ్‌మెంట్‌పైనే ఆధారపడి ఉంటుంది.ఐపీఎల్ 2026 సీజన్ కేవలం క్రికెట్ పరంగానే కాకుండా, ఆర్థికంగా కూడా ఇప్పటివరకు జరిగిన అన్ని సీజన్ల కంటే అతిపెద్దదిగా నిలవబోతోంది. మైదానంలో ఆటగాళ్లు చూపే ప్రతిభకు తగినట్లుగానే వారిపై కాసుల వర్షం కురవడం ఖాయం.

## సిడి ప్రియులకు స్వల్ప ఊరట



ప్రపంచవ్యాప్తంగా బంగారం ధరలను లండన్ బులియన్ మార్కెట్ అసోసియేషన్ నిర్ణయిస్తుంది. అక్కడ జరిగే ట్రేడింగ్ ఆధారంగా ప్రపంచ దేశాల్లో ధరలు మారుతుంటాయి. అంతర్జాతీయ మార్కెట్లో బంగారం వ్యాపారం అమెరికన్ డాలర్లలో జరుగుతుంది. డాలర్ విలువ బలపడితే బంగారం ధరలు తగ్గుతాయి, డాలర్ విలువ తగ్గితే బంగారం ధరలు పెరుగుతాయి. కాబట్టి ప్రతిరోజూ బంగారం, వెండి ధరల్లో మార్పులు జరుగుతూ ఉంటాయి. గత కొన్ని రోజులు వరుసగా పెరుగుతూ వచ్చిన బంగారం ధరలు మూడ్రోజులుగా తగ్గుముఖం పట్టాయి. ఆదివారం ఉదయం 6 గంటలకు దేశీయ మార్కె ట్‌లో బంగారం ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి.మే 24 ఆదివారం ఉదయం 6 గంటలకు దేశీయ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర రూ.1,59,060గా ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర రూ.1,45,800 వద్ద కొనసాగుతుంది. ఇక 18 క్యారెట్ల బంగారం ధర రూ. 1,19,290 వద్ద ట్రేడవుతుంది. ఇక దేశీయ మార్కెట్‌లో కేజీ వెండి ధర రూ.2,85,000 వద్ద కొనసాగుతుంది. దాదాపు శనివారం కూడా ఇవే రేట్లు ఉన్నాయి. అంటే నిన్నతో పోల్చుకుంటే ఇవాళ రేట్లలో ఎలాంటి పెరుగుదల లేదు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల సహా దేశీయ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు స్థిరంగానే ఉన్నాయి. దేశ వ్యాప్తంగా ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఇలాహైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,59,060 వద్ద ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,45,800 వద్ద ట్రేడవుతోంది.ఇక దేశ రాలాంటి పెరుగుదల లేదు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల సహా దేశీయ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు స్థిరంగానే ఉన్నాయి.దేశ వ్యాప్తంగా ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఇలాహైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10జధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,59,210 వద్ద ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,45,950 వద్ద ట్రేడవుతోంది.ఇక ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరరూ.1,59,060 వద్ద ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,45,800వద్ద ట్రేడవుతోంది.
బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,59,060 వద్ద ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,45,800 వద్ద ట్రేడవుతోంది.
చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,60,690 వద్ద ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,47,300 వద్ద ట్రేడవుతోంది.కోల్‌కతాలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,59,060 వద్ద ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,45,800 వద్ద ట్రేడవుతోంది.కేరళలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,59,060 వద్ద ఉండగా, అదే 22 10 ల ధర రూ.1,45,800 వద్ద ట్రేడవుతోంది.

## కావ్య మారన్, అనిరుధ్ పెళ్లి.. వీరిద్దరి ఆస్తుల విలువ ఎంతో తెలిస్తే అవాక్కే..



ఐపీఎల్ 2026 సీజన్ లీగ్ దశ ముగింపునకు వచ్చేసరికి మైదానంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆటతీరుతో పాటు, ఆ జట్టు యజమాని కావ్య మారన్ వ్యక్తిగత జీవితంపై కూడా పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. కోలీవుడ్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్‌తో ఆమె పెళ్లి పీటలెక్కబోతోందని, స్పెయిన్‌లో వివాహం, చెన్నైలో ఘనంగా విందు ఏర్పాటు చేయనున్నారని నెట్టింట కొన్ని వార్తలు వైరల్ అవుతున్నాయి. అయితే, గతంలో ఇలాంటి పుకార్లపై అనిరుధ్ స్పందిస్తూ “పెళ్లా? నవ్వకండి బాబోయ్.. దయచేసి పుకార్లను నమ్మకండి” అని కొట్టిపారేశారు. తాజాగా మళ్లీ ఈ వార్తలు తెరపైకి రావడంతో, వీరిద్దరి ఆర్థిక బలాబలాలు, ఆస్తుల పోలికపై అభిమానులు ఆరా తీస్తున్నారు.సన్‌రైజర్స్ బాస్ కావ్య మారన్ ఆస్తుల విలువ..సన్ నెట్‌వర్క్ అధినేత కళానిధి మారన్ ఏకైక కుమార్తె అయిన కావ్య మారన్, వ్యాపార రంగంలో తనదైన ముద్ర వేస్తున్నారు. ప్రస్తుతం సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు సీఈఓగా వ్యవహరిస్తూ, ఫ్రాంచైజీ విలువను మూడు వేల కోట్ల రూపాయల పైచిలుకు చేర్చారు.సన్ టీవీ నెట్‌వర్క్ బోర్డులో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న కావ్య మారన్ వ్యక్తిగత ఆస్తుల విలువ సుమారు రూ. 400 కోట్ల నుంచి రూ. 500 కోట్ల వరకు ఉంటుందని అంచనా. కేవలం సన్ గ్రూప్ నుంచి ఆమె అందుకునే వార్షిక వేతనం, డివిడెండ్లు, ఐపీఎల్ ఫ్రాంచైజీ వాటాల ద్వారా ఈ సంపాదన వస్తోంది. ఇక ఆమె కుటుంబ మొత్తం ఆస్తి విలువ దాదాపు రూ. 19,000 కోట్ల పైమాటే. చెన్నైలో రూ. 100 కోట్ల విలువైన విలాసవంతమైన భవనంతో పాటు రేంజ్ రోవర్, మెర్సిడెస్ జీ-వాగన్ వంటి ఖరీదైన కార్లు ఆమె సొంతం.

రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ సంపాదన ఎంత?

మరోవైపు, దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమలోనే కాకుండా బాలీవుడ్‌లోనూ అత్యధిక పారితోషికం తీసుకుంటున్న సంగీత దర్శకుడిగా అనిరుధ్ రవిచందర్ రికార్డు సృష్టిస్తున్నారు. రజనీకాంత్, కమల్ హాసన్, ఎన్టీఆర్ వంటి స్టార్ హీరోల సినిమాలకు సంగీతాన్ని అందిస్తున్నా బ్లాక్‌బస్టర్ హిట్లు ఇస్తున్నారు. ఇటీవల ఒక సినిమాకు ఏకంగా రూ. 25 కోట్ల పారితోషికం డిమాండ్ చేస్తున్నట్లు చిత్ర పరిశ్రమలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం అనిరుధ్ వ్యక్తిగత ఆస్తుల విలువ దాదాపు రూ. 50 కోట్ల వరకు ఉంటుందని సమాచారం. సినిమాలు, భారీ లైవ్ కాన్సర్ట్‌లు,

## గ్యాస్ వినియోగదారులకు బిగ్ అలర్ట్.. జూన్ 30లోగా ఇది చేయకపోతే సబ్సిడీ బంద్.




దేశవ్యాప్తంగా ఉన్న ఎల్పీజీ గ్యాస్ వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం, గ్యాస్ పంపిణీ సంస్థలు కీలక అలర్ట్ జారీ చేశాయి. సాధారణ ఎల్పీజీ సిలిండర్ వాడుతున్న వారైనా లేదా ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద రాయితీ పొందుతున్న వారైనా... వెంటనే అలర్ట్ అవ్వాల్సిన సమయం వచ్చింది. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ఒక చిన్న పని పూర్తి చేయకపోతే, మీ గ్యాస్ సబ్సిడీ శాశ్వతంగా నిలిచిపోయే ప్రమాదం ఉంది. అంతేకాదు మీ గ్యాస్ సిలిండర్ బుకింగ్ సేవలకు కూడా అంతరాయం కలగవచ్చు. గ్యాస్ సిలిండర్లపై సబ్సిడీని కొనసాగించడానికి ఇ-కేవైసీని తప్పనిసరి చేసినట్లు ఎల్పీజీ పంపిణీదారులు స్పష్టం చేశారు. నకిలీ కనెక్షన్లను అరికట్టడానికి, అర్హులైన వారికే సబ్సిడీ అందించడానికి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. మీ ఇ-కేవైసీ ని అప్‌డేట్ చేయడానికి జూన్ 30ని చివరి తేదీగా నిర్ణయించారు. కాబట్టి వినియోగదారులు ఆఖరి నిమిషం వరకు ఆగకుండా, అంతకంటే ముందే ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవడం ఉత్తమం.విధానం 1: గ్యాస్ కంపెనీ అధికారిక యాప్ ద్వారామీ గ్యాస్ కంపెనీ అధికారిక మొబైల్ యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్ నుండి డౌన్‌లోడ్ చేసుకోండి.మీ గ్యాస్ కనెక్షన్‌కు లింక్ అయి ఉన్న మొబైల్ నంబర్‌తో లాగిన్ అవ్వండి.యాప్‌లోని వీఎ్రాతీశటఅశ్రీవ ఆప్షన్‌పై క్లిక్ చేయండి.అక్కడ మీకు న్యూా+ వివరాల క్రింద వ-ఖ్‌జ ఆప్షన్ కనిపిస్తుంది. నిబంధనలు, షరతులను చదివి.. అంగీకరిస్తున్నాను పై క్లిక్ చేయండి.ఇప్పుడు మీ రిజిస్టర్డ్ మొబైల్‌కు వచ్చే న్యూా ద్వారా లేదా ఫేస్ స్కాన్ ద్వారా మీ గుర్తింపును ధృవీకరించి, సబ్మిట్ చేయండి.మీ వ-ఖ్‌జ 24 నుండి 48 గంటలలోపు అప్‌డేట్ అవుతుంది. విధానం 2: ఉమాంగ్ యాప్ ద్వారాఒకవేళ మీ గ్యాస్ కంపెనీకి ప్రత్యేక యాప్ లేకపోయినా, లేదా అందులో సాంకేతిక సమస్యలు వచ్చినా ప్రభుత్వ అధికారిక ఉమాంగ్ యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు:
మీ ఆధార్ వివరాలు ఎంటర్ చేసి, న్యూా లేదా బయోమెట్రిక్ ప్రక్రియను పూర్తి చేయండి.
ఆన్‌లైన్‌లో ఇ-కేవైసీ చేసేటప్పుడు ఫేస్ అథెంటికేషన్ కోసం గూగుల్ ప్లే స్టోర్ నుండి ప్రభుత్వ అధికారిక ాఖుఇవ్ఞుఖుతీఖీుఎవ=ఎ యాప్‌ను కూడా డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ మీ ఆధార్ కార్డుకు మొబైల్ నంబర్ లింక్ లేకపోతే మాత్రం, మీరు నేరుగా మీ గ్యాస్ ఏజెన్సీకి వెళ్లి బయోమెట్రిక్ ద్వారా

## ఇది రా రోహిత్ అంటే.. లేడీ ఫ్యాన్‌కి సారీ చెబుతూ వీడియో..



ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ముంబై ఇండియన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్ల మధ్య ఈడెన్ గార్డెన్స్ వేదికగా మ్యాచ్ జరిగింది. ఈ సందర్భంగా ముంబై జట్టు బస చేసిన హోటల్ వెలుపల తమ అభిమాన ఆటగాడు రోహిత్ శర్మను ఒక్కసారైనా చూడాలని, సెల్ఫీ దిగాలని వందలాది మంది అభిమానులు గుమిగూడారు. ఆ రద్దీలో ఓ ఫ్యాన్ గర్ల్ చాలా సేపటి నుంచి నిలబడి ఎదురుచూసింది. అయితే, విపరీతమైన జనం, భద్రతా కారణాల దృష్ట్యా రోహిత్ ఆమెను గమనించకుండానే ముందుకు సాగిపోయాడు.ఆ క్షణంలో తన ఆరాధ్య దైవాన్ని కలిసే సువర్ణావకాశాన్ని కోల్పోయానని సదరు యువతి తీవ్ర ఆవేదనకు గురైంది. హోటల్ కారిడార్‌లోనే కన్నీళ్లు పెట్టుకుంటూ, తన బాధను వ్యక్తం చేసిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. రోహిత్‌ను కలవలేకపోయాననే బాధ ఆమె ముఖంలో స్పష్టంగా కనిపించింది.
అభిమాని కోసం ప్రత్యేక వీడియో పంపిన రోహిత్ శర్మ..సాధారణంగా ఎంత పెద్ద స్టార్ ఆటగాడైనా ఇలాంటి చిన్న చిన్న సంఘటనలను పెద్దగా పట్టించుకోరు. కానీ రోహిత్ శర్మ మనసు చాలా పెద్దదని ఈ ఘటనతో మరోసారి రుజువైంది. సామాజిక మాధ్యమాల్లో ఆ యువతి ఏడుస్తున్న వీడియోను చూసిన వెంటనే రోహిత్ స్పందించాడు. ఆమె బాధను అర్థం చేసుకుని, నేరుగా ఒక భావోద్వేగ భరితమైన వీడియో సందేశాన్ని విడుదల చేశాడు. ఆ వీడియోలో రోహిత్ చూపించిన సానుకూలత నెటిజన్ల మనసులను గెలుచుకుంది.“నన్ను క్షమించు.. ఆ సమయంలో ఈడెన్ గార్డెన్స్‌లో నిన్ను కలవలేకపోయాను. నేను నీ వీడియోను చూశాను. మైదానం వెలుపల, హోటల్ వద్ద కొన్నిసార్లు విపరీతమైన రద్దీ, గందరగోళం, పెద్దగా శబ్దాలు ఉంటాయి. అందుకే నా దృష్టి నీపై పడలేదు. కానీ నేను నీకు మాట ఇస్తున్నాను, వచ్చేసారి నేను ఎప్పుడు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌కు వచ్చినా ఖచ్చితంగా నిన్ను కలిసి తీరుతాను” అని రోహిత్ శర్మ ఆ వీడియోలో ఎంతో వినమ్రంగా మాట్లాడాడు.నెట్టింట హిట్‌మ్యాన్‌పై ప్రశంసల జల్లు.ఒక అంతర్జాతీయ స్థాయి ఆటగాడు, కోట్లాది మంది అభిమానులు ఉన్న వ్యక్తి.. కేవలం ఒక సాధారణ అభిమాని కన్నీళ్ల కోసం ప్రత్యేకంగా సమయం కేటాయించి, క్షమాపణలు కోరడం సాధారణ విషయం కాదు. రోహిత్ శర్మ చేసిన ఈ అద్భుతమైన పనికి క్రికెట్ ప్రపంచం ఫిదా అవుతోంది. “అందుకే నిన్ను అందరూ హిట్‌మ్యాన్ అని, ఒక మంచి నాయకుడని పిలుస్తారు” అంటూ అభిమానులు సామాజిక మాధ్యమాల్లో కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. ఆ యువతి కన్నీళ్లను తుడిచేలా రోహిత్ ఇచ్చిన ఈ హామీ ఆమె జీవితంలో ఒక మధుర జ్ఞాపకంగా నిలిచిపోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.
ఆటగాళ్లకు అసలైన బలం అభిమానులే అని రోహిత్ శర్మ ఈ చర్య ద్వారా నిరూపించారు. ఐపీఎల్ మ్యాచ్‌ల ఒత్తిడిలోనూ తనను ప్రాణంగా భావించే అభిమానుల ఎమోషన్స్‌కు విలువ ఇవ్వడం రోహిత్ గొప్పతనానికి నిదర్శనం. వచ్చేసారి ఈడెన్ గార్డెన్స్‌లో ఈ అభిమానికి, హిట్‌మ్యాన్‌కు మధ్య జరిగే ఆ అద్భుతమైన భేటీ కోసం ఇప్పుడు క్రికెట్ ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురుచూస్తోంది.

## పెరుగుతున్న పెట్రోల్ ధరలు.. జీఎస్టీ విధిస్తే లీటర్ ఎంతకు వస్తుందో తెలుసా..?




మరోసారి వాహనదారులకు షాకిచ్చాయి చమురు కంపెనీలు. పెట్రోల్, డీజిల్ ధరలు మళ్లీ పెరిగాయి. గత ఐదు రోజుల్లో ధరలు పెరగడం ఇది రెండోసారి. పెట్రోల్ ధర 86 పైసలు, డీజిల్ ధర 83 పైసలు పెరిగాయి. ఇటీవల లీటర్ పెట్రోల్, డీజిల్‌పై 3 రూపాయల చొప్పున పెంచిన కేంద్రం.. తాజాగా మంగళవారం మరోసారి పెంచుతూ నిర్ణయం తీసుకుంది కేంద్రం. అయితే కేవలం నాలుగు రోజుల్లోనే మరోసారి పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం వాహనదారులను ఆందోళన కలిగిస్తోంది.పశ్చిమ ఆసియా సంఘర్షణ కారణంగా కీలకమైన సముద్ర వాణిజ్య మార్గమైన హోర్ముజ్ జలసంధి దిగ్బంధనానికి గురై, ప్రపంచం ఇంధన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న తరుణంలో మరింత ఇబ్బందిగా మారిపోయింది.ఈ ఏడాది ఫిబ్రవరి 28న ప్రారంభమైన అమెరికా-ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం నేపథ్యంలో బ్రెంట్ చమురు ధరలు రికార్డు స్థాయిలో ఉన్నాయి. ఈ ప్రాంతంలో దీర్ఘకాలిక కాల్పుల విరమణ కోసం అమెరికా, ఇరాన్‌లు మధ్యవర్తిత్వం వహించడానికి ప్రయత్నిస్తున్నందున, బ్రెంట్ చమురు ధర బ్యారెల్‌కు 100 డాలర్లకు పైగా కొనసాగుతోంది.బియ్యంకు పురుగు పడుతుందా? పురుగులు పోవడానికి వంటింటి ఈజీ టిప్స్!యుద్ధ పరిధి విస్తరించడంతో ప్రధాన ఇంధన సరఫరాదారులుగా ఉన్న పశ్చిమ ఆసియా దేశాలు కూడా దాని పరిధిలోకి వచ్చాయి. అయితే, ఇంధన కొరత లేదని, తమ వద్ద తగినంత ఇంధన లవాదిస్తూనే ఉంది.మే 12న కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్త అంతరాయాలు, పెరుగుతున్న ముడి చమురు ధరలు ఉన్నప్పటికీ, భారతదేశం స్థిరమైన ఇంధన ధరలను మరియు నిరంతర ఇంధన సరఫరాలను నిర్ధారించిందని, అదే సమయంలో పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి దేశీయ ఎల్‌పిజి ఉత్పత్తిని గణనీయంగా పెంచిందని అన్నారు.



## పెద్ది రిలీజ్ ఆపాలని చూస్తున్నారు.. ఆమరణ నిరహార దీక్ష చేస్తా

మెగా ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా పెద్ది. తొలి చిత్రం ఉప్పెనతో బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించిన డైరెక్టర్ బుచ్చిబాబు దర్శకత్వంలో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న సినిమా ఇది. దీంతో ఈ ప్రాజెక్ట్ పై భారీ అంచనాలు నెలకొన్నాయి.మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ పెద్ది. ఈ సినిమా కోసం అభిమానులు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు. బుచ్చిబాబు సన దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా జూన్ 4న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ గా విడుదలకానుంది. ఈ సినిమాలో రామ్ చరణ్ కు జోడీగా జాన్వీ కపూర్ నటిస్తుంది. అలాగే ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమా రిలీజ్ విషయంలో చాలా గందరగోళం నెలకొన్న విషయం తెలిసిందే. దాంతో విడుదల ఆలస్యం అవుతూ వచ్చింది. ఆతర్వాత మొత్తంగా జూన్ 4న సినిమా విడుదలకు సిద్ధం అయ్యింది. సినిమా విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో ప్రమోషన్స్ కూడా మొదలు పెట్టింది పెద్ది సినిమా టీమ్. ఇటీవలే విడుదలైన ఈ సినిమా ట్రైలర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటుంది. ఈ ట్రైలర్ సినిమా పై అంచనాలను భారీగా పెంచేసింది. దాంతో ఈ సినిమా కోసం ఈగర్ గా ఎదురుచూస్తున్నారు.కాగా ఇప్పుడు పెద్ది సినిమా రిలీజ్ పై మరో గందరగోళం నెలకొంది. ఆంధ్రలో సినిమాకు ఎలాంటి ఇబ్బంది లేకపోయినప్పటికీ తెలంగాణలో సినిమాలో విడుదలవుతుందా.? లేదా.? అన్న సందేహం నెలకొంది. తాజాగా తెలంగాణ ఎగ్జిబిటర్లు శనివారం తెలుగు ఫిలిం ఛాంబర్‌లో మాట్లాడుతూ.. 'పెద్ది'కి పర్సంటేజీ ఇవ్వాల్సిందేనని పట్టుబట్టారు. దాంతో పెద్ది రిలీజ్ పై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దాంతో నిర్మాత నట్టికుమార్ షాకింగ్ కామెంట్స్ చేశారు. పెద్ది సినిమా విడుదల అవ్వకపోతే నిరాహార దీక్ష చేస్తా అని చెప్పుకొచ్చారు.'మీకు మంగళవారం నైట్ వరకు ఎదురుచూస్తాం.. ఎదచేశారు. పెద్ది సినిమా విడుదల అవ్వకపోతే నిరాహార దీక్ష చేస్తా అని చెప్పుకొచ్చారు.'మీకూ ఒకటి డిసైడ్ అవ్వండి.. మీరు పెద్ది సినిమాని ఆపాలని చూస్తే.. బుధవారం(మే 27) ఉదయం 10 గంటల నుంచి తెలుగు ఫిలిం ఛాంబర్ ఆధ్వర్యంలో ఆమరణ నిరహార దీక్షకు కూర్చుంటా.. చిరంజీవిగారి దగ్గరకు వెళ్దాం.. చిరంజీవి గారితో మాట్లాడదాం.. పెద్దలందరూ కలిసి పర్సంటేజీ విషయంలో ఓ నిర్ణయం తీసుకున్నారు. దాన్ని ఇప్పుడు మళ్లీ మీరు వెతిరేకించడం ఎంతవరకూ కరెక్ట్.?మీ వెనకాల కొంతమంది ఆడిస్తున్నారు. ఆ ఆటకు బలికావద్దు అంటూ నట్టికుమార్ చెప్పుకొచ్చారు. ఈ కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.

## నెట్టింట స్విమ్‌సూట్ వీడియోల కలకలం

ఈ టెక్నాలజీ యుగంలో ఏది నిజమో... ఏది అబద్దమో... నమ్మడమే కష్టంగా ఉంది. తిమ్మిని బమ్మి చేస్తున్న కేటుగాళ్లు.. సెలబ్రిటీల కళ్లలో నలుసుగా మారుతున్నారు. వారు చేస్తున్న తింగరి చేష్టలకు... సినీ స్టార్స్ ఇబ్బంది పడుతున్నారు. ఇప్పుడీ జాబితాలో నటి రుక్మిణి వసంత్ కూడా చేరారు. ఆమెకు సంబంధించిన ఫేక్ వీడియోలు, ఫొటోలు వైరల్ కావడం కలకలం రేపుతోంది. అయితే, సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు హీరోయిన్ రుక్మిణి వసంత్. అవి ఏఐ టెక్నాలజీతో సృష్టించిన ఫేక్ చిత్రాలని ఇన్స్టాగ్రామ్ స్టోరీలో స్పష్టం చేశారు. ఇది కచ్చితంగా, వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించడమేననీ.. బాధ్యులపై లీగల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రీన్ బికినీ ధరించి స్విమ్మింగ్ పూల్‌లోకి వెళుతున్నట్లుగా ఉన్న ఓ మహిళ ఫొటోలు, వీడియో క్లిప్‌లు ఆన్‌లైన్‌లో విపరీతంగా చక్కర్లు కొడుతున్నాయి. చాలామంది నెటిజన్లు ఇది రుక్మిణి వసంత్ 'మొదటి బికినీ షూట్' అంటూ ప్రచారం చేయడంతో గందరగోళం ఏర్పడింది. దీంతో అలెర్ట్ అయిన రుక్మిణి తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ ద్వారా దీనిపై పూర్తి వివరణ ఇచ్చారు. ఇలాంటి తప్పుడు కంటెంట్‌ను షేర్ చేయొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రస్తుతం యశ్‌తో 'టాక్సిక్', జూనియర్ ఎన్టీఆర్‌తో 'డ్రాగన్' సినిమాల్లో నటిస్తున్న రుక్మిణి.. సంప్రదాయ బద్ధంగా ఉంటుందనే ఇమేజ్‌ని సొంతం చేసుకున్నారు. అయితే, సడెన్‌గా సోషల్ మీడియాలో వైరల్ అయిన ఈ వీడియోలు ఒక్కసారిగా ఆమెను షాక్‌కు గురిచేశాయి. దీంతో బికినీ ఫోటోషూట్ ఫేక్ చిత్రాలపై తీవ్రంగా స్పందించారు. ఈ వ్యవహారంపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు వార్నింగ్ ఇచ్చారు.అయితే, ఈవెంట్స్‌లో ఫొటోగ్రాఫర్స్... హీరోయిన్లను అసభ్యకర కోణాల్లో ఫొటోలు తీయడాన్ని గతంలోనే తప్పుబట్టారు రుక్మిణి. తమ శరీర భాగాల్ని జూమ్ చేసి ఫొటోలు తీయాల్సిన అవసరమేంటని ప్రశ్నించారు . అయితే ఇప్పుడు ఆవిడకు సంబంధించి అసభ్యకర ఫేక్ ఫోటోలు, వీడియోలే వైరల్ కావడం చర్చనీయాంశమవుతోంది.అయితే, ఫేక్ వీడియోలు ఉదంతం.. కొత్తదేం కాదు. పెరుగుతున్న టెక్నాలజీని అడ్డదిడ్డంగా వాడేసుకుంటున్న కొందరు ఆకతాయిలు... సెలబ్రిటీలే లక్ష్యంగా ఏఐ డీప్ ఫేక్ వీడియోలు, ఫొటోలు క్రియేట్ చేసి.. సోషల్ మీడియాలోకి వదులుతున్నారు. బాలీవుడ్ బ్యూటీ ఐశ్వర్యారాయ్ మొదలు, టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి వరకు.. ఎంతో మంది స్టార్స్ ఈ ఏఐ డీప్ ఫేక్ వీడియోల బాధితులే. ఏఐ టెక్నాలజీ ఉపయోగించి, చేయని వాటిని చేసినట్టు చూపిస్తున్నారు కేటుగాళ్లు. సెలబ్రిటీల ఇమేజ్ డ్యామేజ్ అయ్యేలా, అసభ్యకరమైన వీడియోలను సృష్టిస్తున్నారు. దీంతో స్టార్స్‌కి టెన్షన్ తప్పడం లేదు.





## అతడికి 32.. ఆమెకు 19.. ఇద్దరూ తోపు హీరోహీరోయిన్లే..

దక్షిణాది చిత్రపరిశ్రమలోనే తక్కువ సమయంలో స్టార్ డమ్ సంపాదించుకున్న హీరోయిన్స్ చాలా మంది ఉన్నారు. కానీ కెరీర్ మంచి పీక్స్ లో ఉండగానే పెళ్లి చేసుకుని సినిమాలకు దూరమైన వారి గురించి చెప్పక్కర్లేదు. అందులో ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న తార ఒకరు. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో వరుస సినిమాల్లో నటించి పాపులర్ అయ్యింది. కానీ ఆమె ప్రేమ, పెళ్లి వార్తలు అప్పట్లో ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారాయి. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ? ఇప్పటికీ అందం, అభినయంతో ప్రేక్షకుల హృదయాలు దోచుకుంటున్న నజ్రియా నజీమ్. నేరమ్ సినిమాతో తమిళ చిత్రపరిశ్రమలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత అట్లీ తెరకెక్కించిన రాజా రాణి సినిమాతో తమిళంలోనే బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఈ మూవీని తెలుగులోన రిలీజ్ చేయగా భారీ విజయాన్ని అందుకుంది. ఈ మూవీ సౌత్ ఇండస్ట్రీలో ఆమె ఓవర్ నైట్ స్టార్ అయ్యింది.రాజా రాణి తర్వాత ఆమెకు వరుస అవకాశాలు క్యూ కట్టాయి. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో నటించి మెప్పించింది. కెరీర్ మంచి పీక్స్ లో ఉండగానే మలయాళీ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్ ను ప్రేమించి పెళ్లి చేసుకుంది. అప్పుడు ఆమె వయసు కేవలం 19 సంవత్సరాలు మాత్రమే. అలాగే పెళ్లి సమయానికి ఫహద్ వయసు 32 సంవత్సరాలు. దీంతో అప్పట్లో వారిద్దరి ప్రేమ, పెళ్లి చర్చనీయాంశంగా మారింది. పెళ్లి తర్వాత కొన్నాళ్లపాటు సినిమాలకు దూరంగా ఉన్న ఆమె తర్వాత నెమ్మదిగా ఇండస్ట్రీలోకి రీఎంట్రీ ఇచ్చింది. తెలుగు, తమిళం, మలయాళంలో వరుస సినిమా అవకాశాలు అందుకుంటూ తిరిగి బిజీ అయ్యింది. స్టార్ నాని నటించిన అంటే సుందరానికి సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది

## బిగ్గెస్ట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'సేవ్ ది టైగర్స్' -- సీజన్ 3 వచ్చేస్తోంది




2023లో వచ్చిన 'సేవ్ ది టైగర్స్' ఫ్రాంచైజ్ ఫ్యామిలీ ఆడియన్స్‌కు బాగా కనెక్ట్ అయ్యింది. ప్రతి ఒక్కరి హృదయాల్లో ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకుంది. తాజాగా రూపొందుతోన్న సేవ్ ది టైగర్స్ సీజన్ 3కి మహి వి.రాఘవ్, ప్రదీప్ అద్వైతం షో రన్నర్స్. ఈ సీజన్ మరింత ఆసక్తికరమైన ట్విస్టులు, కొత్త పాత్రలతో ప్రేక్షకులను అలరించటానికి సన్నద్ధమవుతోంది. తాజాగా రిలీజ్ చేసిన 'సేవ్ ది టైగర్స్ 3' పోస్టర్ చూస్తుంటే కథలో ఆసక్తికరమైన కాస్మిక్ ట్విస్ట్ ఉండబోతుందనే విషయం తెలుస్తోంది. రెండు వైవిధ్యమైన ప్రపంచాల మధ్య జరిగే ప్రత్యేకమైన సోషల్ ఎక్స్‌పెరిమెంట్ కథను మరింత ఆసక్తికరంగా మార్చనుంది. ఈ అంశం మొత్తం కథను సరికొత్త పంథాలో ప్రేక్షకులను అందించనుంది. మూడు జంటలు.. అందులోని భర్తలు పడే ఇబ్బందులు.. వారి చుట్టూ తిరిగే కామెడీ డ్రామాకు కాస్మిక్ ట్విస్ట్ అనేది ఎగ్జయిటింగ్ కాన్సెప్ట్‌గా మారింది. ఇది కథను సరికొత్త విధానం చూపించటంతో పాటు సమాజంపై అర్థవంతమైన వ్యాఖ్యానానికి కూడా అవకాశం దక్కనుంది. దీంతో ప్రేక్షకులు మరోసారి నవ్వులు, రిలేషన్‌షిప్ సమస్యలు, సరదా, కామెడీ డ్రామా ఇలా అన్నీ అంశాలు కలిసున్న ఆల్ ఇన్ వన్ ప్యాకేజ్‌గా

## ఆ ట్రాన్స్‌ఫర్మేషన్ ఏంటి తారక్ భయ్యా ఒక్క మాట కోసం 15 కిలోలా



గ్లోబల్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్ తన పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన 'డ్రాగన్' ఫస్ట్ గ్లింప్స్ ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. తారక్ కొత్త లుక్, ఆ గంభీరమైన అవతారం చూసి ఫ్యాన్స్ థ్రిల్ అవుతున్నారు. అయితే, ఈ ఫిజిక్ వెనుక ఆయన పడ్డ కష్టం, చూపిన అంకితభావం మాటల్లో చెప్పలేనిది. ఈ సినిమా కోసం ఎన్టీఆర్ ఏకంగా 15 కిలోల బరువు తగ్గి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ విషయాన్ని స్వయంగా దర్శకుడు ప్రశాంత్ నీల్ తాజాగా ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు.15 కిలోల బరువు తగ్గేలా చేసిన ఒక్క మాట..దాదాపు ఏడాదిన్నర క్రితం షూటింగ్ ప్రారంభానికి ముందు లుక్ టెస్ట్ జరిగినప్పుడు, పాత్రకు తగ్గట్టుగా ఎన్టీఆర్ మరింత షార్ప్‌గా కనిపిస్తే బాగుంటుందని ప్రశాంత్ నీల్ చిన్న సూచన చేశారు. "ఒక హంతకుడి (రాయిలాంటి) పాత్ర కోసం నువ్వు కాస్త బక్కగా తయారైతే బాగుంటుంది" అని ప్రశాంత్ నీల్ సరదాగా అన్న మాట.. ఎన్టీఆర్ దృష్టిలో ఒక ఛాలెంజ్‌గా మారింది. ఆ ఒక్క మాట కోసం ఆయన తనను తాను మార్చుకునే ప్రక్రియ మొదలుపెట్టారు.తారక్ ఎంతలా డెడికేటెడ్ అంటే, ప్రశాంత్ నీల్ ఎన్నిసార్లు వద్దని వారించినా ఆయన ఆగలేదు. "అతను బక్కచిక్కి, పాలిపోయినట్లు కనిపిస్తుంటే నాకు భయం వేసింది. చాలాసార్లు ఆపేయమని చెప్పాను, కానీ తారక్ వినలేదు" అని ప్రశాంత్ నీల్ ఆవేదనగా గుర్తుచేసుకున్నారు. ఎన్టీఆర్ పడుతున్న కష్టం చూసి ఆయన భార్య, తల్లి, స్నేహితులు మరియు టీమ్ సభ్యులందరూ దర్శకుడిపైనే ఆగ్రహం వ్యక్తం చేశారట. ఈ మార్పు వెనుక ఉన్న కష్టం చూసి తారక్ నిజంగా బాధపడ్డారని, కానీ చివరకు వచ్చిన రిజల్ట్ చూసి అంతా సంతోషించారని ప్రశాంత్ నీల్ వివరించారు. 50 రోజుల్లో 9.5 కిలోల తగ్గింపు!కేవలం బరువు తగ్గడమే కాదు, ఒక లీన్ అండ్? ఏజైల్ ఫిజిక్ కోసం ఎన్టీఆర్ తన బాడీని పూర్తిగా రీ-డిజైన్ చేసుకున్నారు. ఈ ప్రక్రియలో ఆయన 50 రోజుల్లోనే ఏకంగా 9.5 కిలోల మజిల్ మాస్‌ను తగ్గించుకున్నారు. దీని కోసం ఆయన తన ఫిట్‌నెస్ రొటీన్‌ను పూర్తిగా మార్చేశారు. హెవీ మజిల్-బిల్డింగ్ వర్కవుట్స్ పక్కన పెట్టి, ఫంక్షనల్ మూమెంట్స్ మరియు కార్డియో-ఫోకస్డ్ ఎక్సర్‌సైజ్‌లపై దృష్టి సారించారు.ఎన్టీఆర్ పర్సనల్ ట్రైనర్ కుమార్ మన్నవ తెలిపిన వివరాల ప్రకారం, ఈ ట్రాన్స్‌ఫర్మేషన్ కోసం ఆయన డైట్ కూడా పూర్తిగా మారింది. సాధారణంగా మజిల్ గెయిన్ కోసం హై-ప్రోటీన్ డైట్ తీసుకుంటారు, కానీ ఈ పాత్ర


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajjularamaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com